మంగళవారం
18-10-2022
విజయవాడ ప్రచురణ
సంపుటి : 71, సంచిక : 117
పేజీలు : 28, వెల: రూ.5.00
Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952

విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23

అక్షరాక్షరం అభ్యుదయం

ఆదర్శ మహిళ మాణిక్యాంబ
చతురానన్ మిశ్రా
రైతులకు మెరుగైన బీమాకు ఆద్యుడు
జె.ఎస్.ఆర్. ఆంజనేయశాస్త్రి జీవితం ఉద్యమాలకే అర్పితం
12లో

ఘనంగా సీపీఐ శతవత్సరం

బ్రిటీషు సామ్రాజ్యవాద పాలనలో దేశ ప్రజలు మగ్గుతున్న కాలంలో భారత కార్మికవర్గానికి అండగా నిలుస్తూ విప్లవాత్మక పార్టీగా సీపీఐ ఏర్పాటు జరిగింది.

వాడవాడలా పతాకావిష్కరణలు

- సర్వాంగ సుందరంగా పార్టీ కార్యాలయాలు
- బుక్‌లెట్ల రూపంలో పార్టీ నేతల జీవిత సంగ్రహాలు
- 10 లక్షల సభ్యత్వం చేర్పింపు లక్ష్యం
- జాతీయ మహాసభలో ప్రధానకార్యదర్శి డి.రాజా పిలుపు

గురుదాస్ దాస్ గుప్తా నగర్ (విజయవాడ): అజరామరమైన భారత కమ్యూనిస్టుపార్టీ 100వ వ్యవస్థాపక వత్సరాన్ని ఘనంగా నిర్వహించాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ చరిత్రను తెలియజేస్తూ అన్ని జిల్లా శాఖలు బుక్‌లెట్లు ప్రచురించాలని, అందులో ఆయా జిల్లాల కమ్యూనిస్టు నేతల జీవిత సంగ్రహాలను పొందుపర్చాలని ఆయన సూచించారు. నియోజకవర్గాల స్థాయిల్లోనూ, స్థానిక సంస్థలలోనూ పార్టీ శాఖలను మరింత పటిష్ఠవంతం చేయాలని కోరారు. శతవత్సర కానుకగా 10 లక్షల సభ్యత్వానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఐ 24వ జాతీయ మహాసభల మూడోరోజు సోమవారం ప్రతినిధుల సభలో శతవత్సర వేడుకలకు సంబంధించి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డి.రాజా మాట్లాడుతూ 1925 డిసెంబరు 26వ తేదీన కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భవించిందన్నారు. బ్రిటీషు సామ్రాజ్యవాద పాలనలో దేశ ప్రజలు మగ్గుతున్న కాలంలో భారత కార్మికవర్గానికి అండగా నిలుస్తూ విప్లవాత్మక పార్టీగా సీపీఐ ఏర్పాటు జరిగిందని ఆయన వివరించారు. రష్యాలో అక్టోబరు మహత్తర విప్లవం విజయవంతమైన మార్గంలో దీని ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు భావజాలాన్ని దేశంలోకి రాకుండా నిరోధించేందుకు ఆనాటి బ్రిటీషు ప్రభుత్వం యత్నించినా భారత కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావాన్ని అడ్డుకోలేకపోయిందన్నారు. కాన్పూర్, మీరట్ కుట్ర కేసులను కమ్యూనిస్టు నేతలపై బనాయించినప్పటికీ, వేలాదిమంది ప్రజానీకం హృదయాలలో చెలరేగిన కమ్యూనిస్టు విప్లవ జ్వాలలను ఆపలేకపోయిందన్నారు. కార్మిక, కర్షక, విద్యార్థి, రచయితల, మేధావులు, సమాజంలో అణగారిన వర్గాలను పార్టీ నేతలు, కార్యకర్తలు సంఘటితం చేశారని ఆయన వివరించారు. అవే తెలంగాణ సాయుధ పోరాటానికి, పున్నపుర వాయిలార్ పోరాటానికి, తేభాగ

- మిగతా 2 లో

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

- సీపీఐ జాతీయ మహాసభ డిమాండ్
- ఏఐటీయూసీ నేత ఓబులేసు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించరాదని సీపీఐ జాతీయ మహాసభ డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని పేర్కొంది.

2 లో

పార్లమెంటులో బలం పెంచుదాం

- ఆరెస్సెస్-బీజేపీతో దేశానికి ప్రమాదం
- బీజేపీకి ప్రత్యామ్నాయంగా కూటమి
- ప్రజాస్వామ్యం, మానవ హక్కుల ఉల్లంఘన
- మూడో రోజు 8 తీర్మానాలు ఆమోదం
- సీపీఐ ఎంపీ వినయ్ విశ్వం వెల్లడి

రాబోయే రోజుల్లో పార్లమెంట్‌లో సీపీఐ సభ్యుల బలం పెంపుపై దృష్టి సారించామని రాజ్యసభలో సీపీఐ పక్షనేత వినయ్ విశ్వం వెల్లడించారు.

2 లో

ప్రజాస్వామ్యానికి జగన్ పాతర

- ఇది వైసీపీ ప్రభుత్వమా... పోలీసు ప్రభుత్వమా?..
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకం
- రైల్వేజోన్‌పై కేంద్రం మౌనం
- ఉత్తరాంధ్రపై మంత్రుల కపట ప్రేమ
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ధ్వజం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యానికి పాతరేస్తున్నారని, రాష్ట్రంలో ఉన్నది వైసీపీ ప్రభుత్వమా...పోలీసు ప్రభుత్వమా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న ముస్లిం, మైనార్టీ సోదరులను పోలీసులతో అడ్డుకోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు అడుగడుగునా ఆటంకాలు సృష్టించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు ఘటనలతో మరోమారు జగన్ ప్రభుత్వ విధానాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ఉన్నాయని విమర్శించారు. విజయవాడ గురుదాస్ దాస్‌గుప్తా నగర్(ఎస్ఎస్ కన్వెన్షన్) మీడియా పాయింట్ వద్ద సోమవారం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు ప్రధాన ఉద్యమాలు కొనసాగుతున్నాయన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యోగులకు

- మిగతా 2 లో

నష్టపరిహారం చెల్లించాల్సిందే

- ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం
- రూ.250 కోట్ల పరిహారంపై కొనసాగనున్న విచారణ

న్యూఢిల్లీ: పోలవరం, పురుషోత్తపట్నం, పట్టిసీమ ప్రాజెక్టుల నిర్మాణంపై ఎన్జీటీ సంయుక్త కమిటీ విధించిన నష్టపరిహారాన్ని వెంటనే జమ చేయాలని సుప్రీంకోర్టు ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్జీటీ తీర్పులో అన్ని అంశాలు యథాతథంగా అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది. రూ.250 కోట్ల పరిహారంపై తదుపరి విచారణ కొనసాగిస్తామని.. అప్పటివరకు ఎన్జీటీ తీర్పులోని మిగిలిన అంశాలు అమలు చేయాలని సూచించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పర్యావరణ అనుమతుల ఉల్లంఘనపై ఏపీ ప్రభుత్వానికి జరిమానా విధిస్తూ ఇటీవల ఎన్జీటీ తీర్పు ఇచ్చింది. పురుషోత్తపట్నానికి రూ.2.48 కోట్లు, పట్టిసీమకు రూ.1.90 కోట్లు పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అయితే, ఈ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. ఎన్జీటీ సిఫారసులను యథాతథంగా అమలు చేయాలని ఆదేశించింది. దీనికి సంబంధించి ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

ప్రజా సంఘాల పటిష్ఠతే ప్రాణధార

- మోదీ దృష్టి నిరంతరం ఎన్నికలపైనే
- సీపీఐ ప్రాబల్యం ఏమాత్రం తగ్గలేదు
- కమ్యూనిస్టులు ఏకమైతే అధికారం పెద్ద విషయమేం కాదు

ప్రజా సంఘాలనేవి స్వతంత్రంగా వ్యవహరించాలి. అప్పుడే అవి బలమైన ఉద్యమాలను నిర్మించగలుగుతాయనీ, అవి కమ్యూనిస్టు పార్టీకి అనుబంధ సంఘాలు కావనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరర్‌రెడ్డి అన్నారు. రెండు కమ్యూనిస్టు పార్టీల ఐక్యతే ప్రధానం కావాలని, అందుకోసం అందరూ కృషి చేయాలని, రెండు పార్టీల కార్యకర్తల్లో కలవాలనే కాంక్ష గతంలో కన్నా రెట్టింపు అయిందని ఆయన అభిప్రాయపడ్డారు. సీపీఐ 24వ జాతీయ మహాసభల కోసం విజయవాడ వచ్చిన సురవరం సుధాకరరరెడ్డి విశాలాంధ్ర సంపాదకులు ఆర్వీ రామారావ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించారు.

9 లో

సీజేఐగా డీవీ చంద్రచూడ్

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్ణయం
- నవంబర్ 9న బాధ్యతలు

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగ అధికారాన్ని ఉపయోగించి జస్టిస్ డీవీ చంద్రచూడ్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ఈ మేరకు సోమవారం ఆమె నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ప్రకారం నవంబర్ 9న భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు సోమవారం ట్వీట్ చేశారు. కొత్త సీజేఐకి ఆయన అభినందనలు తెలిపారు. సీజేఐ నియామక సంప్రదాయ ప్రకారం పదవీ విరమణ చేయనున్న సీజేఐ యూయూ లలిత్ కొత్త సీజేఐగా జస్టిస్ డీవై చంద్రచూడ్ పేరును అక్టోబర్ 11న కేంద్రానికి సిఫారసు చేశారు. దానిని రాష్ట్రపతి ఆమోదానికి కేంద్రం పంపడంతో జస్టిస్ చంద్రచూడ్ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. సీజేఐ పదవిలో జస్టిస్ చంద్రచూడ్ రెండేళ్ల పాటు అంటే 2024 నవంబర్ 10 వరకూ కొనసాగుతారు.

ఇదీ లోకం!

ఖర్గేనా...థరూరా?

ముగిసిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

- 95 శాతం పోలింగ్
- ఢిల్లీలో ఓటు వేసిన సోనియా, ప్రియాంక, మన్మోహన్
- బళ్లారిలో రాహుల్
- రేపు ఫలితం వెల్లడి

న్యూఢిల్లీ: సీనియర్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, శశిథరూర్ మధ్య హోరాహోరీగా సాగిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ సోమవారం ముగిసింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్... సాయంత్రం 4 గంటలకు ముగిసింది. పోలింగ్ బూత్‌లలోని బ్యాలెట్ బాక్స్‌లు మంగళవారం సాయంత్రానికి ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి చేరుకుంటాయి. అక్కడ బుధవారం ఓట్లను లెక్కించనున్నారు. 9 వేల మందికి పైగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ప్రతినిధులు రహస్య బ్యాలెట్‌లో పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి ఎలక్టోరల్ కాలేజీని ఏర్పాటు చేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటలకు, దేశవ్యాప్తంగా రాష్ట్ర

- మిగతా 2 లో

బీజేపీకి చుక్కెదురు

నాగపూర్ 'స్థానిక' పోరులో కాంగ్రెస్ స్వీప్

నాగపూర్: మహారాష్ట్రలో అధికార బీజేపీకి చుక్కెదురైంది. నాగపూర్‌లో పంచాయతీ సమితి చైర్ పర్సన్‌లు, డిప్యూటీ చైర్‌పర్సన్ పదవులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ స్వీప్ చేసింది. బీజేపీ ఒక్క చైర్‌పర్సన్ పదవిని కూడా గెలుచుకోలేదు. కేవలం మూడు డిప్యూటీ చైర్‌పర్సన్ పదవులనే దక్కించుకుంది. శనివారం స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఓటు వేశారు. ఫలితాలు అదేరోజు వెలువడ్డాయి. కాగా మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి నాగపూర్ సొంత పట్టణం కావడం విశేషం. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి సిద్ధాంత గురువుగా ఉన్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయం కూడా నాగపూర్‌లోనే ఉంది. నాగపూర్‌లో కాంగ్రెస్ పార్టీ 13 చైర్‌పర్సన్ పదవులకుగాను తొమ్మిదింటిని గెలుచుకోగా, 13 డిప్యూటీ చైర్‌పర్సన్ పదవులకుగాను ఎనిమిదింటిని దక్కించుకుంది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) మూడు

- మిగతా 2 లో

ఘనంగా సీపీఐ శతవత్సరం

(మొదటిపేజీ తరువాయి)

పోరాటానికి బాటలు వేశాయని, తద్వారా పార్టీ పటిష్ఠతకు దోహదపడ్డాయని రాజా వెల్లడించారు. బ్రిటీషు, ఫ్రెంచి, పోర్చుగీస్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులు నిర్వహించిన చారిత్రక పాత్రను ఆయన శ్లాఘించారు. భారత స్వాతంత్ర్యం అనంతరం దేశాభివృద్ధిలో కమ్యూనిస్టుల పాత్ర మరువరానిదన్నారు. భూపోరాటాలు, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, బ్యాంకుల జాతీయాకరణ, ఇతర ప్రధాన రంగాలు, ఉపాధి హామీ పథకాలు తదితర పథకాల ఏర్పాటు, అమల్లో కమ్యూనిస్టుల పాత్ర అమోఘమైనదని రాజా వివరించారు. ఇలాంటి కీలకపాత్ర పోషించిన కారణంగానే కమ్యూనిస్టుపార్టీని కార్మికవర్గం అక్కున చేర్చుకున్నదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మన పార్టీ గత చరిత్రను స్వాతంత్ర్య పోరాటంలో నిర్వహించిన పాత్రను ప్రజానీకం స్ఫురణకు తెచ్చుకుంటోందన్నారు. సీపీఐ ఆవిర్భావ 100వ వత్సరానికి ముందుగానే అన్ని పార్టీ శాఖలలు ఉత్సవాలను ఘనంగా జరపాలని పిలుపునిస్తున్నామన్నారు. పది లక్షల సభ్యత్వానికి చేరుకోవాలని, సీపీఐ ఒక మిలియన్ నెంబరు పార్టీగా ఆవిర్భవించాలని కలకత్తాలో ఇటీవల జరిగిన పార్టీ జాతీయ సమితి సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆవిర్భావ శతవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిధుల సమీకరణ, సభ్యత్వ చేర్పింపును వేగవంతం చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీ కార్యాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించాలని, ప్రధాన అంశాలపై సెమినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని రాజా పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్యానికి జగన్ పాతర

(మొదటిపేజీ తరువాయి)

సంఘీభావంగా సీపీఐ జాతీయ మహాసభల్లో తీర్మానించామన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 600 రోజులకు పైగా ఉద్యోగులు ఉద్యమిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతిని రాజధానిగా ఉంచాలని మహాసభ తీర్మానించిందని గుర్తుచేశారు. 1000 రోజులుగా రైతులు ఉద్యమం నిర్వహిస్తున్నప్పటికీ సీఎం జగన్ మూడు రాజధానుల పేరుతో మొండివైఖరితో ముందుకుపోతున్నారని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా సీఎం జగన్‌తోపాటు వైసీపీ ఎంపీలు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. వైసీపీ ఎంపీలు పార్లమెంటులో ఏనాడూ విశాఖ ఉక్కుపై స్పందించలేదనీ, ప్రధాని నరేంద్రమోదీతో జగన్ చర్చించలేదన్నారు. విశాఖ ఉక్కుపై కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. వైసీపీ ఎంపీలు దద్దమ్మల్లా మారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో సీనియర్ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ మూడు రాజధానుల పేరుతో నాటకాలాడుతున్నారని దుయ్యబట్టారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందా? అని ప్రశ్నించారు. విశాఖకు రైల్వేజోన్ ఇవ్వకుండా కేంద్రం కాలయాపన చేస్తోందని విమర్శించారు. విశాఖకు రైల్వేజోన్ లేకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందా? గంగవరం పోర్టును అదానికి అప్పగిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందా? అని మంత్రులను నిలదీశారు. ప్రశాంతంగా ఉన్న విశాఖలో అలజడులు సృష్టించేందుకు వైసీపీ కుట్ర పన్నుతోందన్నారు. పవన్ కల్యాణ్ పర్యటనపైనా అనవసర రాద్ధాంతం చేసిందన్నారు. పోలీసులు ప్రభుత్వ వేతనాలు పొందుతూ వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విశాఖ ఘటనపై పవన్ కల్యాణ్ తనతో ఫోన్లో మాట్లాడారని, జనసేన నేత నాదెండ్ల మనోహర్‌తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నానని వివరించారు. అమరావతి నుంచి అరసవల్లికి పాదయాత్రగా వెళ్తున్న రాజధాని రైతులకు మద్దతిచ్చేందుకు వెళ్లిన ముస్లిం, మైనార్టీ నేతలను పోలీసులు అడ్డుకోవడాన్ని రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. వామపక్షాల ఉద్యమాల గడ్డ విజయవాడ కేంద్రంగా సీపీఐ జాతీయ మహాసభలు విజయవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ సభల అనంతరం జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అన్ని వామపక్ష, లౌకిక, ప్రజాతంత్రశక్తులను కలుపుకుని ప్రభుత్వం మెడలు వంచేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో రాజ్యసభలో సీపీఐ పక్ష నేత వినయ్‌విశ్వం, సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ఉన్నారు.

బీజేపీకి చుక్కెదురు

(మొదటిపేజీ తరువాయి)

చైర్‌పర్సన్ పదవులను గెలుచుకుంది. ఇక శివసేన ఒకే ఒక పదవిని దక్కించుకున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ విభాగం అధ్యక్షుడు, మాజీ మంత్రి రాజేంద్ర ములక్ మాట్లాడుతూ 'ఆర్ఎస్ఎస్, బీజేపీ సీనియర్ నాయకులు నితిన్ గడ్కరి, దేవేంద్ర ఫడ్నవిస్, చంద్రశేఖర్ భవన్కులే సొంత పట్టణంలో పంచాయతీ సమితి ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలవడం బీజేపీ శ్రేణులను నిరుత్సాహపరిచింది' అని తెలిపారు. 'గెలుపు, ఓటములు జరుగుతానే ఉంటాయి. కానీ బీజేపీ శ్రేణులు పట్టుకోల్పోతున్నాయని అర్థమవుతోంది' అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. సర్పంచ్, గ్రామ పంచాయతీ సభ్యుల పదవులకు ఎన్నికలు ఆదివారం జరుగుతాయి. సోమవారం ఫలితాలు వెలువడతాయి. అలాగే జిల్లా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు సోమవారం ఎన్నికలు, ఓట్ల లెక్కింపు జరుగుతుందని అధికారులు తెలిపారు.

నేడు ఆడిట్ ఉద్యోగుల పోరుబాట

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఏపీ స్టేట్ ఆడిట్ గవర్నమెంట్ ఉద్యోగులు పోరుబాటకు దిగనున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం విజయవాడ ధర్నాచౌక్‌లో మంగళవారం ఆందోళన నిర్వహిస్తామని ఏపీ స్టేట్ ఆడిట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీవీఎస్ఎన్ రవిశంకర్, జనరల్ సెక్రటరీ ఎం.అబ్రహం తెలిపారు. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆడిట్ శాఖలో సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి హామీ లభించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

దీర్ఘకాలికంగా నిలిచిపోయిన ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సభ్యులందరూ తరలి వచ్చి ధర్నా జయప్రదం చేయాలని కోరారు.

పార్లమెంటులో బలం పెంచుదాం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాబోయే రోజుల్లో పార్లమెంట్‌లో సీపీఐ సభ్యుల బలం పెంపుపై దృష్టి సారించామని రాజ్యసభలో సీపీఐ పక్షనేత వినయ్ విశ్వం వెల్లడించారు. సీపీఐ 24వ జాతీయ మహాసభల్లో ప్రధానంగా పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన మార్గాలపై అర్థవంతమైన చర్చ సాగిందన్నారు. ఆ దిశగా పార్టీ సభ్యత్వ నమోదుకు కృషి చేస్తున్నామన్నారు. విజయవాడ గురుదాస్ దాస్‌గుప్తా నగర్ (ఎస్ఎస్ కన్వెన్షన్) మీడియా పాయింట్ వద్ద సోమవారం వినయ్ విశ్వం మాట్లాడుతూ ఆరెస్సెస్ కనుసన్నల్లో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో దేశానికి ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం పరిరక్షణ కోసం సీపీఐ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం, మానవ హక్కులు పూర్తిగా హరించుకుపోయాయని విమర్శించారు. బీజేపీకి ప్రత్యామ్నాయంగా వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని ఒక బలమైన శక్తిగా ఎదిగేందుకు సీపీఐ కృషి చేస్తోందన్నారు. అదే సమయంలో లౌకిక భావజాలం గల ప్రాంతీయ పార్టీలు సమైక్యంగా ముందుకు సాగి... మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం చరిత్రాత్మకంగా నిలుస్తోందని పేర్కొంటూ పోరాటంలో భాగస్వాములైన ఉద్యోగులు, కార్మికులను అభినందించారు. సీపీఐ జాతీయ మహాసభల్లో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తీర్మానించామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం కారుచౌకగా కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతోందని, దానిని నియంత్రించాల్సిన అవసరముందన్నారు. అమరావతి రైతుల పాదయాత్రకు సీపీఐ సంపూర్ణ సంఘీభావం తెలుపుతోందని వెల్లడించారు. సీపీఐ జాతీయ మహాసభల్లో మూడోరోజు ఆమోదించిన తీర్మానాలను ఎంపీ వినయ్ విశ్వం వివరించారు.

సీపీఐ ఆవిర్భవించి 2023కు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పార్టీ శత వత్సర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మహాసభ తీర్మానించిందని వినయ్ విశ్వం చెప్పారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు ఉద్యోగులకు సంఘీభావం, పాత పింఛను పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. బ్యాంకులు, బీమా సహా ప్రభుత్వ రంగాల పరిరక్షణకు, ప్రభుత్వ రంగాలలో ఖాళీగా ఉన్న 14 లక్షలకు పైగా పోస్టులను, వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 8 లక్షల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ఏడు కార్పొరేషన్లుగా మార్చే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, రక్షణ పరిశ్రమపై దాడిని ఆపాలని, అందరికీ ఆరోగ్య సంరక్షణ కోసం, ఆయుధ నిరాయుధీకరణపై మహాసభ తీర్మానాలు చేసిందని వినయ్ విశ్వం వివరించారు. అక్రమంగా అరెస్టు చేసిన సీపీఐ నాయకులను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.

ముస్లిం నేతలను అడ్డుకోవడం దారుణం: నారాయణ

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్రకు మద్దతుగా వెళుతున్న ముస్లిం సంఘాల నేతలను అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. రైతుల పాదయాత్రకు మద్దతుగా వెళ్తున్నారే తప్ప యుద్ధానికి కాదని స్పష్టంచేశారు. పవన్ కల్యాణ్ యాత్రను అడ్డుకుని రగడ సృష్టించారన్నారు. వైసీపీ పోతపాలు, కృత్రిమ ఉద్యమం ఉసూరుమందని ఎద్దేవా చేశారు. పవన్ లక్ష్యంగా జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టారని దుయ్యబట్టారు. విశాఖలో వైసీపీ సభ నిర్వహించుకుని, పవన్ కార్యక్రమాన్ని నిలిపివేయడం అప్రజాస్వామికమని దుయ్యబట్టారు. వైసీపీ చెడుకు తలచినా పవన్‌కే మంచి జరిగిందన్నారు. అమరావతి విషయంలో జగన్ మాట తప్పి మోసం చేశారని, దున్నపోతుపై వర్షం పడిన చందంగా జగన్ పాలన ఉందని మండిపడ్డారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను కార్పొరేషన్లుగా మార్చడం తగదు

దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయాన్ని ఉపసంహరించాలి

సీపీఐ జాతీయ మహాసభ తీర్మానం

గురుదాస్ దాస్‌గుప్తానగర్(విజయవాడ): దేశంలో 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ఏడు కార్పొరేషన్లుగా మార్చే యత్నాలను సీపీఐ జాతీయ మహాసభ తీవ్రంగా ఖండించింది. దేశ భద్రతను పరిరక్షించేందుకు తక్షణమే ఇలాంటి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. దీనికి సంబంధించిన తీర్మానాన్ని సీపీఐ జాతీయ మహాసభల్లో సోమవారం సి.శ్రీకుమార్ ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దాదాపు 220 సంవత్సరాలుగా దేశంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలున్నాయి. కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి వాటికి ఎలాంటి సహాయ సహకారాలను అందించకుండా నిర్వీర్యం చేసి, వాటిని ఖాయిలా పరిచి, పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో పాటు ప్రైవేటీకరించేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని తీర్మానం పేర్కొంది. ఇటీవల టెండర్ ప్రొక్యూర్‌మెంట్ కూడా దీనికి సంబంధించి ఆర్మీ హెడ్ క్వార్టర్స్ చేపట్టిందని శ్రీకుమార్ వివరించారు. 76వేల రక్షణ రంగ సిబ్బంది, ఉద్యోగుల ప్రయోజనాలను ఈ చర్య దెబ్బతీస్తుందన్నారు. ఇది ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలపై దాడి చేయడం తప్ప మరొకటి కాదన్నారు. డీఆర్‌డీవోతో సహా రక్షణ రంగం పరిశ్రమ మొత్తం ప్రైవేటీకరణకు రంగం సిద్ధమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డీఆర్‌డీవో బడ్జెట్‌లో ఇప్పటికే 25శాతం నిధులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కేటాయించిందని ఆయన వివరించారు. జాతీయ భద్రత, రక్షణ రంగ అవసరాల నిమిత్తం తక్షణమే ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కార్పొరేటీకరణ యత్నాలను ఉపసంహరించుకోవాలని, గతంలో మాదిరిగానే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. రక్షణ రంగ ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించే విధంగా వాటిని మరింత బలీయం చేయాలని కోరారు. దేశ భద్రత, ప్రయోజనాల రీత్యా పెట్టుబడుల ఉపసంహరణ, ప్రైవేటు రంగానికి ధారాదత్తం చేసే యత్నాలను తక్షణమే ఉపసంహరించాలని ఆ తీర్మానం డిమాండ్ చేసింది.

కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 22 లక్షల పోస్టులు భర్తీ చేయాలి

ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ఖాళీగా ఉన్న 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను, అలాగే వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఎనిమిది లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని సీపీఐ జాతీయ మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐటీయూసీ నాయకులు శ్రీకుమార్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 70 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగంలో వివిధ పరిశ్రమలున్నాయని, ఇటీవల కాలంలో వాటన్నింటిని ఒక్కొక్కటిగా ప్రైవేటీకరించుకుంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముందుకుపోతోందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. రైల్వేలు, రక్షణ రంగం, పోస్టల్ శాఖల్లో 10లక్షలకు పైగా ఖాళీలున్నాయని, వాటిని కేంద్రం భర్తీ చేయడం లేదన్నారు. దేశంలో రెండు కోట్ల మందికి పైగా నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. దేశాభివృద్ధిలో ప్రభుత్వ రంగం కీలకపాత్ర పోషిస్తోందన్నారు. పారిశ్రామికాభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి త్వరితగతిన జరుగుతుందని పేర్కొంటూ, ఉపాధి కల్పనలో పరిశ్రమల ఏర్పాటే కీలక పాత్ర అన్నారు. ప్రైవేటీకరణ కారణంగా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతోందని, బడుగు, బలహీనవర్గాలు ప్రధానంగా దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు, కార్మికరంగం పెద్దఎత్తున ఉద్యమించాలని పార్టీ మహాసభ పిలుపునిచ్చింది.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

గురుదాస్ దాస్‌గుప్తానగర్(విజయవాడ): విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించరాదని సీపీఐ జాతీయ మహాసభ డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని పేర్కొంది. విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ అధ్వర్యాన 600 రోజులుగా జరుగుతున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతును ప్రకటించింది. సీపీఐ 24వ జాతీయ మహాసభల్లో ఈ మేరకు తీర్మానాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదంతో అద్వితీయ పోరాటం కారణంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు జరిగిందని ఆయన తెలిపారు. ఉక్కు ఉత్పత్తుల్లో గణనీయమైన మెరుగుదలను ఇటీవల కాలంలో విశాఖ ఉక్కు పరిశ్రమ చూపించిందన్నారు. అలాంటి ఈ సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అత్యంత దారుణమన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోటి మందికిపైగా ప్రజానీకానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ జీవనోపాధి కల్పిస్తోందన్నారు. అలాగే ఈ సంస్థ ఏర్పాటులో ఎనిమిదివేల మంది తమ భూములను అందించారని ఆయన వివరించారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న ఆందోళనకు సీపీఐ సంపూర్ణ మద్దతును తెలియజేస్తోందన్నారు. భవిష్యత్తులో సాగించే పోరాటానికి అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తుందని ఆ తీర్మానం ద్వారా ఓబులేసు తెలియజేశారు.

ప్రతి అడుగులోనూ రైతుకు మేలు

ఏటా రూ.13,500 ఆర్థిక సాయం

ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీలు కూలిపోవాలి

మూడున్నరేళ్లలో విప్లవాత్మక మార్పులు

ఆళ్లగడ్డలో సీఎం వైఎస్ జగన్

రెండో విడత రైతు భరోసా నిధుల విడుదల

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: రాష్ట్రంలో ఏఒక్క రైతు నష్టపోకుండా వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది... రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలోని జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం ఆయన రైతు భరోసా పీఎం కిసాన్ యోజన పథకం నిధులను బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంకు ఖాతాకు జమ చేశారు. ప్రజా ప్రతినిధులు, రైతుల సమక్షంలో మెగా చెక్కును విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మూడున్నరేళ్లలో ప్రతి అడుగులోనూ రైతులకు మేలు చేస్తున్నామని స్పష్టం చేశారు. త్రికరణ శుద్ధిగా రైతుకు మంచి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఎన్నడూ జరగని విధంగా రైతుల పక్షపాతిగా మన ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.ప్రతి పథకాన్ని క్రమం తప్పకుండా ప్రజలకు అందజేస్తూ ప్రతి కుటుంబానికి అండగా ఉంటున్నామన్నారు. రైతులు అప్పుల పాలవకుండా పంటలు వేసే సమయానికి పెట్టుబడి సహాయం రూ.13,500 మూడు విడతలుగా అందజేస్తున్నామన్నారు. అందువల్ల రైతు భరోసా పీఎం కిసాన్ కింద నిధులు అందిస్తున్నామన్నారు.టీడీపీ హయాంలో దోచుకో...పంచుకో...తినుకో లాగా ఉండేదని, మన హయాంలో నేరుగా లబ్ధిదారుని ఖాతాలోకే డబ్బు జమ చేస్తున్నామన్నారు. గత టీడీపీ పాలనలో ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగితే పట్టించుకునేవారు లేరని, ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందించలేదని, రైతుల ఆత్మహత్యలపై సానుభూతి కూడా ఉండేది కాదన్నారు. ప్రజలందరి ప్రభుత్వం మన ప్రభుత్వం వచ్చాక రైతులకు క్రమం తప్పకుండా సదుపాయాలను అందజేస్తున్నామన్నారు. రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడా రైతు భరోసాను అందిస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి కంటే మన హయాంలో ఉత్పత్తి పెరిగిందన్నారు. దేవుడు దయతో వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని, ప్రతి రిజర్వాయర్లో నీరు పుష్కలంగా ఉంటోందని, భూగర్భ జలాలు పెరిగాయన్నారు. చంద్రబాబు హయాంలో ప్రతి సంవత్సరం కరువు మండలాలు ప్రకటించే వారని మన ప్రభుత్వం వచ్చాక మూడున్నర సంవత్సరాలలో ఒక్క కరువు మండలాన్ని కూడా ప్రకటించలేదన్నారు. చంద్రబాబు, కరువు కవల పిల్లలు అన్నారు. ఏ వివక్ష లేకుండా, లంచాలకు తావు లేకుండా 50లక్షల మంది రైతులకు రైతు భరోసా మంజూరు చేశామన్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. ఇంత గొప్ప మార్పులు, అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతున్నా... ఎల్లో మీడియా, చంద్రబాబు, ఆయన దత్త పుత్రుడు...మనం చేసే మంచి ప్రజల్లోకి రాకుండా చేస్తున్నారన్నారు. పండ్లు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు అన్నట్లుగా వీరంతా పనిగట్టుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం సాగిస్తున్నట్లు చెప్పారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీలు కూలిపోవాలని జగన్ అన్నారు. అన్ని ప్రాంతాల్లో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు సీఎం జగన్ తెలిపారు. చంద్రబాబు పాలనకు మన పాలనకు ఉన్న తేడాను గమనించాలని ఆయన ప్రజలను కోరారు. సీఎం జగన్ ఆళ్లగడ్డపై వరాల జల్లు కురిపించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల నాని విజ్ఞప్తి మేరకు ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైన్లు, లైటింగ్ సౌకర్యం మొదలైనవాటికి రూ.56 కోట్లు, 50పడకల వైద్యశాలలో మెరుగైన వసతుల కల్పనకు రూ.8 కోట్లు, తాలూకాలో 220 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు, సిరివెళ్ల రుద్రవరం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.8కోట్లు, రుద్రవరం ఎర్రగుడిదిన్నె హై లెవెల్ బ్రిడ్జికి రూ.8కోట్లు, ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.2 కోట్లు, స్టేడియం ఏర్పాటుకు రూ.2కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

నేటి నుంచి వైద్య ఉద్యోగుల ఆందోళనలు

ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైద్య ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం నుంచి ఆందోళనలు నిర్వహించనున్నామని, ఈనెల 20న గంటపాటు నల్ల బ్యాడ్జీలతో నిరసనకు దిగుతామని ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ గిరిబాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్య విధాన పరిషత్ విభాగంలోని కాంట్రాక్టు ఉద్యోగుల నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించాలని, ట్రామా కేర్ ఉద్యోగుల తొమ్మిది నెలల వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులకు 100శాతం బేసిక్ పే, డీఏ, హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. జిల్లాస్థాయి ఫీడర్ కేటగిరి ఉద్యోగుల పదోన్నతులు ఓటీ అసిస్టెంట్, ల్యాబ్ అటెండెంట్, ల్యాబ్ టెక్నీషియన్, డ్రెస్సర్, ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ పదోన్నతులు కల్పించాలన్నారు.

రాష్ట్రస్థాయి ఫీడర్ కేటగిరి ఉద్యోగుల పదోన్నతులు డైటీషియన్, లైబ్రేరియన్, బయోకెమిస్ట్, నాన్ మెడికల్ అసిస్టెంట్ గెజిటెడ్ పదోన్నతులు కల్పించాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) విధానాన్ని రద్దు పరిచి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలనే తదితర డిమాండ్లతో ఆందోళనలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఆందోళనలను విజయవంతం చేయాలని కోరారు.

విశాఖ ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రెండు రోజులుగా విశాఖలో జరుగుతున్న ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ ఘటనలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వమే భావోద్వేగాలు రెచ్చగొట్టి ఘర్షణలకు కారణమవుతోందన్నారు. విశాఖ గర్జన పేరుతో రాష్ట్ర మంత్రులే రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారన్నారు. ఆ సభ నుంచి తిరిగి వెళ్లిపోతున్న మంత్రుల కార్లపై దాడిని సీపీఎం ఖండించిందని తెలిపారు. ఆ పేరుతో అమాయకులను విచ్చలవిడిగా అరెస్టు చేయడం సరికాదని, పవన్ కల్యాణ్‌కు స్వాగతం చెప్పేందుకు విమానాశ్రయానికి వెళ్లిన ముఖ్య నాయకులను, ఈ ఘటనతో సంబంధం లేని వ్యక్తులను కేసుల్లో ఇరికించి రిమాండ్‌కు పంపడాన్ని తప్పుబట్టారు. ఘటనతో సంబంధం లేని అమాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్జీల కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖ వచ్చిన పవన్ కల్యాణ్‌పై ఆంక్షలు విధించడం, 41-ఏ నోటీసు ఇవ్వడం, విశాఖ వదిలిపెట్టి పోవాలని హుకుం జారీ చేయడం అప్రజాస్వామికమని, ప్రభుత్వ నిరంకుశ చర్యలను సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ దాడి పోలీసుల వైఫల్యమని రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ స్వయంగా ప్రకటించారనీ గుర్తుచేశారు. పోలీసులు అధికార పార్టీ అరాచకాలపై చర్యలు తీసుకోకుండా ప్రతిపక్షాల కార్యకలాపాలపై ఆంక్షలు విధించి వేధించడాన్ని ఆపాలన్నారు.

ఖర్గేనా...థరూరా?

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయాల్లోని పార్టీ పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ ప్రారంభమైంది. సోనియా గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి వచ్చి ఓటు వేశారు. ఈ సందర్భంగా సోనియా విలేకరులతో మాట్లాడుతూ ఈ రోజు కోసం తాను చాలా కాలంగా ఎదురుచూస్తున్నానని అన్నారు. ఆ తర్వాత 68వ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పోలింగ్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా ఓటు వేశారు. ఇక్కడి ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం తొలిసారిగా ఓటు వేశారు. ఇక కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కర్ణాటకకు చెందిన బళ్లారిలోని సంగనకల్లులో తన ఓటు వేశారు. అనేక మంది సీనియర్ నేతలు దిల్లీలోనే ఓటు వేశారు. శశి థరూర్ తిరువనంతపురంలోని కేరళ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో, మల్లికార్జున ఖర్గే బెంగళూరులోని కర్ణాటక కాంగ్రెస్ కార్యాలయంలో ఓటు వేశారు. అయితే ఈ ఎన్నికల్లో గాంధీ కుటుంబం మద్దతు మల్లికార్జున ఖర్గేకే ఉందన్న సంకేతాల నేపథ్యంలో ఆయన గెలుపు ఖాయంగా కనిపిస్తోంది. మరో అభ్యర్థి శశిథరూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పునరుజ్జీవనం ప్రారంభమైందని తాను నమ్ముతున్నానని చెప్పారు. ఈరోజు మల్లికార్జున ఖర్గేతో మాట్లానని... ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా తాము సహచరులుగా, స్నేహితులుగా ఉంటామని తెలిపారు. ఇదిలాఉండగా, 137 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నిక జరగడం ఇది ఆరోసారి. అలాగే 24 ఏళ్ల తర్వాత గాంధీ కుటుంబయేతర నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టనున్నారు.

గాంధీ కుటుంబంతో సంబంధాలు అలాగే ఉంటాయి : గెహ్లాట్

ఎన్నికల తర్వాత కూడా గాంధీ కుటుంబంతో 50 సంవత్సరాలుగా ఉన్న సంబంధాలు అలాగే ఉంటాయని రాజస్థాన్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అశోక్ గెహ్లాట్ అన్నారు. అధ్యక్ష ఎన్నికలకు ఓటు వేసేందుకు గెహ్లాట్ పీసీసీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల తర్వాత కూడా గాంధీ కుటుంబంతో నాకు గత 50 సంవత్సరాలుగా ఉన్న సంబంధం అలాగే ఉంటుందని, నేను ఈ విషయాన్ని కచ్చితంగా చెప్పగలను' అని ఆయన అన్నారు. 'గీతామాతతో తన సంబంధం కారణానికి మించినదని వినోబా భావే ఒకసారి చెప్పారు. గాంధీ కుటుంబంతో నాకు అదే సంబంధం ఉంది. అది జీవితాంతం అలాగే ఉంటుంది' అని గెహ్లాట్ విలేకరులతో అన్నారు. పార్టీ అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో గాంధీ కుటుంబంతో అతని సంబంధం గురించి ఊహాగానాలపై ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు.

95.78 శాతం పోలింగ్: మధుసూదన్ మిస్త్రీ

పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం మీడియాతో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ మాట్లాడారు. ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం ఓట్లలో 95.78 శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం కౌంటింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కాని, ఫిర్యాదులు కానీ చోటుచేసుకోలేదన్నారు. రెండేళ్ల క్రితమే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి ఆరు నెలల్లో వేగవంతం చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించామని తెలిపారు. అంతర్గత ప్రజాస్వామ్యం కలిగిన పార్టీగా కాంగ్రెస్ మరోసారి రుజువు చేసుకుందన్నారు. సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించామని, రాహుల్ సహా 50 మంది బళ్లారిలో ఏర్పాటు చేసిన భారత్ జోడో యాత్రా శిబిరంలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారని చెప్పారు.

సీడబ్ల్యూసీ ఎన్నికలపై...

సీడబ్ల్యూసీ ఎన్నికలపై అడిగినప్పుడు, ఏఐసీసీ మెంబర్లను ఎన్నుకున్న తర్వాత కొత్త అధ్యక్షుడు ప్లీనరీ సమావేశానికి పిలుపునిస్తారని, సీడబ్ల్యూసీ ఎన్నికలు, సీఈఏ మెంబర్లపై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

జైలు తాళాలు పగలకొట్టండి

సిసోడియాను విడిచిపెట్టాలని కేజ్రీవాల్ ట్వీట్

న్యూఢిల్లీ : ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను విడుదల చేయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. సిసోడియాను అరెస్ట్ చేసినట్లుగా ఎలాంటి అధికారిక సమాచారం వెలువడనప్పటికీ కేజ్రీవాల్ ఈ విషయంపై ట్వీట్ చేశారు. "జైలు తాళాలు పగలకొట్టండి. మనీశ్ సిసోడియాకు స్వేచ్ఛ కల్పించండి" అని అరవింద్ కేజ్రీవాల్ హిందీలో ట్వీట్ చేశారు. దాంతోపాటు ఆయన సిసోడియా తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఒక వీడియోను షేర్ చేశారు. మద్యం విధాన కుంభకోణం కేసుల్లో ఆరోపణలపై విచారణ కోసం సీబీఐ దగ్గరకు వెళ్లడానికి ముందు సిసోడియా తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడిన వీడియో అది. "ప్రభుత్వం నన్ను జైలులో పెట్టాలనుకుంటోంది. కానీ నేను స్వాతంత్ర్య సమరయోధుడైన భగత్ సింగ్ అనుచరుడిని. జైలుకెళ్లేందుకు భయపడను" అని సిసోడియా తన మద్దతుదారులతో అన్న ఆ వీడియోను కేజ్రీవాల్ షేర్ చేశారు.

"మన స్వాతంత్ర్య పోరాటంలో 20 ఏళ్ల యువకులు తమ జీవితాలను త్యాగం చేశారు. మనదేశం మరోసారి త్యాగాలను కోరుతోంది. జైలుకెళ్లేందుకూ భయపడనివాళ్ల కోసం ఈ దేశం మరోసారి చూస్తోంది. అందుకు మేము గర్వపడుతున్నాం, భయపడడం లేదు" అని సిసోడియా అన్నారు. "వారు నా ఇంటి మీద దాడి చేశారు. ఏమీ

బయటపడలేదు. నాకు వ్యతిరేకంగా ఏమైన దొరుకుతాయేమోనని వారు మా గ్రామానికి వెళ్లారు. అయినా వారికేమీ లభించలేదు. గుజరాత్‌లో ప్రచారానికి వెళ్లకుండా నిలువరించేందుకు ఇక ఇప్పుడు వారు అరెస్ట్ చేసేందుకు కుట్ర చేస్తున్నారు. సీబీఐ లేదా ఈడీకి నేను భయపడను. జైలుకెళ్ళేందుకూ భయపడను" అని సీబీఐ దగ్గరకు వెళుతూ ఆయన మార్గమధ్యలో పార్టీ కార్యకర్తలతో అన్నారు. "దేశం కోసం భగత్ సింగ్ కూడా జైలుకు వెళ్లాడు" అని సిసోడియా పేర్కొన్నారు. ఈ రోడ్‌షోను విమర్శించిన బీజేపీ ఇది ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతిలో ప్రపంచ కప్ గెలుచుకున్నట్టుగా ఉందని వ్యాఖ్యానించింది.

సిసోడియా సమాధానాలకు సీబీఐ అసంతృప్తి

మద్యం విధానం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా సమాధానాలతో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) అధికారులు సంతృప్తి చెందలేదని ఆ వర్గాలు తెలిపాయి. విచారణ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడికి డాక్యుమెంటరీ ఆధారాలను కూడా ఎదుర్కొన్నారు. ఈ కేసులో ఇంతకుముందు అరెస్టయిన విజయ్ నాయర్‌తో ఆయనకున్న అనుబంధం గురించి సిసోడియాను దర్యాప్తు సంస్థ ప్రశ్నించినట్లు ఆ వర్గాలు వివరించాయి. మద్యం పాలసీ ముసాయిదా రూపకల్పనలో విజయ్ నాయర్‌తో పాటు సిసోడియాకు సన్నిహితులుగా భావిస్తున్న మరో ముగ్గురు వ్యక్తుల ప్రమేయం ఉందా అని కూడా అడిగారు. సీబీఐ వర్గాల ప్రకారం, మనీశ్ సిసోడియాను మద్యం పాలసీ కారణంగా ఖజానాకు జరిగిన నష్టం గురించి, మద్యం పాలసీ రూపకల్పనలో మద్యం కంపెనీ యజమానుల ప్రమేయం గురించి ప్రశ్నించారు. ఢిల్లీ మద్యం విధానంలో జరిగిన కుంభకోణానికి సంబంధించి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను సీబీఐ సోమవారం ప్రశ్నించడం ప్రారంభించింది.

సీబీఐ ప్రధాన కార్యాలయానికి చేరుకోవడానికి ముందు, సిసోడియా ఉదయం తన పార్టీ కార్యాలయానికి వెళ్లి, అక్కడి నుంచి రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు. ఆయన నివాసం వెలుపల పెద్ద సంఖ్యలో మద్దతుదారులు గుమిగూడి, సీబీఐ కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఆయనతో కలిసి చేరారు. గత ఏడాది నవంబర్‌లో తీసుకొచ్చిన ఢిల్లీ మద్యం పాలసీ రూపకల్పన, అమలులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సీబీఐ విచారణ చేపట్టింది. 120బి (నేరపూరిత కుట్ర), 477ఎ (రికార్డుల తప్పుడు సమాచారం), అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7తో సహా ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద మనీశ్ సిసోడియాతో పాటు మరో 14 మందిపై ఆగస్టులో దర్యాప్తు సంస్థ ప్రత్యేక కోర్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. మద్యం విధానాన్ని రూపొందించడంలో అమలు చేయడంలో అక్రమాలకు పాల్పడుతున్న మద్యం వ్యాపారులలో ఒకరైన ఇండోస్పిరిట్స్ యజమాని సమీర్ మహేంద్రు సిసోడియా సన్నిహితులకు కోట్లలో చెల్లింపులు చేసినట్లు ఎఫ్ఐఆర్ పేర్కొంది.

ఏఐఏడీఎంకే వ్యవస్థాపక దినోత్సవం

పళని, పన్నీర్ వేర్వేరు కార్యక్రమాలు

చెన్నై: తమిళనాడులో ప్రముఖ పార్టీ ఏఐఏడీఎంకే నాయకులు పన్నీర్‌సెల్వం, పళనిస్వామి మధ్య పొసగని తత్వం మరోమారు బయటపడింది. పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్నీ ఈ ఇద్దరూ వేర్వేరుగా నిర్వహించారు. ఏఐఏడీఎంకే ప్రధాన కార్యాలయం వద్ద పళనిస్వామి పార్టీ జెండాను ఎగరవేయగా, టీ.నగర్‌లోని ఎంజీఆర్ స్మృతి గృహం వద్ద పన్నీర్‌సెల్వం ఈ పని చేశారు. సోమవారం (ఈ నెల 17న) ఈ కార్యక్రమాలు జరిగాయి. పన్నీర్‌స్వామి నిర్వహించిన కార్యక్రమలో అనేకమంది నాయకులు పాల్గొన్నారు. ఈ వైనం సరిగ్గా ఏడాది క్రితం జరిగిన సంఘటనలను గుర్తుచేస్తోంది. పార్టీ మాజీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి వి.కె.శశికళ కూడా స్వర్ణోత్సవాల సమయంలో ఎంజీఆర్ స్మృతి గృహాన్నే ఎంచుకున్న విషయం తెలిసిందే. 2017లో శశికళపై తిరుగుబాటు చేసిన పన్నీర్‌సెల్వం ఆమెపై తీవ్ర విమర్శలు చేసారు. ఇప్పుడు జరిగిన కార్యక్రమంలో పళనిస్వామి మిఠాయిలతో పాటు ధోతీలు, చీరలు పంచిపెట్టారు. కె.పి.మునుస్వామి, నాథం ఆర్ విశ్వనాథన్, డి. జయకుమార్‌లతో పాటు మాజీ మంత్రులంతా ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పన్నీర్‌స్వామి నిర్వహించిన కార్యక్రమానికి ఆర్.వైథిలింగం, జె.సి.డి. ప్రభాకర్ హాజరయ్యారు.

కాంట్రాక్ట్ వర్కర్లకు ఏడాది సర్వీసుతోనే గ్రాట్యుటీ

న్యూఢిల్లీ: నూతన కార్మిక చట్టాలతో ప్రైవేట్ రంగంలోని ఉద్యోగులకు జీతం, పీఎఫ్‌కు సహకారం, పనిగంటల్లో మార్పులు వస్తాయని ప్రభుత్వం చెప్పింది. కొత్త సోషల్ సెక్యూరిటీ కోడ్, ఇండస్ట్రియల్ రిలేషన్ కోడ్ ప్రకారం.. కాంట్రాక్ట్ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపుల కోసం ఐదేళ్ల సర్వీస్ నిబంధనలను సడలించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీంతో ఒక్క ఏడాది సర్వీసు పూర్తయిన ఉద్యోగులు గ్రాట్యుటీ పొందవచ్చని తెలిపింది. ఈ ప్రతిపాదనతో ఉద్యోగుల పదవీ విరమణ వయసు, గ్రాట్యుటీ పెరుగుతుందని పేర్కొంది. 29 కేంద్ర కార్మిక చట్టాలను సమీక్షించి, విలీనం చేయడం ద్వారా నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను రూపొందించినట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. అయితే ఈ చట్టాలను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర కార్మిక శాఖ ప్రతిపాదిస్తున్న నాలుగు కొత్త లేబర్ కోడ్‌ల కారణంగా శాలరీ, పీఎఫ్‌లో భారీ మార్పులు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెలా ఉద్యోగి చేతికి వచ్చే జీతం తక్కువ, పీఎఫ్ ఎక్కువ కట్ అవుతుందని అంటున్నారు. 10 కంటే ఎక్కువ మంది కార్మికులు ఉన్న ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగి ఐదేళ్ల నిరంతర సర్వీస్ తర్వాత గ్రాట్యుటీ ప్రయోజనాలను పొందేందుకు అర్హులని పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ యాక్ట్ 1972 పేర్కొంటోంది. అయితే త్వరలో అమలు చేయనున్న లేబర్ కోడ్‌లతో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఏడాది సర్వీసు పూర్తయిన వెంటే గ్రాట్యుటీ ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉంటుంది. కానీ కంపెనీ సాధారణ జీతం చెల్లింపులు, గ్రాట్యుటీ నిబంధనలు అలాగే ఉంటాయి.

స్పైస్‌జెట్ క్యాబిన్‌లో పొగలు

న్యూఢిల్లీ: స్పైస్‌జెట్ విమానం క్యాబిన్‌లో పొగలు వచ్చిన ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చర్యలకు దిగింది. ఇంజన్ తయారీదారులైన ప్రాంట్ అండ్ విట్నీకి ప్రతి 15 రోజులకు ఆయిల్ శాంపుల్స్‌ను పంపాలని స్పైస్‌జెట్‌ను డీజీసీఏ ఆదేశించింది. అలాగే వారం రోజుల్లోగా మొత్తం 28 ఇంజన్లకు బయోస్కోపిక్ ఇన్‌స్పెక్షన్ జరిపించాలని స్పష్టం చేసింది. ఈ నెల మొదట్లో గోవా నుంచి వస్తున్న స్పైస్‌జెట్ విమానం క్యాబిన్‌లో పొగలు రావడంతో హైదరాబాద్ విమానాశ్రయంలో దానిని అత్యవసరంగా ల్యాండ్ చేసిన నేపథ్యంలో డీజీసీఏ ఈ తాజా చర్యలకు దిగింది. హైదరాబాద్ విమానాశ్రయంలో స్పైస్‌జెట్ విమానం అత్యవసర ల్యాండింగ్ ఘటనలో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. క్యాబిన్ సిబ్బంది, విమానాశ్రయ సిబ్బంది సాయంతో ఎమర్జెన్సీ ఎగ్జిట్ ద్వారా ప్రయాణికులను బయటకు తెచ్చారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో 86 మంది ప్రయాణికులు ఉన్నారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ కారణంగా తొమ్మిది విమానాలను దారి మళ్లించాల్సి వచ్చింది.

కీచక తండ్రికి 20 ఏళ్ల జైలు

చెన్నై/అడయార్: ఈరోడ్ జిల్లాలో కుమార్తెను ఐదేళ్లుగా లైంగికంగా వేధించిన కేసులో కన్న తండ్రికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ జిల్లా మహిళా కోర్టు తీర్పునిచ్చింది. ఈరోడ్‌కు చెందిన వ్యక్తి (52) జిరాక్స్ షాపు నడుపుతున్నాడు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరిలో ప్లస్‌టూ చదివే కుమార్తెను 2017 నుంచి 2021 వరకు లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని ఆ బాలిక భయపడి బయటకు చెప్పలేదు. అయితే, వేధింపులు తీవ్రస్థాయికి చేరడంతో భరించలేక తల్లికి చెప్పింది. ఆమె భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 2021 సెప్టెంబరు 24న పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణ జిల్లా మహిళా కోర్టులో జరిగింది. న్యాయమూర్తి మాలతి సాక్ష్యాధారాలను పరిశీలించి తుది తీర్పును వెలువరించారు. లైంగిక వేధింపులకు గురిచేసినందుకు 20 ఏళ్ల జైలు, హత్యా బెదిరింపులకు రెండేళ్ల కఠినకారాగార శిక్ష, రూ.5 వేల అపరాధం విధిస్తూ తీర్పునిచ్చారు.

రాహుల్ 'భారత్ జోడో యాత్ర' ఆపాలి

- హిమాచల్, గుజరాత్ ఎన్నికలపై దృష్టి పెట్టాలి

- కాంగ్రెస్ ఎంపీ ఫ్రాన్సిస్కో సర్దిన్హా

పనాజి : రాహుల్ గాంధీ ప్రస్తుతం కొనసాగుతున్న భారత్ జోడో యాత్రను ఆపాలని, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ఎంపీ, గోవా మాజీ ముఖ్యమంత్రి ఫ్రాన్సిస్కో సర్దిన్హా సోమవారం అన్నారు. బీజేపీని ఓడించగల ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ చేపట్టిన భారత్ జోడో యాత్ర 150 రోజుల్లో 3,570 కి.మీ మేర సాగనున్నది. సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రారంభమై ఈ యాత్ర జమ్ముకశ్మీర్‌లో ముగుస్తుంది. ఈ యాత్రకు నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ ఇప్పటి వరకు తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నాలుగు రాష్ట్రాల్లో పర్యటించారు. 'భారత్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు చాలా ముఖ్యమైనది. పార్టీ అట్టడుగు స్థాయిలో ఎదగాలని కోరుకుంటున్నాం. ఆయన (రాహుల్ గాంధీ) అద్భుతమైన పని చేశాడు. కానీ ఇప్పుడు రాహుల్‌జీ వెంటనే ఆగి, త్వరలో ఎన్నికలు జరగనున్న హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌కు వెళ్లాలని నేను కోరుకుంటున్నాను' అని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్ష పదవికి పోలింగ్ సందర్భంగా సర్దిన్హా పనాజీలో విలేకరులతో అన్నారు. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 12న ఒకే దశలో జరగనున్నాయి. డిసెంబర్ 8న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎన్నికల సంఘం గుజరాత్ ఎన్నికల షెడ్యూల్‌ను ఇంకా ప్రకటించలేదు. ఈ రెండు రాష్ట్రాల ప్రజలను రాహుల్ గాంధీ మేల్కొల్పాల్సిన అవసరం ఉందని, తద్వారా వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సర్దిన్హా అన్నారు. బీజేపీకి సవాల్ విసిరి దానిని ఓడించగల ఏకైక పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ అని దక్షిణ గోవా లోక్‌సభ సభ్యుడు అన్నారు. ఏఐసీసీ కొత్త అధ్యక్షుడి కోసం సోమవారం జరుగుతున్న ఎన్నికలపై వ్యాఖ్యానిస్తూ, శశి థరూర్ ఎన్నికల రేసు నుంచి వైదొలిగి ఉండవలసిందని, కాంగ్రెస్ కురువృద్ధుడు మల్లికార్జున్ ఖర్గే ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు మార్గం సుగమం అయ్యేదని సర్దిన్హా అన్నారు. గోవాలోని 99 శాతం మంది కాంగ్రెస్ సభ్యులు ఖర్గేకు ఓటు వేస్తారని ఆయన తెలిపారు.

సరిహద్దులో డ్రోన్ కలకలం

అమృత్‌సర్: భారత్-పాకిస్తాన్ సరిహద్దులో మరోమారు డ్రోన్ సంచారం కలకలం రేపింది. అమృత్‌సర్ ప్రాంతంలో అంతర్జాతీయ సరిహద్దు కు సమీపంలో డ్రోన్ కనిపించడం సంచలనంగా మారింది. వెంటనే అప్రమత్తమైన సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఆ డ్రోన్‌ను పేల్చివేసింది. దానిని క్వాడ్-కాప్టర్ డ్రోన్ గా అధికారులు గుర్తించారు. దీన్నుంచి కొన్ని పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సరిహద్దులో గత మూడు రోజుల్లో ఇలాంటి ఘటన జరగడం రెండోసారి. 12 కిలోల బరువున్న ఈ డ్రోన్‌లో నాలుగు ప్రొపెల్లర్లు ఉన్నాయి. అమృత్‌సర్ సెక్టార్‌లోని రానియా సరిహద్దు పోస్ట్ సమీపంలో రాత్రి 9.15 గంటల ప్రాంతంలో బీఎస్ఎఫ్ 22వ బెటాలియన్‌కు చెందిన సైనికులు డ్రోన్‌ను అడ్డగించి కాల్చేశారు.

కొత్త అధ్యక్షుడు గాంధీల అభిప్రాయం వినాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.చిదంబరం

న్యూఢిల్లీ : కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక గాంధీల స్వరాన్ని తగ్గించదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.చిదంబరం అన్నారు. దశాబ్దాల తర్వాత తొలిసారిగా పార్టీ అధ్యక్ష పదవికి గాంధీయేతరుడిని ఎన్నుకునేందుకు సోమవారం ఎన్నికలు జరిగాయి. 'గాంధీల స్వరం తగ్గుతుందని ఎవరూ అనడం లేదు. కొత్త అధ్యక్షుడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ), పార్లమెంటరీ బోర్డు, పార్టీ ఫోరమ్‌లలో వారి అభిప్రాయాలను తప్పక వినాలి' అని చిదంబరం ఒక ఆంగ్ల వార్తా సంస్థతో అన్నారు. సంస్కరణల దిశగా ఎన్నికలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్‌లో ఉన్న మాజీ కేంద్ర మంత్రి... గాంధీలు రిమోట్ కంట్రోల్ అనే అంశం గురించి మాట్లాడటానికి తోసిపుచ్చారు. 'గాంధీ రిమోట్ కంట్రోలింగ్ అనే ఆరోపణ ఒక ఊహ. ఎన్నికల ద్వారా జిల్లా స్థాయిలో నాయకులు ఎన్నికయిన తర్వాత గాంధీలు నిర్దేశించగలరని మీరు అనుకుంటున్నారా?' అని ఆయన ప్రశ్నించారు.

ఐసీసీ ఎన్నికల్లో పోటీకి గంగూలీని అనుమతించండి : ప్రధానికి మమత విజ్ఞప్తి

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ... సౌరవ్ గంగూలీ విషయంలో ప్రధాని మోదీకి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. గంగూలీని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనుమతించాల్సిందిగా నేను ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థిస్తున్నాను అని మమతా బెనర్జీ అన్నారు. పాపులర్ పర్సన్ కాబట్టి తిరస్కరిస్తున్నారు. రాజకీయంగా నిర్ణయాలు తీసుకోవద్దని, క్రికెట్, క్రీడలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నామని మమతా బెనర్జీ అన్నారు. ఆయన రాజకీయ పార్టీ సభ్యుడు కాదు.. భారత క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగా సౌరవ్ గంగూలీని భర్తీ చేసినట్లు మమతా బెనర్జీ తెలిపారు. తనను ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్)కి పంపాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. సౌరవ్ గంగూలీని అధ్యక్ష పదవి నుంచి తొలగించడం సరికాదని మమతా బెనర్జీ అన్నారు. గంగూలీని తొలిగించడం తనకు చాలా బాధగా ఉందని పేర్కొన్నారు. సౌరవ్ చాలా పాపులర్ పర్సనాలిటీ... అతను భారత జట్టుకు కెప్టెన్‌గా ఉన్నారు. ఆయన దేశం కోసం చాలా చేశారు... ఆయన బెంగాల్‌కే కాదు, భారతదేశానికే గర్వకారణం. ఈ విధంగా వారిని మినహాయించడం సరికాదన్నారు.

నట్టింట్లో క్షుద్ర పూజలు...

భయంతో గ్రామస్తుల పరుగు

చెన్నై: పుట్టబోయే బిడ్డ మహా జాతకుడు కావాలని పోలీసుశాఖలో పనిచేసే వ్యక్తి... నట్టింట్లో క్షుద్ర పూజలు నిర్వహించడం తమిళనాడులో సంచలనం రేపింది. తాంత్రిక పూజలు చేస్తే అద్భుత జాతకుడు పుడతాడా? ఏంటి ఈ మూఢ వెర్రి? ఎవరు చెప్పారు వీరికి? అంటూ పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. తిరువణ్ణామలై జిల్లా దసరాపెట్టై గ్రామానికి చెందిన భూపాలం అనే వ్యక్తి చెన్నైలోని పోలీస్‌శాఖలో పని చేస్తున్నాడు. అతని భార్య నిండు గర్భిణి. పుట్టే బిడ్డ జాతకం అద్భుతంగా ఉండాలంటే తాంత్రిక పూజలు చేయాలని ఎవరో చెప్పిన మాటలను నమ్మి, అనుకున్నదే తడవుగా ఇంట్లో తాంత్రిక పూజలు మొదలు పెట్టారు. ఐదు రోజుల పాటు ఇంటికి గడియ పెట్టి కుటుంబ సభ్యులంతా కలిసి తాంత్రిక పూజలు మొదలు పెట్టారు. కుటుంబసభ్యులెవ్వరూ బయటకు రాకుండా ఇంట్లోనే ఉన్నారు. రాత్రిపూట ముగ్గులు వేసి ఏవో మంత్రాలు, శబ్దాలు చేయడంతో చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు. దసరాపెట్టై గ్రామస్తులు భూపాలం ఇంట్లో ఏదో తాంత్రిక పూజలు జరుగుతున్నాయని అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు భూపాలం ఇంటికి చేరుకొని తలుపుకొట్టినా కూడా ఎవ్వరూ బయటకు రాలేదు. దాంతో అనుమానం మరింత పెరిగింది. ఏకంగా జేసీబీ తీసుకొచ్చి తలుపులు బద్దలు కొట్టించారు. లోపలికి వెళ్లిన పోలీసులు షాకయ్యారు. అక్కడ ఏవో ముగ్గులు వేసి, పూజలు చేస్తున్న ఆరుగురు కుటుంబ సభ్యులను బయటకు తీసుకొచ్చారు. అయితే ఆ సమయంలో తమను కదిలించవద్దని, పూజ పూర్తి కాక ముందే బయటకు వస్తే అనర్థం జరుగుతుందని భూపాలం భార్య... పోలీసులు, గ్రామస్తులను హెచ్చరించింది. ఎట్టకేలకు బయటకొచ్చిన భూపాలం కుటుంబ సభ్యులు... గట్టిగా అరవడం మొదలు పెట్టారు. దాంతో గ్రామస్తులు భయంతో పరుగులు తీశారు. తాము ఎవ్వరికీ హాని చెయ్యకుండా ఇంట్లో పూజలు చేసుకుంటే, మీకు వచ్చే నష్టమేంటని భూపాలం ప్రశ్నించారు. ఇంటువంటి వారికి తగిన విధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

యూపీలో ఘోర ప్రమాదం

నలుగురు యువకుల దుర్మరణం

లక్నో: యూపీలో ఘోర ప్రమాదం సంభవించింది. అతివేగంతో వెళుతున్న కారు, కంటెయినర్ లారీని ఢీకొన్న ఘటనలో నలుగురు యువకుల దుర్మరణం పాలయ్యారు. 230 కిలోమీటర్ల వేగంతో రోడ్డుపై దూసుకెళుతున్న బీఎండబ్ల్యూ కారు ... ఎదురుగా వస్తున్న ఓ కంటైనర్ వాహనాన్ని ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. మృతులంతా బీహార్ కు చెందిన వారిగా గుర్తించారు. అయితే ప్రమాదానికి ముందు ఇందులో ఉన్న వారంతా ఫేస్ బుక్ లో తమ ప్రయాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ వీడియో ఇప్పుడు బయటకు రావటంతో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు... రోహతాస్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ అయిన 35 ఏళ్ల డాక్టర్ ఆనంద్ ప్రకాష్ కారును డ్రైవ్ చేస్తున్నట్టుగా తెలిసింది. ఈ క్రమంలోనే వారు తమ కారు వేగం 300కు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కారు స్పీడో మీటర్‌ను ఫేస్‌బుక్ లైవ్ స్ట్రీమ్ చేశారు. గంటకు 230 కి.మీ వేగం చేరినప్పుడు ఆనంద్ ప్రకాష్ వేగం కాస్త తగ్గించే ప్రయత్నం చేశాడు. అంతలో మరో వ్యక్తి బ్రేకులు కొట్టవద్దని చెబుతున్నాడు. డాక్టర్ ప్రకాష్ ప్రతి ఒక్కరూ తమ సీటు బెల్ట్‌లను పెట్టుకోవాలని కూడా కోరారు. ఖాళీ రోడ్డు కనిపించగానే 300 కిలోమీటర్ల వేగాన్ని చేరుతానని తన స్నేహితులకు భరోసా ఇచ్చారు. అంతలో ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ, ఆ కారు ఢీకొన్నాయి. వేగంగా ఢీకొట్టడంతో కారు ఇంజిన్‌తోపాటు అందులో ప్రయాణిస్తున్న వారంతా కొంత దూరం ఎగిరిపడ్డారు..అక్కడికక్కడే మరణించారు. వారి శరీరాలు మాంసం ముద్దలయ్యాయి. కాగా, ఆనంద్ ప్రకాష్‌తోపాటు మిగతా ముగ్గురు మృతులు బీహార్‌లోని ఔరంగాబాద్‌కు చెందిన రియల్టర్ అఖిలేష్ సింగ్, ఇంజినీర్ దీపక్ కుమార్, వ్యాపారవేత్త ముఖేష్‌గా పోలీసులు గుర్తించారు. వీరంతా 30 ఏళ్ల వయస్కులని తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం తర్వాత పారిపోయిన కంటైనర్ డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. పోలీసులు, ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ (యుపిఇఐడిఎ) అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని ఒక అధికారి తెలిపారు.

అంధేరీలో వెనక్కి తగ్గిన బీజేపీ!

ఉద్ధవ్ వర్గం అభ్యర్థి రుతుజా లత్కే ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం

ముంబై: మహారాష్ట్రలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముంబైలోని అంధేరీ తూర్పు నియోజకవర్గ ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిని పోటీనుంచి ఉపసంహరించుకుంటున్నట్లు బీజేపీ ప్రకటించింది. దీంతో ఈ స్థానంలో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గం అభ్యర్థి రుతుజా లత్కే ఏకగ్రీవంగా ఎన్నికవడానికి మార్గం సుగమమైంది. ఉపఎన్నికలో పోటీ చేయకూడదని పార్టీ నిర్ణయించినట్లు బీజేపీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే సోమవారం వెల్లడించారు. బీజేపీ తరపున నామినేషన్ దాఖలు చేసిన ముర్జీ పటేల్ దానిని ఉపసంహరించుకుంటారని చెప్పారు. అంధేరి (తూర్పు) ఉప ఎన్నికకు నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 17 చివరి రోజు. శివసేన సిట్టింగ్ శాసనసభ్యుడు రమేశ్ లత్కే ఈ ఏడాది మేలో దుబాయ్‌లో హఠాన్మరణం చెందడంతో ఈ ఉప ఎన్నిక

అవసరమైంది. బీజేపీ గతంలో కూడా కొన్ని ఉపఎన్నికలలో పోటీ చేయలేదని బవాన్‌కులే చెప్పారు. దివంగత శాసనసభ్యుడు రమేశ్ లత్కే భార్య రుతుజా లత్కేను ఉప ఎన్నికల్లో పోటీ లేకుండా ఎన్నుకునేందుకు వీలుగా పోటీ నుంచి తప్పుకోవాలని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ ఠాక్రే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ విజ్ఞప్తి చేసిన పిమ్మట బీజేపీ ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై బీజేపీ మహారాష్ట్ర ఇన్‌చార్జి సి.టి.రవి మాట్లాడుతూ... మరణించిన ప్రజాప్రతినిధులకు నివాళిగా వారి బంధువును ఏకగ్రీవంగా ఎన్నుకునే సంప్రదాయం రాష్ట్రంలో ఉందని చెప్పారు. ఇతర పార్టీలు కోరిన తర్వాత, మేము చర్చించి తదనుగుణంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే కాషాయ పార్టీ ఆలస్యంగా తీసుకున్న నిర్ణయం ఏక్‌నాథ్ షిండే-బీజేపీ ప్రభుత్వం శ్రీమతి లత్కేకు మానసిక వేధింపులను భర్తీ చేయదని ఉద్ధవ్ శిబిరంలోని నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ అంశంపై మాట్లాడుతూ... నిర్ణయం తీసుకునే ముందు ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం, ముఖ్యమంత్రి షిండేతో చర్చించాల్సి ఉంటుందని చెప్పారు. షిండే క్యాంపు ఎమ్మెల్యే ప్రతాప్ సర్నాయక్ కూడా రుతుజా లత్కే పోటీ లేకుండా ఎన్నికయ్యేలా బీజేపీతో సంప్రదింపులు జరపాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి షిండేకి లేఖ రాశారు.

అత్యాచార నిందితుడికి బెయిల్

బాధితురాలిని వివాహమాడాలని బాంబే హైకోర్టు షరతు

ముంబై: అత్యాచారం కేసులో అరెస్టయిన 26 ఏళ్ల యువకుడికి బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇందుకు కోర్టు షరతు విధించింది. అత్యాచార బాధితురాలి ఆచూకీ ఏడాదిలోపు దొరికితే బాధితురాలికి ఇచ్చి తప్పనిసరిగా పెళ్లి చేయాలని నిబంధన విధించింది. అయితే ఏడాది తర్వాత కూడా బాధితురాలు ఆచూకీ లభించకపోతే నిందితులకు ఈ షరతు విధించరాదని జస్టిస్ భారతీ దాంగ్రేతో కూడిన సింగిల్ బెంచ్ అక్టోబర్ 12న తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే అంతకుముందు నిందితుడు, 22 ఏళ్ల బాధిత మహిళ ఏకాభిప్రాయంతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నారు. అయితే యువతి గర్భవతి అని తెలియడంతో సదరు వ్యక్తి ఆమెను దూరంగా పెట్టడం మొదలుపెట్టాడు. ఆ సమయంలో అత్యాచారం, చీటింగ్ కేసు నమోదు చేసినట్లు కోర్టు తెలిపింది. బాధితురాలు 2020 ఫిబ్రవరిలో ముంబై పోలీసులకు నిందితుడిపై ఫిర్యాదు చేయగా, అతడ్ని అరెస్టు చేశారు. ఫిర్యాదు ప్రకారం... ఇద్దరూ 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉంటున్నారు. ఈ విషయం వారి కుటుంబాలకు కూడా తెలుసు. పైగా కుటుంబ సభ్యులు దీనిని వ్యతిరేకించలేదని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. 2019లో తాను గర్భవతి అని తెలుసుకున్న బాధితురాలు సదరు వ్యక్తికి సమాచారం అందించింది. దాంతో అప్పట్నుంచి ఆ యువతి నుంచి తప్పించుకోవడం ప్రారంభించాడు. ఈ సందర్భంలో, బాధిత మహిళ తన గర్భం గురించి కుటుంబ సభ్యులకు తెలిస్తే ఏమవుతుందోనని భయపడింది. మనస్తాపంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత, జనవరి 27, 2020 న బాధిత మహిళ నగరంలోని ఒక ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత కేవలం మూడు రోజులకే అంటే... జనవరి 30న ఆ మహిళ చిన్నారిని ఓ ఇంటి ముందు వదిలేసి వెళ్లిపోయింది. దీనికి సంబంధించి ఆమెపై ప్రత్యేక ఎఫ్ఐఆర్ నమోదైంది.

తనపై ఎఫ్ఐఆర్ నమోదైందని తెలిసి ఆ మహిళ న్యాయస్థానం నుంచి పారిపోయి ఉండవచ్చని జస్టిస్ దాంగ్రే తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఆ మహిళను పెళ్లి చేసుకుని బిడ్డకు తండ్రినని అంగీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని నిందితుడు హైకోర్టుకు హామీ ఇచ్చాడు. అయితే ఆ మహిళ ఆచూకీ లభించలేదని, బాలల సంరక్షణ కేంద్రంలో చేరిన చిన్నారిని అప్పటికే దత్తత తీసుకున్నారని ముంబై పోలీసులు కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో పిటిషనర్‌ను బెయిల్‌పై విడుదల చేయడమే సముచితమని భావిస్తున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. బాధితురాలు త్వరగా దొరికితే, అంటే ఏడాదిలోపు నిందితుడు ఆమెను పెళ్లి చేసుకుంటాడు. అయితే ఏడాది తర్వాత నిందితుడు ఈ షరతుకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

తిరువణ్ణామలైలో వ్యాపారి దారుణహత్య

చెన్నై/అడయార్: తిరువణ్ణామలై జిల్లా తాండ్రాంపట్టు సమీపంలోని తరటాపట్టు అనే గ్రామంలో రవీంద్రన్ (45) అనే వ్యాపారి దారుణ హత్యకు గురయ్యాడు. ఆయన ముంబైలో పూల వ్యాపారం చేస్తుండగా, ఈయనకు భార్య విజయశాంతి ఒక కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్థల కారణంగా వారిద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. రెండు రోజుల క్రితం రవీంద్రన్ సొంతూరుకు వచ్చి తన ఇంటిలోనే ఉన్నారు. ఆదివారం ఉదయం ఆ ఇంటి తలుపులు తీయకపోవడంతో ఇరుగుపొరుగు వారికి అనుమానం వచ్చి ఇంటిలోపల చూడగా, గొంతుకోసిన స్థితిలో శవంగా పడివుండటం చూసి దిగ్భ్రాంతి చెందారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

సాహిత్య, సాంస్కృతిక రంగాలకు

అనేక సవాళ్లు

- రచయితలు దీటుగా ఎదుర్కోవాలి
- అరసం ప్రధాన కార్యదర్శి సుఖ్‌దేవ్‌సింగ్ సిర్సా

విశాలాంధ్ర-విజయవాడ: అంతర్జాతీయంగానూ జాతీయంగానూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సాహిత్య,సాంస్కృతిక కళా రంగాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయని అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుఖ్‌దేవ్‌సింగ్ సిర్సా ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభ్యుదయ రచయితల సంఘం, ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యాన 'ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సాహిత్య, సాంస్కృతిక రంగాలు కర్తవ్యం' అనే అంశంపై ఈ సదస్సు జరిగింది. సుఖ్‌దేవ్‌సింగ్ మాట్లాడుతూ... సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అంతకంతకూ భయానకంగా తయారవుతున్నాయని, రచయితలు, సాంస్కృతిక రంగంలోని వారు అలాంటి పరిస్థితులను దీటుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ మాటున కార్పొరేట్ రంగం, అంతర్జాతీయ గుత్త పెట్టుబడి సంస్థలు వర్ధమాన దేశాల వనరులను కొల్లగొడుతున్నాయని తెలిపారు. స్వేచ్ఛా మార్కెట్ పేరుతో ఈ లూటీ నిరాఘాటంగా జరుగుతోందన్నారు. ఈ దశలో అభ్యుదయ రచయితలు... అంతర్జాతీయ పెట్టుబడిదార్ల కుట్రలను భగ్నం చేయటానికి తమ కలం బలం ఉపయోగించాలని పిలుపునిచ్చారు. మరోవైపు సంఘ్ పరివార్ రహస్య ఎజెండా అమలు చేస్తూ జనజీవనాన్ని ఛిన్నాభిన్నం చేయడంలో తిరోగమన, మతతత్వ, ఫాసిస్ట్ ఎజెండాను అమలు చేస్తున్నాయన్నారు. అసమ్మతి వ్యక్తం చేయడాన్ని సహించని మోదీ ప్రభుత్వం సకల రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న తరుణంలో రచయితలు ప్రజలను అప్రమత్తం చేయాల్సిన కర్తవ్యం నిర్వహించక తప్పదని సిర్సా అన్నారు. గొంతెత్తే ప్రజలను అర్బన్ నక్సలైట్లు అని, ఆందోళన జీవులని ముద్ర వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కార్యాచరణ ద్వారానే ఈ పన్నాగాలను ఎదుర్కోటం సాధ్యం అని చెప్పారు. అరసం కార్యదర్శి వినీత్ తివారి మాట్లాడుతూ సాహిత్య కళా రంగాలలో సాంస్కృతిక సామ్రాజ్యవాదం కూడా ప్రవేశించిందన్నారు. మన జానపద, ప్రాచీన కళా రూపాలకు స్థానం లేకుండా చేసే కుట్ర జరుగుతోందన్నారు. వర్తమాన భారతంలో మత, కుల వాదాలు పునరుద్ధరణ వాదం చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో సాహిత్య కళా రంగాల పునరుజ్జీవన ఉద్యమం చేపట్టాలన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం బలంగా ఉండటానికి అభ్యుదయ సాహిత్యం, ప్రజాకళారూపాలు ప్రధాన కారణం అన్నారు. అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్తమాన రాజకీయ పరిస్థితుల్లో ప్రజాసాంస్కృతికోద్యమం ఆవశ్యకత ఉంతో ఉందన్నారు. సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ మాట్లాడుతూ గతంలో ప్రతిఘటన వంటి సినిమాలు వచ్చాయని, ప్రస్తుత సినీరంగంలో ప్రశ్నించాలంటే భయం అన్నారు. సెన్సార్ అంటే భయం, పేరు చెప్పాలంటే భయం అన్నారు. సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయని వాటిపై సినిమాలు రావాల్సి ఉందన్నారు. సినీ దర్శకులు బాబ్జి, టీవీ ఆర్టిస్టు అల్లం గోపాలరావు తదితరులు ప్రసంగించారు. రచయిత వల్లూరు శివప్రసాద్, కళాకారుడు ఎస్‌కె.నజీర్ సదస్సుకు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అరసం కేరళ నాయకులు బాల చంద్రన్, అరసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, విశాలాంధ్ర సంపాదకులు ఆర్.వి.రామారావ్, ఇప్టా కార్యదర్శి గని, తెలంగాణ ప్రజానాట్య మండలి కార్యదర్శి పల్లె నరసింహ, కోశాధికారి నళిని, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు చంద్రా నాయక్, ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు బాబ్జి రాసిన పాటలను కర్నూలు జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి వి.నాగరాజు కమ్యూనిజం సీడీగా రూపొందించగా ఆ సీడీని సినీ రచయిత సాయిమాధవ్ ఆవిష్కరించారు. అనంతరం అతిథులను, కళాకారులను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

తెలంగాణ ప్రజానాట్యమండలి వారిచే వీర తెలంగాణ ఒగ్గు కథ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనంతరం అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారు 'ఓం హాం...ఓ హం..' నాటికను ప్రదర్శించారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో కార్యకర్తలు, యువకులు ఏవిధంగా వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారో వివరిస్తూ ఈ నాటిక సాగింది. ఈ నాటిక రచన వల్లూరు శివప్రసాద్, దర్శకత్వం గంగోత్రి సాయి.

అమరావతి రాజధానికి మద్దతుగా సీపీఐ జాతీయ మహాసభల్లో తీర్మానం చేసినందుకు అమరావతి రైతులు మహాసభల వేదికైన గురుదాస్ దాస్‌గుప్తా నగర్‌కు వచ్చి సీపీఐ ప్రధాన కార్యదర్శి రాజా, ఎంపీ సంతోష్‌కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

అమెరికా సామ్రాజ్యవాద విధానాలే దేశాల మధ్య ఉద్రిక్తతలకు నాంది

ఫ్రాన్స్ నుంచి సీపీఐ 24వ జాతీయ మహాసభలకు విచ్చేసిన ఫ్రాన్స్ కమ్యూనిస్టు పార్టీకి చెందిన యంగ్ కమ్యూనిస్టు లి గారిరెక్ మెలెన్‌మాయీతో మాటామంతీ...

ప్ర: తాజాగా ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై మీ అభిప్రాయం?

జ: అమెరికా సామ్రాజ్యవాద విధానాలే ఉక్రెయిన్-రష్యా మధ్య తాజా పరిస్థితికి ప్రధాన కారణం. నాటో సభ్య దేశాల వత్తిడే ఈ యుద్ధానికి ప్రధాన అంశం అనేది ప్రపంచానికి తెలిసిన వాస్తవ పరిస్థితి. అమెరికా అండదండలు, నాటో దేశాల ఆయుధాల తోడ్పాటు, ఆర్థిక సాయం ఈ యుద్ధానికి ప్రాతిపదికగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి జోక్యంతో, చర్చలతో ఈ సమస్యకు కొంత వరకు పరిష్కారం లభించగలదు. అమెరికా జోక్యం, యుద్ధకాంక్ష ప్రపంచ దేశాలపై పెను ప్రభావం చూపుతోంది. దీనిని ఫ్రాన్స్ కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తోంది. నాటో నుంచి ఉపసంహరించుకోవాలనేది మా ప్రధాన డిమాండ్.

ప్ర: ఈ యుద్ధం వల్ల మీరు దేశంలో చమురు సంక్షోభం, ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారా?

జ: కేవలం మేం మాత్రమేకాదు... ప్రపంచవ్యాప్తంగా ఆహార సంక్షోభాన్ని, చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాం. అమెరికా నిరంకుశ, అప్రజాస్వామిక విధానాలు ప్రపంచాన్ని గందరగోళంలో పడేస్తున్నాయి. ఈ విధానాలను అడ్డుకోవాలనేదే మా ప్రధాన ప్రాతిపదిక. దీనికోసం మేం గళమెత్తాం. దేశంలో నెలకొన్న చమురు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పరిష్కరించే వరకు మా ఉద్యమం ఆగదు.

ప్ర: తాజా ఎన్నికల్లో ఫ్రాన్స్‌లో కమ్యూనిస్టు స్వల్పంగా ఊపందుకున్నట్లుంది?

జ: లాటిన్ అమెరికా దేశాలతో పాటు ఫ్రాన్స్‌లో కూడా కమ్యూనిస్టు పార్టీ తాజాగా జరిగిన ఎన్నికల్లో పురోగమించింది. అయితే అనుకున్నంత రీతిలో మాత్రం ఓట్ల శాతం సాధించలేకపోయింది. పెరుగుతున్న జీవన వ్యయం, నిరుద్యోగ సమస్య, వాతావరణ మార్పుల సంక్షోభం నియంత్రణకు నిర్ణయాత్మక పోరాటానికి ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాంది పలికింది. తాజాగా ఆదివారం పారిస్‌లో వేలాదిమంది ప్రజలు నిరసనలో పాల్గొన్నారు. పన్నుల పెంపుదలకు నిరసనగా 52 శాతం వేతన పెరుగుదల కోసం గళమెత్తారు. దీనికి కమ్యూనిస్టు పార్టీ సంఘీభావం ప్రకటించింది. ఈ నిరసనలో ఉవ్వెత్తున పాల్గొంది. భారత్‌తో పాటు యూరోపియన్ దేశాలతో కూడా మాకు సుదీర్ఘ సంబంధాలు ఉన్నాయి. భారత్‌కు రావడం నాకెంతో గర్వకారణంగా ఉంది. కమ్యూనిస్టు పార్టీ మరింతగా భారత్‌లో ఊపందుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు ఇక్కడ పరిస్థితి చూస్తుంటే అర్థమవుతోంది. లాంగ్‌లివ్ కమ్యూనిజం అండ్ సోషలిజం.

జనసేవాదళ్ సేవలకు సలాం

- సీపీఐ జాతీయ మహాసభల విజయవంతంలో కీలక పాత్ర
- రేయింబవళ్లూ అతిథులకు అద్వితీయ సేవలు

విశాలాంధ్ర-గురుదాస్ దాస్‌గుప్తా నగర్ (విజయవాడ): ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు విజయవాడలో జరుగుతున్న సీపీఐ 24వ జాతీయ మహాసభలకు జనసేవాదళ్ (రెడ్‌షర్ట్ వాలంటీర్లు) అందిస్తున్న నిర్విరామ సేవలకు అతిథులు సలాం కొడుతున్నారు. జనసేవాదళ్ రాష్ట్ర బాధ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పర్యవేక్షణలో జనసేవాదళ్ వాలంటీర్లు ఎండనక వాననక, ఆకలిదప్పులు మరచి అకుంఠిత దీక్షతో తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ మహాసభలకు హాజరయిన దేశవిదేశీ ప్రతినిధులచే ప్రశంసలు అందుకుంటున్నారు. యువ కామ్రేడ్లు అహోరాత్రులు అందించిన సేవలు వెలకట్టలేనివిగా అతిథులు అభివర్ణిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 147 మంది వాలంటీర్లు సీపీఐ మహా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఏఐఎస్ఎఫ్ నుంచి 65 మంది, ఏఐవైఎఫ్ నుంచి 46 మంది పాల్గొనగా తెలంగాణ రాష్ట్రం నుంచి 36 మంది పాల్గొని ప్రతినిధులకు సేవలు అందిస్తున్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి మహాసభలకు వచ్చే అతిథులను విమానాశ్రయం, రైల్వే స్టేషన్ వద్ద నుంచి హోటల్‌కు చేర్చే వరకు అడుగడుగునా సహకారం అందిస్తూ అతిథుల మనసులను చూరగొంటున్నారు. 14వ తేదీన జరిగిన మహా ర్యాలీలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందుండి నడిపించారు. 15వ తేదీ నుంచి గురుదాస్ దాస్‌గుప్త నగర్‌లోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాలులో జరుగుతున్న జాతీయ మహాసభల్లో జనసేవాదళ్ వాలంటీర్లు వలయంగా ఏర్పడి కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డుపై ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా, వాహనాలు నిలబడకుండా ట్రాఫిక్ పోలీసుల్లా సేవలు అందించారు. మరో వైపు కన్వెన్షన్ హాలు ప్రధాన గేటు వద్ద అతిథులకు స్వాగతం పలుకుతూ సెక్యూరిటీ గార్డుల్లా, నడవలేని అతిథులకు దారిచూపే బాటసారుల్లా, సమాచారం తెలియని వారికి పూర్తి సమాచారం అందిస్తూ, భోజన సమయంలో వృద్ధులకు భోజనం, తాగునీరు అందిస్తూ సేవలను కొనసాగించారు. వైద్య సేవలు అవసరమైన వారిని వైద్య శిబిరం వద్దకు తీసుకుని వెళ్లి కావాల్సిన మందులు అందిస్తున్నారు. అదేవిధంగా కన్వెన్షన్ హాలు వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇద్దరు చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. జనసేవాదళ్ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ నార్ల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్చూరు రాజేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అఫ్సర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎంవీ సుబ్బారావు, అడ్డాడ ప్రసాద్, తన్నీరు సింగరకొండ, నూతలపాటి వెంకటేశ్వర్లు (చిన్నా) జనసేవాదళ్ వాలంటీర్ల పని తీరును నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర జనసేవాదళ్ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ పంజాల రమేష్ అధ్వర్యంలో 30 మంది జనసేవాదళ్ వాలంటీర్లు జాతీయ మహాసభల్లో పాల్గొని విశేష సేవలు అందిస్తున్నారు. సీపీఐ 23వ జాతీయ మహాసభలు జరిగిన కేరళ రాష్ట్రంలోని కొల్లాం నుంచి యువ కమ్యూనిస్టుల ఫ్లాగ్ మార్చ్‌ను ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలైవమన్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విక్కి మహేశ్వరితో 24 ద్విచక్ర వాహనాలతో జనసేవాదళ్ వాలంటీర్లు ర్యాలీగా తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, మంగళగిరి మీదుగా 13వ తేదీన విజయవాడ చేరుకున్నారు. జాతీయ మహాసభల్లో పాల్గొనే మహిళ అతిథులకు సేవలకు అందించేందుకు జనసేవాదళ్ మహిళా వాలంటీర్లు నదీయా, సౌందర్య, అభ్యుదయ, ప్రీతి, భాగ్యలక్ష్మి, నందకుమారి పర్యవేక్షణలో హాజరయిన మహిళా అతిథులకు విశేష సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు లంక గోవిందరాజు, పేయ్యుల పృధ్వీ, నగర అధ్యక్ష, కార్యదర్శులు సైదారావు, మోహిద్దీన్, నాయకులు లంక సాయి, దేవర శ్రీను, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సాయి జాతీయ మహాసభలకు హాజరయిన ప్రతినిధులకు స్థానికంగా రోడ్ మ్యాప్, విదేశీ అతిథులకు చూడదగ్గ ప్రదేశాలను చూపిస్తూ సమష్టి కృషితో మహాసభలను విజయవంతం చేయటంలో నిర్విరామంగా కర్తవ్యాన్ని నిర్వహించారు.

ప్రజలకు సేవలందించే ప్రయోగశాల జనసేవాదళ్

ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సేవలు అందించే ప్రయోగశాల జనసేవాదళ్. మరో వైపు కమ్యూనిస్టు పార్టీకి వ్యాన్‌గాడ్ ఆఫ్ సీపీఐ జనసేవాదళ్ సైన్యంగా వ్యవహరిస్తుంది. ఈ సైన్యానికి శిక్షణ ఇచ్చి... భవిష్యత్తులో ఫాసిజం పై, ఉన్మాద శక్తులకు వ్యతిరేకంగా నిలబడే రెడ్ ఆర్మీగా ఉంటుంది. ప్రతి గ్రామం నుంచి రెడ్‌ఆర్మీ తయారు కావాలి. ఒకవైపు సామాజిక సేవను కొనసాగిస్తూ, మరోవైపు మతోన్మాదంతో పోరాడటమే రెడ్‌ఆర్మీ లక్ష్యం.

– గుజ్జుల ఈశ్వరయ్య (సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)

యువతలో స్ఫూర్తి నింపిన జాతీయ మహాసభలు

జాతీయ మహాసభల్లో పాల్గొని అతిథులకు సేవలు అందించటం యువతలో ఎంతో ఉత్సాహాన్ని నిం పాయి. వారికి ఈ మహాసభలు స్ఫూర్తిదాయకం. యువజన విద్యార్థి నాయకులుగా ఈ మహాసభల్లో జాతీయ నాయకత్వానికి రెడ్‌షర్ట్ వాలంటీర్లగా సేవలు అందించే అవకాశం రావటం ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించేందుకు నిబద్ధతతో పని చేస్తాం.

– పర్చూరి రాజేంద్ర (ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు)

జీవితంలో మరిచిపోలేని ఘట్టం

సీపీఐ జాతీయ మహాసభల్లో పాల్గొనటం జీవితంలో మరిచిపోలేని ఘట్టం. దేశ విదేశాల్లో ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే ప్రతినిధులకు సేవ చేయటం సంతోషంగా ఉంది. మా నాన్న కమ్యూనిస్టు నాయకుడు. ఆయన చూపిన బాటలో నేను కమ్యూనిస్టుగా జీవించటం, జాతీయ మహాసభల్లో సేవ చేసే అవకాశం రావటం ఆనందంగా ఉంది.

– నక్కి లెనిన్ (ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి)

ప్రతినిధులకు సేవ చేయటం గర్వంగా ఉంది

మన రాష్ట్రంలో సీపీఐ జాతీయ మహాసభలు జరగటం, జనసేవాదళ్ సభ్యునిగా పాల్గొని అతిథులకు సేవలు అందించటం గర్వంగా ఉంది. దేశ విదేశీ కమ్యూనిస్టు నాయకులను ప్రత్యక్షంగా చూడటం జీవితంలో మరింత ఉత్సాహాన్ని నింపింది. సేవలు అందించటంలో ఉన్న తృప్తి మరువలేనిది. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరింతగా సేవలు చేయటానికి కృషి చేస్తాం.

– జాన్సన్ (ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు)

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2021-23, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.

“చాలామంది నన్ను సాహసి అని పిలుస్తారు - నేను భిన్నమైన రకానికి చెందిన వ్యక్తిని మాత్రమే. తన తెలివితేటలను నిరూపించుకోవడానికి తన చర్మాన్ని పణంగా పెట్టేవారిలో ఒకడిని.”

చే గువేరా



COMMUNIST PARTY OF INDIA

సీపీఐ 24వ జాతీయ మహాసభలు

అక్టోబర్ 14 - 18, 2022
విజయవాడ

ప్రజా సంఘాల పటిష్ఠతే ప్రాణధార

మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డితో విశాలాంధ్ర సంపాదకులు ఆర్వీ రామారావ్ ఇంటర్వ్యూ...

ప్రశ్న: మీరు సుదీర్ఘకాలంపాటు కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. బాధ్యతల నుంచి తప్పుకున్న తరవాత ఈ మూడేళ్లల్లో మీ అనుభవాలు ఏమిటి? పార్టీ పనితీరు మీద మీ అంచనా ఎలా ఉంది?

జవాబు: రెండేళ్లపాటు కోవిడ్ కారణంగా పార్టీ కార్యక్రమాలు మందగించాయి. రాష్ట్రంలో, దేశంలో చిన్న చిన్న ఉద్యమాలు, ప్రకటనలకు మాత్రమే పార్టీలు పరిమితమయ్యాయి. కరోనా తగ్గిన తరవాత పార్టీ కార్యక్రమాలను సాగించారు. ఉదాహరణకు కోవిడ్-19 సమయంలో లక్షలాదిమంది వందల కిలోమీటర్లు నడుస్తూ ఉధృతంగా వలసలు సాగాయి. ఈ వలసలపై వామపక్షాలు ఆందోళన చేశాయి. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. వామపక్షాలే కాకుండా టీవీలు, పత్రికలు పెద్ద ఎత్తున వలసలపై కథనాలు ప్రచురించాయి. ఈ రకమైన కార్యక్రమాలతో పెరుగుతున్న ధరలు, కోవిడ్ ఆసరాగా కేంద్రం తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ఎత్తి చూపేందుకు కృషి చేశాయి. ప్రజలను పెద్ద ఎత్తున కదిలించే ఆందోళనకు అవకాశం లేకుండాపోయింది.

ప్రశ్న: బాధ్యతల విరమణ అనంతరం ఎలా ఉంది?

జవాబు: బాధ్యతల విరమణ తరవాత అనారోగ్యానికి గురయ్యాను. ఊపిరితిత్తుల సమస్య వచ్చింది. కొల్లాం మహాసభల్లోనే రిటైరవుదామని నిర్ణయించుకున్నాను. నూతన నాయకత్వంపై ఏకాభిప్రాయం కుదరడానికి సమయం కావాల్సి వచ్చింది. నన్ను కొనసాగమన్నా ఒక సంవత్సరం అనంతరం రిటైర్ అవుతానని చెప్పాను. ఆ ప్రకారమే సంవత్సరం తరవాత రిటైర్ అయ్యాను. ఏకగ్రీవంగా నాయకత్వం కూడా ఎన్నికైంది. ఈ దశలో ఇద్దరు కీలకమైన నాయకులు గురుదాస్ దాస్‌గుప్తా, షమీం ఫైజీ అందుబాటులో లేకపోవడంతో పార్టీ ఇబ్బందికి గురైంది. బాధ్యతల విరమణ అనంతరం రెండు నెలలకు నాకు గుండె సంబంధిత సమస్యలు వచ్చాయి. దీంతో కార్యకలాపాలకు దూరమయ్యాను. కేవలం ఇంటికే పరిమితమయ్యాను. స్వగ్రామంలో ఉంటే బాగుండేదని అనిపించి అక్కడే ఉంటున్నాను. అడపాదడపా పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్నా గ్రామం చుట్టు పక్కలవారు సమస్యల పరిష్కారం కోసం నా దగ్గరకు వచ్చేవారు. పుస్తకాలు, బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు, వాకింగ్‌లతో రోజు గడచిపోతోంది.

ప్రశ్న: నాలుగు రోజులుగా సీపీఐ మహాసభలకు హాజరవుతున్నారు. వాటి తీరుమీద మీ అంచనా?

జవాబు: మహాసభలు బాగా జరుగుతున్నాయి. ఆ మహాసభల్లో పాల్గొనడం ద్వారా నూతన ఉత్సాహం వచ్చింది. అనుకున్న ప్రకారమే జరుగుతున్నాయి. ఈ మహాసభలు కొన్ని సందర్భాల్లో ప్రజాసంఘాల సభల్లా కనబడుతున్నాయి. ఇందుకు కారణం అనేక రాష్ట్రాల నుంచి సీపీఐ ప్రతినిధులు వస్తున్నారు. ప్రతి ప్రతినిధికి ఇంగ్లీషు రాదు. దక్షిణ భారతదేశం వారికి హిందీ రాదు. ఆయా భాషలు అర్థం కాక చాలామంది బయటకు వచ్చేస్తున్నారు. దీన్ని కొంతమంది క్రమశిక్షణ లేకపోవడంగా భావిస్తున్నారు. దీన్ని క్రమశిక్షణ లేకపోవడం అనకూడదు. అనువాదకులు ఉంటే మంచిది. ప్రజాసంఘాలు కీలకమన్న విషయం కూడా మరిచిపోతున్నారు. కొల్లాం నుంచి యువ కమ్యూనిస్టులు జాతా నిర్వహించారు. దానిని నేను అభినందిస్తున్నాను. మహాసభల కోసం వారుచేసిన కృషి అభినందనీయం. కమ్యూనిస్టు పార్టీకి ఏవీ అనుబంధ సంఘాలు కావు. మన పత్రికల్లో కూడా ఇవి పార్టీకి అనుబంధ సంఘాలని రాస్తున్నారు. ఇది తప్పు. సంఘాలు స్వతంత్రంగా వ్యవహరిస్తే అవి ఉద్యమాలను నిర్మించగలుగుతాయి. పార్టీలో డాంగేను బహిష్కరించిన తరవాత, ఆయన ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. పీసీ జోషి ప్రధాన కార్యదర్శిగా ఉన్న రోజుల్లో ప్రజాసంఘాల నిర్మాణాలు ఎక్కువగా సాగాయి. ప్రజా సంఘాల నిర్మాణం తరవాతే పార్టీ విస్తృతమైంది.

ప్రశ్న: పార్టీని బలోపేతం చేయడం మాటేమిటి?

జవాబు: పార్టీగా ఆలోచించాం. బర్దన్‌గారు సెక్రటరీగా ఉన్నప్పుడు మేం మూడునాలుగు అంశాలపై దృష్టి పెట్టాం. పార్టీ స్వతంత్ర పలుకుబడి పెంచుకోవడానికి స్థానిక బలం పెరగాలి. ఒడిశాలో పోస్కో స్టీల్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం జరిగింది. ఆ పోరాటానికి వామపక్షాలన్నీ స్వతంత్రంగా మద్దతు ఇచ్చాయి. దాంతో పార్టీ ప్రతిష్ఠ పెరిగింది. విశాఖ ఉక్కు ఉద్యమం కూడా అలాగే జరుగుతోంది. ఇలాంటి పోరాటాలు చాలాచోట్ల జరిగాయి. ఇలాంటి కార్యక్రమాలతో పార్టీ బలపడుతుంది. వామపక్షాల ఐక్యతతో ధీమా పెరుగుతుంది. లెఫ్ట్, డెమొక్రటిక్, సెక్యులర్ పార్టీలు పాజిటివ్ పోరాటాలు చేయాలి. బీజేపీని గద్దె దించాలి. వీటిని ఎన్నికలకు ముడిపెట్టకూడదు. బీజేపీ యేతర పార్టీల ఐక్యత పెంపొందించాలి.

ప్రశ్న: ప్రస్తుత పరిస్థితుల్లో సంఘపరివార్ వ్యవహారం దూకుడుగా ఉంది. మనం ఎదుర్కొంటున్నా...వారిని నిలువరించడానికి మెరుగైన మార్గమేమైనా ఉందా?

జవాబు: మన వామపక్ష పార్టీలు చేయగలిగినంత చేయడం లేదనేది నా అభిప్రాయం. దీనికి సంబంధించి విస్తృతమైన ప్రచారం జరగాలి. మతోన్మాదం దావానలంగా సాగుతోంది. మతోన్మాద వ్యతిరేక ప్రచారం నెమ్మదిగా సాగుతోంది. ఈ వ్యతిరేక ప్రచారం చాలదు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయి. పుదుచ్చేరి మహాసభల్లో పార్టీ ఒక రాజకీయ తీర్మానం చేసింది. ప్రభుత్వం అంటే ఒక బూర్జువా పార్టీ నుంచి మరో బూర్జువా పార్టీకి అధికార మార్పిడి కాదు. కార్పొరేట్‌ల, మతోన్మాద, ఫాసిస్టుల కలయికతో వచ్చిన నూతన నాయకుడు నరేంద్ర మోదీ. ఇది చాలా ప్రమాదకరమైన ప్రభుత్వమంటూ 2015 మహాసభలో తీర్మానం చేశాం. ఆర్డినెన్స్‌లతో రైతులకు భూమి మీద హక్కులు లేకుండా చేశారు. ఈ ఆర్డినెన్స్ రాజ్యసభలో బీజేపీకి మెజారిటీ లేకపోవడంతో అమలు కాలేదు. రైతు వ్యతిరేక చట్టాలు, నోట్ల రద్దు, కార్పొరేట్లకు రుణాల మాఫీ, నిత్యావసరాల ధరల పెరుగుదల వంటివి జరిగాయి. వీటిపై దృష్టి మరల్చేందుకు మత ఘర్షణలు రెచ్చగొడుతున్నారు. పాకిస్తాన్, చైనా పేరుతో బీజేపీనే మతోన్మాద చర్యలకు దిగితోంది. మోదీ చదువు రహస్యం, రాఫెల్ ఒప్పందం రహస్యం, పీఎం కేర్స్ రహస్యం.... ఇలా మోదీ పాలనలో అన్నీ రహస్యంగానే సాగుతున్నాయి. మోదీ చెప్పే అబద్ధాలు ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. “నేను సత్యాగ్రహం చేసి జైలు కెళ్లాను” అంటారు. అది ఎప్పుడు జరిగిందో తెలియదు. అసలు మోదీ విధానాలతోనే సమస్య ఉంది. మోదీకి మంచి ఆలోచన లేదు. హిందూత్వమే ప్రధానం. అసలు మోదీ దృష్టి నిరంతరం ఎన్నికలపైనే ఉంటుంది. ఇలా గతంలో ఏ ప్రధానికీ లేదు. ఆయన అసలు ప్రతిపక్షాల సలహాలు తీసుకోరు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. నేను ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఏడేళ్లల్లో ఒక్కసారి మాత్రమే అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జర్నలిస్టులను, ప్రతిపక్షాలను ఎదుర్కొలేని పిరికిపంద మోదీ.

ప్రశ్న: ప్రతిపక్షాలు కమ్యూనిస్టులను కలుపుకోలేకపోవడానికి కారణం?

జవాబు: కమ్యూనిస్టుల బలం తగ్గిందని అనుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలు కార్పొరేట్ల ధన యుద్ధంగా మారాయి. పార్ల మెంటు వరకూ డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. డబ్బు లేకపోవ డం వల్లే కమ్యూనిస్టుల బలం తగ్గింది. అందుకే కమ్యూనిస్టులను తక్కువ అంచనా వేస్తున్నారు. బీజేపీ చిన్న పార్టీలను ఏకం చేయడం ద్వారానే యూపీలో అధికారంలోకి వచ్చింది.

ప్రశ్న : వామపక్షాలన్నీ ప్రతిక్రియకు మాత్రమే పరిమితం అవుతున్నాయి. క్రియాశీల కార్యక్రమాలు తగ్గాయి కదా?

జవాబు: నేను దాన్ని అంగీకరించడం లేదు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక ప్రజావ్యతిరేక చర్యలు ఎక్కువయ్యాయి. దేశమంతా హిందీ మాట్లాడాలనుకోవడం సరికాదు. ఇతర భాషలపై బీజేపీకి గౌరవం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో శాసనసభలు, పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గింది. సాయుధపోరాట విరమణ తరవాత పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం అనుసరించాలని ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది. ప్రజలు దీనిపట్ల సానుకూలంగా ఉన్నారు. దేశవ్యాప్తంగా బలంగా ఉన్న ట్రేడ్ యూనియన్ల వారు సమ్మె చేశారు. విద్యార్థుల హక్కుల కోసం యూనివర్సిటీలో సమ్మె జరిగింది. రైతుల సమస్యలు, ఇలా అనేక సమస్యలపై పోరాటాలు చేశాం. కొద్దికాలంగా పార్లమెంట్ ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత, బయట పోరాటాలకు తక్కువ ప్రాధాన్యత ఇచ్చాం. పార్టీ ప్రాబల్యం తగ్గిందని పార్టీ కార్యకర్తలు అనుకుంటున్నారు. ఇది మంచిది కాదు. పార్టీ కొద్ది సంఖ్యలో ఉన్నా, పార్టీ సరైన పంథా అవలంబించడమే ప్రధానం. ప్రజలందరూ ప్రతి పోరాటంలో పాల్గొనరు. కానీ ప్రతి పోరాట ప్రభావం ప్రజలపై పడుతుంది. నిరుద్యోగ సమస్యలపై యువకులు ఆందోళన చేసినా, దాంట్లో మన సంఘాలవారే ఎక్కువగా ఉంటారు. నిరుద్యోగులు ఎక్కువమందిరారు. భూపోరాటం చేస్తారు... మన పార్టీ సంఘాల వారే ఎక్కువమంది ఉంటారు. అలాగే భూములు పంచితేనే ప్రజలు వస్తారు. నాకు ఒక అనుభవం జరిగింది. యూపీఏ-2 ప్రభుత్వ హయంలో పార్లమెంట్ సభ్యునిగా ఉండగా, ఓ చట్టానికి సంబంధించి మన పార్టీ నుంచి వామపక్షాలనుంచి అభ్యంతరాలు లేవదీశాం. ఇద్దరు బీజేపీ నేతలు లేచి అడిగారు. మీరు పేదల గురించే పట్టించుకోవాలి కదా అని అడిగారు. “ధన్యవాదాలు మమ్మల్ని గుర్తించినందుకు. అందుకు మీరు కూడా కలిసి రావాలి కదా” అని ప్రశ్నించాను. మంచి పోరాటాలు చేసినా, పత్రికల్లో పరిమితంగా స్థానిక ఎడిషన్‌లో వేయడం, అసలు వేయకపోవడం వంటివి కూడా జరిగాయి. ఎలక్ట్రానిక్ మీడియా కార్పొరేట్ చేతుల్లో ఉంది. 15 శాతం చిన్న చానళ్లు మాత్రమే నడుస్తున్నాయి. దినపత్రికలదీ అదే దారి. ప్రజల మెదళ్లను నియంత్రించే బాధ్యతను అంతర్జాతీయ మీడియా తీసుకుంటోంది.

ప్రశ్న: నాలుగు సీట్ల కోసం కాకుండా అధికారం కావాలనే కాంక్ష కమ్యూనిస్టులకు ఎందుకు లేదు?

జవాబు: దాన్లో సమస్య ఉంది. ఎన్నికల్లో గతంలో కమ్యూనిస్టులకు ఓటేసేవారు. కానీ ప్రస్తుతం బీజేపీని ఓడించగలిగిన పార్టీకే ఓట్లు వేస్తున్నారు. కొంతకాలం తరవాతైనా కమ్యూనిస్టు పార్టీలన్నీ కలిస్తే అధికారంలోకి రావడం పెద్ద విషయమేమీ కాదు.

ప్రశ్న: వామపక్ష పార్టీలన్నీ కమ్యూనిస్టు పార్టీల ఐక్యత అని మాట్లాడుతున్నాయి. అందరికన్నా మొదలు సీపీఐ ప్రతిపాదన పెట్టినా, అది కనుచూపుమేరలో కనిపించడం లేదు. వామపక్ష పార్టీ ఐక్యత నాయకుల్లో ఉందా? జనం నుంచి, కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉందా?

జవాబు: సీపీఐ అసలైన పార్టీ కాబట్టి, మొదటినుంచి ఐక్యతకు పిలుపునిచ్చింది. ఇతర వామపక్ష పార్టీల్లో సీపీఎం అనుకూలంగానే ఉంది. కొన్ని విభేదాలున్న మాట నిజమైనా, వీటిని పరిష్కరించుకోవచ్చు. చీలికనాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. అందుకని ఐక్యంగా ఉండండి అంటున్నాం.... అది అందరిలో ఉండాలి. రెండు పార్టీల్లో ఉన్న కార్యకర్తల్లో కలవాలనే కాంక్ష గతంలో కన్నా పెరిగింది. పునరైక్యత అనేది అవసరం. ప్రధానపార్టీలు రెండూ కలిస్తే.... ఇతరులు కూడా కలిసి వస్తారు. అందుకే ఎంత తొందరగా కలిస్తే అంత మంచిది.

ఆరోగ్యం ప్రాథమిక హక్కు

- దీనికోసం ప్రజలంతా పోరాడాలి
- ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి
- వైద్య విద్యను రాష్ట్రరంగంలో కొనసాగించాలి
- సీపీఐ జాతీయ మహాసభ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: ‘అందరికీ ఆరోగ్యం’ కోసం పోరాడాలని సీపీఐ జాతీయ మహాసభ దేశ ప్రజలకు పిలుపునిచ్చింది. భారత దేశంలో ప్రజల ఆరోగ్య స్థితిగతులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన మహాసభ, ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, వైద్య విద్యను రాష్ట్ర రంగంలో కొనసాగించాలని కోరింది. సీపీఐ 24వ జాతీయ మహాసభల్లో పార్టీ నేత డాక్టర్ అరుణ మిత్ర సోమవారం దీనిపై తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈసందర్భంగా అరుణ మిత్ర మాట్లాడుతూ... దేశంలో ప్రతి 1000 జననాల్లో శిశు మరణాల రేటు 27.7శాతంగా నమోదవుతుండగా, 5 సంవత్సరాలలోపు మరణాల రేటు 32శాతంగా, ప్రసూతి మరణాల రేటు ప్రతి లక్షలో 103 ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం 120 దేశాలలో 107వ స్థానంలో ఉందని తెలిపారు. ఇక ఎక్కువ మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతుండగా, ప్రతి 8 నిమిషాలకు ఒక భారత మహిళ గర్భాశయ క్యాన్సర్‌తో మరణిస్తోందన్నారు. వాస్తవంగా ఈ క్యాన్సర్‌ను టీకాలతోనే నివారించగల మన్నారు. ఇక పేలవమైన ప్రణాళిక, మౌలిక సదుపాయాల లేమి కారణంగా కోవిడ్ మహమ్మారి సమయంలో మలేరియా, క్షయ, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ మొదలైన వ్యాధులు



విస్మరించబడ్డాయన్నారు. కోవిడ్ మహమ్మారి మన ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేసిందని, నయా ఉదారవాద ఆర్థిక విధానాల తర్వాత ఆరోగ్య సంరక్షణ భావన రాష్ట్రాల బాధ్యత నుండి కార్పొరేట్ నియంత్రిత బీమా ఆధారిత ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు మారిందని తెలిపారు. మరోపక్క ఆరోగ్యరంగానికి ప్రభుత్వం చేసే ఖర్చు ప్రపంచంలోనే అత్యల్పంగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య వ్యయం జీడీపీలో 1.35శాతం నుండి 1.28శాతానికి తగ్గింది. సరైన నియంత్రణా చర్యల్లేక కార్పొరేట్ రంగం రోగులను కొల్లగొడుతోంది. ఆరోగ్యం కోసం ఇప్పటి వరకు హేతుబద్ధమైన డ్రగ్ పాలసీ లేదు. ఫలితంగా ఫార్మాస్యూటికల్ కంపెనీలు భారీ లాభాలు ఆర్జిస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అధిక నాణ్యత గల జనరిక్ ఔషధాల ఉత్పత్తిని ప్రభుత్వ రంగ ఫార్మాస్యూటికల్స్ ద్వారా చేపట్టాలి. ప్రధానంగా ఆరోగ్యం ప్రాథమిక హక్కుగా ప్రకటించాలి. ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయాన్ని జీడీపీలో 6శాతానికి పెంచాలి. అన్ని మందులు, టీకాలు, వైద్య పరికరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ యూనిట్ల ద్వారా ఉత్పత్తి చేయాలి. బీమా ఆధారిత ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను విడనాడి, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి. అన్ని చికిత్సల పరిశోధనలు, సేవలను ఉచితంగా అందించాలి. వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో సహా వైద్య సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. తాత్కాలిక ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్యుల సమాన పంపిణీ జరగాలి. రాష్ట్ర రంగంలోనే వైద్య విద్యను అందించాలి. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అన్ని రాష్ట్రాలకు ఉచిత బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అందించాలి. ఇది పౌష్టికాహారమై ఉండాలని తీర్మానం డిమాండ్ చేసింది.

బలమైన ఉద్యమాల ఆవశ్యకత

విశాలాంధ్ర ఇంటర్వ్యూలో సంతోష్‌కుమార్

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) భారతీయుల హృదయాలలో ఉందని, అయితే కాల, మాన పరిస్థితులు అర్థం చేసుకొని మన పార్టీ ఉద్యమాలు నిర్మించినట్లయితే ఎన్నో అద్భుతాలు చేయగలుగుతామని పార్లమెంటు (రాజ్యసభ) సభ్యుడు సంతోష్‌కుమార్ ఉద్ఘాటించారు. పార్టీ 24వ జాతీయ మహాసభల అధ్యక్షవర్గ సభ్యుడిగా వ్యవహరిస్తున్న సంతోష్‌కుమార్ సోమవారం విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ ఎస్‌కే బాబుకు ఇంటర్వ్యూ ఇచ్చారు.

కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ పరిస్థితి ఎలా ఉందని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ, ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వామపక్ష ప్రజాసంఘటన (ఎల్‌డీఎఫ్)లో మన పార్టీ భాగస్వామ్యంగా ఉంది. అక్కడ ఎల్‌డీఎఫ్ అనేది శాశ్వత సంఘటన అని ఆయన అన్నారు. తాను బాలసంఘంలో పనిచేశానని, 30 సంవత్సరాలపాటు విద్యార్థి, యువజన సమాఖ్యల బాధ్యుడిగా ఉన్నాననీ, రాజకీయంగా ఎంతో ప్రాధాన్య తగల కేరళలోని కన్నూర్ జిల్లా సీపీఐ కార్యదర్శిగా పనిచేశానని ఆయన పేర్కొన్నారు. 2019లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించినట్టు చెప్పారు.

పార్లమెంట్ సభ్యుడిగా ఎప్పుడు ఎన్నికయ్యారు, మీరు చేసిన కృషి ఏమిటని అడిగిన ప్రశ్నకు సంతోష్ సమాధానమిస్తూ, 2002 ఏప్రిల్‌లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యాను. రాజ్యసభలో ఐదు బిల్లులు ప్రతిపాదించాను. ‘ఎన్నికల సంస్కరణ’లు, ‘గృహాలలో పనిచేసే కార్మికులు’, ‘నిరుద్యోగం’, ‘ఉపాధి హామీ’ వాటిలో ఉన్నాయి. సమయం దొరికినప్పుడల్లా సభలో అనేక అంశాలను లేవనెత్తాను అని సంతోష్ తెలిపారు.

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గురించి మీ అభిప్రాయం అని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తిరోగామి విధానాలను అవలంభిస్తున్న ప్రమాదకరమైన ప్రభుత్వం, దేశ స్వాతంత్ర్యానంతరం కేంద్రంలో అటువంటి ప్రభుత్వాన్ని నేను ఎన్నడూ చూడలేదని సంతోష్ చెప్పారు. హిందూత్వ అనేది ఆరెస్సెస్ అజెండా అని, దాన్ని వేగిరపర్చి, ముందుకు వెళ్లడానికి మోదీ ఆతృతతో ఉన్నారు, మతోన్మాదం, హిందూత్వం రెండింటికీ అనుసంధానం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఇస్లాం మతంలోని ఛాందసవాద వర్గం లౌకిక శక్తులను విభజించి పరోక్షంగా బీజేపీకి దోహదం చేస్తున్నది, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం గత ఎన్నికల్లో అదే చేసిందని సంతోష్ అన్నారు. ఒక ఛాందసవాదం మరొక ఛాందసవాదాన్ని ఓడించలేదని ఆయన వక్కాణించారు. దేశ జనాభాలోని అత్యధిక సంఖ్యాకులు బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నా ధన బలంతో ఎన్నికల్లో బీజేపీ గెలుస్తున్నదని ఆయన చెప్పారు. వామపక్ష లౌకిక ప్రజాతంత్ర పార్టీల మధ్య చిన్నచిన్న భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ, వాటిని పక్కనపెట్టి బీజేపీని ఓడించడానికి వారందరూ చేయిచేయి కలపాల్సిన చారిత్రక ప్రాధాన్యత ఉందని సంతోష్ పేర్కొన్నారు. ప్రధాన శతృవు ఎవరో అవగాహన చేసుకొని వివిధ రాష్ట్రాలలో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు, వామపక్షాలు ఐక్యతతో బీజేపీని ఓడించాలన్నారు. ఈ ఐక్యత సాధనకు బలమైన ప్రజా ఉద్యమాలు అవసరమని సంతోష్ పేర్కొన్నారు. వామపక్షాలు శక్తివంతంగా మారి పోరాటాల ద్వారా ఎన్నికల్లో పొత్తులపై దృష్టి కేంద్రీకరించవలసిన అవసరం ఉంది అని సంతోష్ కుమార్ పునరుద్ఘాటించారు.

చంటిబిడ్డతో సైతం...

విశాలాంధ్ర-గురుదాస్ దాస్‌గుప్తా నగర్ (విజయవాడ): సీపీఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో గురుదాస్ గుప్తా ప్రాంగణం (ఎస్.ఎస్.కన్వెన్షన్ సెంటరు)లోని షమీమ్ ఫైజ్ హాలులో ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. ఈ మహాసభలకు దేశం నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ ప్రతినిధులలో వయోవృద్ధుల నుంచి చంటి పిల్లల తల్లుల వరకు ఉన్నారు. వృద్ధులకు సహాయకులుగా వచ్చిన వారు ఉన్నారు. ఈ మహాసభలకు భార్యాభర్తలు, తల్లి, తండ్రి, పిల్లలు సైతం ప్రతినిధులుగా వచ్చిన వారున్నారు. బిడ్డను చంకన ఎత్తుకుని తల్లి ఈ మహాసభకు ప్రతినిధిగా వచ్చారు. చంటిపిల్లవాడిని ఒడిలో పెట్టుకోని ఆ మహిళ మొక్కవోని దీక్షతో మహాసభలలో పాల్గొంటూ చర్చలను ఆసాంతం ఆసక్తిగా వింటూ పార్టీ పట్ల తన నిబద్ధతను ప్రదర్శిస్తున్నారు. ఆ చిన్నారి తల్లి అఖిలభారత యువజన సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. ఆమె పేరు డా.అమృతా పాఠక్. దిల్లీ నుంచి ప్రతినిధిగా మహాసభలకు ఆమె వచ్చారు. బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాకు చెందిన పాఠక్ దిల్లీ జేఎన్‌యూలో పీహెచ్‌డీ పూర్తి చేసిన తర్వాత దిల్లీలోనే స్థిరపడ్డారు. వామపక్ష భావజాలానికి సంబంధించిన సాహిత్యాన్ని చదువుతుండే తాను ఏఐఎస్ఎఫ్‌లో చేరినట్లు చెప్పారు. దిల్లీ జేఎన్‌యూలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకురాలిగా పనిచేసిన ఆమె దిల్లీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యురాలిగా, జాతీయ సమితి సభ్యురాలిగానూ పనిచేసినట్లు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ఆమె భర్త గిరీశ్ పాండే కూడా సీపీఐ సభ్యులే, ఆయన కూడా మహాసభకు ప్రతినిధిగా వచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)లో పనిచేసిన ఆయన ప్రస్తుతం ప్రభుత్వోద్యోగిగా ఉన్నారు.

చిన్నారిని నిద్రపుచ్చుతున్న అమృతా పాఠక్

అభ్యుదయ భావకులుగా... మతోన్మాదానికి వ్యతిరేకంగా

ఉద్యమిస్తాం

పంజాబ్ సాహిత్య అకాడమీ అధ్యక్షునిగా రెండుసార్లు పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రముఖ రచయిత, అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుఖదేవ్ సింగ్ సిర్సాతో విశాలాంధ్ర ప్రతినిధి ఈడ్పుగంటి రొమిల ఇంటర్వ్యూ.

ప్ర: అభ్యుదయ రచయితల ఉద్యమ నిర్మాణం, ప్రస్తుత నిర్మాణ సారధిగా మీ కర్తవ్యాలు

జ: ఈ శతాబ్దపు సాహిత్యాన్ని శక్తివంతంగా ప్రభావితం చేసిందీ, ప్రగతిశీల దిశను నిర్దేశించిందీ అభ్యుదయ సాహిత్యోద్యమమే. 1936 నాటికే అభ్యుదయ సాహిత్యోద్యమం జాతీయ స్థాయిలో నిర్మాణ రూపాన్ని తీసుకుంది. జాతీయ స్థాయిలో అరసంలో మున్షీ ప్రేమ్‌చంద్, సజ్జాద్ జహీర్, అలీ సర్దార్ జాఫ్రీ వంటి మేటి రచయితలుండేవారు. సమస్యలపై స్పందిస్తూ పాలక వర్గ విధానాలు ప్రశ్నించడమే మా ప్రధాన లక్ష్యం. ప్రజావ్యతిరేక విధానాలను అభ్యుదయ రచయితలు ప్రశ్నించడమే ప్రభుత్వానికి గొడ్డలిపెట్టుగా ఉంది. అయితే దీని ఫలితాలే కల్బుర్గి, పన్సారే, కన్నడ వార పత్రిక సంపాదకురాలు గౌరీ లంకేశ్ వంటి అభ్యుదయ రచయితల హత్యాకాండలకు దారితీసిన సంగతి తెలిసిందే. వీరి హత్యాకాండపై ప్రభుత్వం మౌనం వహించడంతో సాహిత్య అకాడమీ అవార్డులను తిరిగి ఇచ్చిన ఘటనలు జరిగాయి. స్త్రీ వాద రచయిత్రులు సైతం దేశంలో పెరుగుతున్న అసహనానికి వ్యతిరేకంగా గళమెత్తారు.
ప్రజాస్వామ్యంలో మానవ హక్కులకు విఘాతం కలుగుతోంది. భావప్రకటనలు, మీడియాపై తూట్లు పొడిచింది. బీజేపీ ప్రభుత్వ నిరంకుశ విధానాలే. ప్రభుత్వం అమలుచేస్తున్న మతోన్మాద, మూఢాచార విశ్వాసాలతో దేశంలోని ప్రజలను పూర్తిగా తప్పుదారి పట్టిస్తున్నారనేది సుస్పష్టం. ప్రభుత్వం విధానాలతో రచయితలపై దాష్టీకాలకు తెగబడింది ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని బీజేపీ పాలనలోనే అంకురార్పణ జరిగింది. ప్రజలు స్వేచ్ఛగా తమ భావాలకు ప్రకటించే స్వేచ్ఛలేని ఆటవిక సమజంలో మనం జీవిస్తున్నాం. కలాన్ని అణచే శక్తి ఎవరికీ లేదు. ఎన్ని కుట్రలు పన్నినా అభ్యుదయ భావకులుగా మేం మా గళాన్ని వినిపిస్తూనే ఉంటాం..ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడేదిలేదు. పోయేదేమీలేదు బానిససంకెళ్లు తప్ప.

ప్ర: కవులు, కళాకారులపై దాడులు పెరిగిపోతున్నాయా, సమాజం తిరోగమన దిశగా పయనిస్తోందా...దీనికి మీరు ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నారు?

జ: దేశ వ్యాప్తంగా కాషాయీకరణ పెరుగుతున్న ఈ దుస్థితిలో సంస్కృతి, కళారంగాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున స్పందించవలసి ఉంది. ప్రభుత్వ నిరంకుశ, బూర్జువా వర్గవిధానాలకు, నిర్ణయాలకు ప్రజలు స్పందించాలని, పోరాటాలు చేయాలి. గొడ్డు మాంసం తిన్నాడన్న పేరుతో యూపీలో వ్యక్తిని హతమార్చిన సంగతి తెలిసిందే. ఈ ఘటన కేంద్ర సాహిత్య అకాడమీకి రాజీనామాల పరంపరను ప్రోత్సహించింది. పాలకవర్గాల దోపిడీ, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా మరో సాంస్కృతిక పునరుజ్జీవనానికి తరుణం ఆసన్నమైంది. మతోన్మాద దురహంకార పూరిత పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది. పెట్టుబడీదారీ విధానాలను, అభిప్రాయాలను ప్రజలమీదకు రుద్దేందుకు తీవ్రంగా ప్రయత్నించడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దేశంలో పత్రికలకు స్వతంత్రంగా ప్రజానాడిని వినిపించే స్వేచ్ఛలేదు... ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాస్తే అటువంటి వార్తాపత్రికలపై సీబీఐ దాడులు, ఐటీ దాడులు తప్పవు. ప్రజలు తినేతిండిపైనే ఆంక్షలు, కట్టుకునే బట్టలపైన ఆంక్షలు సమాజం తిరోగమనం వైపుకు దారితీస్తున్నమాట అయితే స్పష్టం. అయితే కమ్యూనిస్టు, సోషలిస్టు భావజాలం, సైద్ధాంతిక భావజాలంతో మనం ప్రజలపక్షాన అన్ని సంఘాలు పోరాటం జరపవలసిందే. సాహిత్యం. సంస్కతిపరంగా ప్రజలను చైతన్య వంతులను చేయాలనేదే మా లక్ష్యం. ప్రజలను రాజకీయంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా స్వతంత్రులను చేసినప్పుడే మనం మెరుగైన సమాజాన్ని నిర్మించగలం.

ప్ర: సాహిత్యాన్ని ప్రజల్లోకి చొప్పించేందుకు మీరెటువంటి చర్యలు తీసుకుంటున్నారు. తెలుగు సాహిత్యాన్ని మలుపు తిప్పిన ఘన చరిత్ర అరసందే కదా!

జ: అవును. శ్రీశ్రీ అరసం అధ్యక్షునిగా చాలాకాలం పనిచేశారు. ఆయన విప్లవాత్మక భావజాల రచనలు ప్రజలను మరో ప్రపంచానికి తీసుకెళ్లాయి. చైతన్యవంతులను చేశాయి. వామపక్ష ఉద్యమంలో ఐక్యత లోపించడం కూడా సమాజంలో తీవ్ర నష్టం జరుగుతోంది. అభ్యుదయ భావాలు గల రచయితలు సంఘటితంగా ఉంటే సమాజంలోని దౌర్జన్యాలను, దాడులను, అకృత్యాలను పరిష్కరించగలం. సాహిత్యానికి, సాహితీవేత్తలకు ప్రత్యేకత కల్పించడం ద్వారానే సమాజాన్ని చైతన్యం వంతులం చేయగలం...అభివృద్ధిపథంలో పయనించగలం. ముఖ్యంగా మహిళలను, బలహీనవర్గాలకు విద్యావకాశాలు కల్పించడం ద్వారానే చాలా వరకు సమస్యలను పరిష్కరించగలం. బాలకార్మికల విషయంలో కఠినంగాఉండి వారికి తగిన విద్యకల్పించడం ద్వారా మాత్రమే మనం అనుకున్న లక్ష్యాలను సాధించగలం. ప్రజలను పోరాటపటిమ గల వ్యక్తులుగా తీర్చిదిద్దగలం.

ఇంక్విలాబ్ జిందాబాద్...
ఇంక్విలాబ్ జిందాబాద్...

ఏఐటీయూసీ కార్యాలయంలో విదేశీ ప్రతినిధులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సీపీఐ జాతీయ మహాసభల్లో పాల్గొనేందుకు విజయవాడ నగరానికి విచ్చేసిన విదేశీ ప్రతినిధులు సోమవారం గొల్లపూడిలోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించారు. వారికి ఏఐటియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, అధ్యక్షులు రవీంద్రనాథ్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులను వారికి పరిచయం చేశారు. ఏఐటీయూసీ... దేశంలో కార్మికవర్గానికి అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసిందని విదేశీ ప్రతినిధులకు వివరించారు. విదేశీ ప్రతినిధులు టోర్ పస్కల్ ఎన్జీ, నీకోస్ సీర్‌టాకీస్, యూబారాజ్ గాయావాలీ, యూబారాజ్ బాస్కోటా, మొహ్మద్ అహ్మద్ టాగూస్, దేశనాయక్, చందనవీజీకూన్, అకాడ్‌మూర్ధ్, హేలీ స్కోట్ జోసెఫ్, రమాకాంత్ శర్మ ఏఐటీయూసీ నాయకులతో కలిసి తేనీటి విందు స్వీకరించారు. అనంతరం నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణ మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకటరామారావు, ఉపప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, యూనియన్ నాయకులు వై.వీ.రావు, నక్కంటి సుబ్బారావు, సాయి శ్రీనివాస్, ఏఐటీయూసీ కార్యాలయ స్థల దాత కల్పన, విశాలాంధ్ర మాజీ సంపాదకులు అమరజీవి రాఘవాచారి సతీమణి జ్యోత్స్న, పీజే చంద్రశేఖర్, టీవీవీ కొండలరావు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రంగారెడ్డి, కంభంపాటి దేవేందర్, సుబ్బరామన్, డాక్టర్ ఉమా రాణి, బుడ్డిగ జమిందారు నిర్వాహకులుగా వ్యవహరించారు.

త్రిపురలో ఎన్నికల హామీలను

గాలికి వదిలిన బీజేపీ సర్కార్

- దాడులు కూల్చివేతలతో ఫాసిస్ట్ చర్యలు
- త్రిపుర సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మిలన్ బొద్దా

త్రిపురలో బీజేపీ ప్రభుత్వం 2018లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫాసిస్టు విధానాన్ని అమలు చేస్తోందని, రాష్ట్ర ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని, దాడులు, హత్యలు, ఇళ్ళు, పార్టీ ఆఫీసుల విధ్వంసానికి పాల్పడుతోందని త్రిపుర సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిలాన్ బొద్దా అన్నారు. సీపీఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్న గురుదాస్ దాస్ గుప్తా ప్రాంగణంలో విశాలాంధ్ర ప్రతినిధి పి.రామకృష్ణతో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. 2018 నుండి బీజేపీ 25 మంది వామపక్ష కార్యకర్తలను హత్య చేసిందన్నారు. బుల్డోజర్‌తో కూల్చివేతలకు పాల్పడుతూ త్రిపురలోనూ బుల్డోజర్ సంస్కృతిని అమలు చేస్తోందన్నారు. దక్షిణ త్రిపురలో గల బోలోనియాలో కామ్రేడ్ లెనిన్ విగ్రహాన్ని సైతం కూల్చివేతకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. అనేక హామీలు ఇచ్చి త్రిపురలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. కాలేజీ విద్యార్థులకు ఉచిత సెల్‌ఫోన్లు ఇస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామని, వృద్ధాప్య పెన్షన్ 2 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే 24 రకాలుగా ఉన్న సామాజిక పింఛలను రద్దు చేసిన చరిత్ర బీజేపీకే దక్కుతుందన్నారు. 80 వేలకు పైబడి ఉన్న వృద్ధాప్య పింఛన్లను బీజేపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే 30 వేలకు పైగా రద్దు చేసిందన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ సర్కారుపై త్రిపుర ప్రజలు మండిపడుతున్నారన్నారు.

వృద్ధాప్య పింఛను కేవలం రూ.300 పెంచి చేతులు దులుపుకుందని, 7వ పే కమిషన్ ఇస్తామని ఉద్యోగులను నమ్మించిన బీజేపీ సర్కార్ వారిని తీవ్రంగా మోసం చేసిందన్నారు. అమిత్ షా, అసోం సీఎం ఎన్నికల ప్రచారంలో అనేక వాగ్దానాలు చేసి త్రిపుర ప్రజలను మోసం చేశారన్నారు. అనేక పాఠశాలలు ప్రైవేట్ పరం చేసి ఇస్కాన్‌కు అప్పగించారని, చివరికి మధ్యాహ్న భోజన కార్మికులే ఉపాధ్యాయులుగా పనిచేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. 700 మంది విద్యార్థులకు ఒకరిద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు. గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు అత్యధికంగా పెరగడంతో ప్రజలు ఆర్థికంగా చితికిపోయారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవని, రోజూ హత్యలు జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది (2023లో) త్రిపురలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికల్లో లెఫ్ట్ కూటమి ఈసారిని బీజేపీని ఓడించేందుకు పెద్ద ఎత్తున పోరాటాలను ముమ్మరం చేస్తుందన్నారు.

గుజరాత్‌లో మత స్వేచ్ఛ లేదు

- వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయం
- గుజరాత్ రాష్ట్ర సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాజ్ కుమార్ సింగ్

గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మతతత్వ అజెండాతో అనునిత్యం మత ఘర్షణలకు పూనుకుంటున్నారని, గుజరాత్‌లో ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు మాట్లాడలేని పరిస్థితి నెలకొందని గుజరాత్ రాష్ట్ర సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, జాతీయ సమితి సభ్యులు రాజ్ కుమార్ సింగ్ అన్నారు. సీపీఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్న గురుదాస్ దాస్ గుప్తా ప్రాంగణంలో విశాలాంధ్ర ప్రతినిధి పి. రామకృష్ణతో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలు చెప్పారు. గుజరాత్‌లో రాజకీయ పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, హిందుత్వ ఎజెండాతో మతతత్వ దాడులు రోజూ ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం, ధరలు ప్రజల్ని పట్టిపీడిస్తున్నాయని, దేశంలోనే అత్యధిక విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తున్న రాష్ట్రం గుజరాత్‌గా చెప్పుకోవచ్చునన్నారు. విద్యుత్ ఛార్జీల భారం ప్రజల్ని పట్టిపీడిస్తోందన్నారు. 3 వేల ప్రభుత్వ పాఠశాలల్ని మూసివేసారని, ఉపాధ్యాయుల కొరత చాలా తీవ్రంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం సదుపాయాలు ప్రైవేటుపరం చేసి హెల్త్ సెంటర్లో యువసేన ఛార్జీలు పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని తద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందడం లేదన్నారు.

గడిచిన 14 ఏళ్ళుగా వేతనాల పెంపు లేనందున కార్మికులు, ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేకతకు భయపడి గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధపడ్డం లేదని వాయిదా వేసేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ ఏడాది ఆఖరి నెలలో ఎన్నికలు జరగాలి. కానీ, రెండు రోజుల క్రితం ఎన్నికల సంఘం హిమాచల్ ప్రదేశ్‌కు మాత్రమే ఎన్నికలు ప్రకటించిందని, అందులో గుజరాత్ లేకపోవడం బీజేపీ కుట్రలో భాగమేనని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీ ఓటమి ఖాయమన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ గుజరాత్ రానున్న ఎన్నికల్లో పాగా వేయడం ఖాయమని, అందుకే భయపడి బీజేపీ ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు.

రాష్ట్రంలో 282 అసెంబ్లీ స్థానాలకు 99 కాంగ్రెస్ గెలుచుకున్నప్పటికీ అనేకమంది గడిచిన 5 ఏళ్ళలో బీజేపీలో చేరిపోయారని తెలిపారు. గుజరాత్‌లో వామపక్షాల ఉనికి చాలా కష్టంగా ఉందని, అయినప్పటికీ ప్రజాస్వామ్య పరిరక్షణకు, గుజరాత్ ప్రజలకు అండగా తమ గళం విప్పుతున్నామన్నారు. గుజరాత్‌లో బీజేపీకి వ్యతిరేకంగా ఇతర పక్షాలతో కలిసి వెళతామని, బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని వివరించారు.

యూపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ గిరీష్ శర్మ

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని, రోజుకొక హత్య, అత్యాచారం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ గిరీష్ శర్మ తెలిపారు. సీపీఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్న కామ్రేడ్ గురుదాస్ దాస్ గుప్తా నగర్ ప్రాంగణంలో విశాలాంధ్ర ప్రతినిధి పి. రామకృష్ణతో ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి శాంతి భద్రతలు అదుపులో లేవన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం పేరుతో ప్రజా వ్యతిరేక విధానాల అవలంభిస్తున్నారన్నారు. దళితుల, గిరిజనుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్లకు అనుకూలంగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. యూపీలో బీజేపీ వ్యతిరేక కూటమిని ఏర్పాటు చేయడంలో సీపీఐ క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. యూపీలో బీజేపీ ప్రభుత్వం నిత్యం మత ఘర్షణలు ప్రేరేపిస్తోందని, ప్రజల్ని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల నుండి మళ్లించేందుకు కుతంత్రాలు చేస్తోందన్నారు. యూపీలో బీజేపీకి వ్యతిరేకంగా సమాజ్‌వాది పార్టీ, బీఎస్పీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు కూటమిగా ఏర్పడి యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌ను ఇంటికి పంపాలని అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ఈ కూటమి క్రియాశీలక పాత్ర పోషిస్తోందని, యూపీలో నిరుద్యోగ సమస్య అత్యధికంగా యువతను వేధిస్తోందని చెప్పారు. ధరలు పెరుగుదల, భూ సమస్య, అట్రాసిటీ వంటి సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. యూపీలో 20వేల మంది పార్టీ సభ్యులు ఉన్నారన్నారు. వచ్చే నవంబర్ నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అనేక స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందన్నారు. యువకులు, మహిళలు, కార్మికులు పెద్ద ఎత్తున బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

గ్రామం నుంచి జాతీయ స్థాయికి

పి.పద్మావతి.. తమిళనాడులోని కలపాల అనే చిన్న గ్రామ నుంచి ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ ఉపాధ్యక్షురాలి స్థాయికి ఎదిగిన నాయకురాలు. తన గ్రామం మొదలుకొని జాతీయ స్థాయి వరకు మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఉద్యమనేత. ప్రస్తుతం బీకేఎంయూ రాష్ట్ర అధ్యక్షురాలిగా, సీపీఐ జాతీయ సమితి సభ్యులుగా ఉన్నారు. సీపీఐ తరపున 2006-11 వరకు నన్నిలం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. మహిళాభ్యున్నతి సాధనపై తన అభిప్రాయాలను విశాలాంధ్ర ప్రతినిధి వై.శాంతితో ఆమె పంచుకున్నారు.

ప్రశ్న: మహిళా ఉద్యమంలోకి రావడానికి కారణం ఏమిటి?

జవాబు: మాది తమిళనాడులో తిరువూరు జిల్లాలోని మన్నార్గుడి తాలూకా కలపాల్ గ్రామం. చిన్నతనం నుంచి గ్రామీణ మహిళల జీవన స్థితిగతులను దగ్గరగా చూస్తూ పెరిగాను. గ్రామీణ మహిళల్లో ఎక్కువమంది నిరక్షరాస్యులే కాగా వారు సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాల ఛట్రంలో బందీలై ఉండేవారు. పొలాల్లో పనిచేసే మహిళలు... పురుషులతో సమానంగా పనిచేసినా అందే కూలి డబ్బుల్లో చాలా తేడా ఉండేది. పురుషులకు పని దొరికినట్లు మహిళలకు దొరికేది కాదు. స్త్రీ, పురుషుల మధ్య వివక్ష నన్ను ఆలోచనలో పడేసింది. వారిలో చైతన్యం తీసుకురావాలని భావించాను. సీపీఐ పార్టీ కుటుంబ నేపథ్యం కూడా ఉండటంతో మహిళా ఉద్యమం దిశగా అడుగులు వేయగలిగాను.

ప్రశ్న: ఎన్ఎఫ్ఐడబ్ల్యూలో ఏయే హోదాల్లో పనిచేశారు? సీపీఐలో మీ హోదా ఏమిటి?

జవాబు: 1974లో జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ)లో చేరాను. గ్రామ స్థాయి నుంచి తాలూకా, జిల్లా స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేశాను. ప్రస్తుతం ఎన్ఎఫ్ఐడబ్ల్యూలో జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉన్నాను. సీపీఐ జాతీయ సమితి సభ్యురాలిగా ఉన్నాను. భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ) రాష్ట్ర అధ్యక్షురాలిగానూ కొనసాగుతున్నాను.

ప్రశ్న: తమిళనాడులో మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఏమిటి?

జవాబు: రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. సమానపనికి సమాన వేతనం లేదు. మహిళల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదు. ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. అనారోగ్య పరిస్థితులతో సతమతం అవుతున్నారు. కుటుంబ విషయాల్లోనూ వారికి నిర్ణయాధికారం ఉండదు. ఇవన్నీ సమస్యలే.

ప్రశ్న: మహిళల సమస్యల పరిష్కారానికి ఏం చేస్తున్నారు?

జవాబు: మహిళల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నాం. నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యం కోరుతూ ఇప్పటివరకు అనేక ఆందోళనలు నిర్వహించాం. అత్యాచారాలు, దాడుల నియంత్రణకు; అన్ని రంగాల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం కోసం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాం.

ప్రశ్న: తమిళనాడు మహిళల్లో సీపీఐ ప్రభావం ఏ మేరకు ఉంది?

జవాబు: తమిళనాడు మహిళలు ఆలోచనాపరులు.. అనేక అంశాలను అవగాహన చేసుకోగల సామర్థ్యం ఉన్నవారు. ఇక్కడి మహిళలపై పార్టీ ప్రభావం బాగానే ఉందని చెప్పవచ్చు. అయితే అది సరిపోదు. వారిలో వామపక్ష భావజాలాన్ని మరింత చొప్పించడానికి యత్నిస్తున్నాం.

సీకే చంద్రప్పన్ స్మారక భవన నిర్మాణానికి

ఏపీ రైతు సంఘం రూ.25 వేల విరాళం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: కేరళ సీపీఐ అధ్వర్యంలో ప్రముఖ కమ్యూనిస్టు నేత, మాజీ పార్లమెంట్ సభ్యుడు, అఖిల భారత కిసాన్ సభ మాజీ అధ్యక్షుడు కామ్రేడ్ సి.కె.చంద్రప్పన్ పేరున ఆ రాష్ట్రంలో నిర్మింపబడుతున్న స్మారక భవన నిర్మాణానికి ఏపీ రైతు సంఘం తరపున రూ.25వేల చెక్కును విరాళంగా అందజేశారు. విజయవాడలోని గురుదాస్ దాస్ గుప్తానగర్‌లో జరుగుతున్న సీపీఐ 24వ జాతీయ మహాసభల వేదికపై ఏఐకేఎస్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.వెంకయ్య, అతుల్ కుమార్ అంజన్ సమక్షంలో కేరళ సీపీఐ కార్యదర్శి కనలన్ రాజేంద్రన్‌కు సోమవారం చెక్ రూపంలో అందజేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎ.కాటమయ్య, జాతీయ సమితి సభ్యుడు గాలి చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రన్, ఏపీ రైతు సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీని ఓడించడమే లక్ష్యం

- రాష్ట్రంలో సీపీఐ బలోపేతానికి కృషి
- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



(గురుదాస్ దాస్ గుప్తా నగర్, విజయవాడ)

"దేశంలో ఫాసిస్టు పాలన నడుస్తోంది. బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు దశాబ్దాలుగా ఉన్న మత సామరస్యత, సోదర భావం విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా బలమైన సెక్యులర్ ఫ్రంట్‌ను ఏర్పాటుచేసి బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని, ఈ జాతీయ మహాసభల్లో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని" సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురుదాస్ దాస్‌గుప్తా నగర్ ఆవరణలో ఆదివారం ఆయన విశాలాంధ్ర ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్‌తో ముచ్చటించారు. తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టమైన విధానంతో బీజేపీకి వ్యతిరేకంగా ముందుకు వచ్చారని, దీనిని స్వాగతిస్తున్నామన్నారు. నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నిలబడాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతోందని, ఈ మతోన్మాదానికి వ్యతిరేకంగా కలసి వచ్చే పార్టీలు ముఖ్యంగా నితీశ్ కుమార్ లాంటి వారు ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. ఏపీ-తెలంగాణ కమ్యూనిస్టుల మధ్య మంచి అనుబంధం ఉందన్నారు. జాతీయ మహాసభల సందర్భంగా జరిగిన భారీ ప్రదర్శన, బహిరంగ సభకు తెలంగాణ నుండి సుమారు 30వేల మంది తరలివచ్చారన్నారు. 300 వాహనాల్లో ఖమ్మం జిల్లా నుండి, వరంగల్ నుండి 6 వేల మంది, ఇతర ప్రాంతాల నుండి వివిధ పద్ధతుల్లో తరలి వచ్చారని వివరించారు. ఇది తెలుగు ప్రజల మధ్య, ఉభయరాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీల ఐక్యతకు నిదర్శనమన్నారు. టీఆర్ఎస్‌కు మునుగోడులో మద్దతు ఇచ్చామని, రాబోయే రోజుల్లో కూడా టీఆర్ఎస్‌తో కలసి ముందుకు పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ ప్రాబల్యం తక్కువన్నారు. రెండుసీట్లు గెలిచి తమకు బలముందంటున్నారని చెప్పారు. మునుగోడులో బీజేపీని ఓడించేందుకు ప్రయత్నం చేస్తామని, ఇందుకోసం కలసి వచ్చే పార్టీలను కలుపుకొని పోతామన్నారు. కాంగ్రెస్‌పార్టీ మహాకూటమిపై ఇంతవరకు ఎటువంటి ప్రయత్నం చేయడం లేదని, ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా కలసి పోటీ చేయడం జరుగుతుందన్నారు. కేరళలో కాంగ్రెస్ పార్టీతో కలసి పనిచేయడం సాధ్యం కాదు కనుక ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మద్దతు ఉంటుందన్నారు. దేశంలో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ లేని కూటమి సాధ్యం కాదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉండవచ్చన్నారు.. తెలంగాణలో సీపీఐ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ సాయుధపోరాటంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ అనుబంధం ఉందన్నారు. పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేయగలమన్న విశ్వాసం ఉందన్నారు. ప్రజలకు వారి సమస్యలను వివరించి వాటి పరిష్కారం కోసం పోరాట పార్టీగా ఉద్యమాల పార్టీగా ముందుకు పోతామన్నారు.

రైతుల్ని దోచుకొని
సంపన్నులకు పెట్టే ప్రభుత్వమిది

- భారత కమ్యూనిస్టు పార్టీ విమర్శ
- పంటలకు నష్టపరిహారం, వ్యవసాయోత్పత్తులపై జీఎస్టీ రద్దుకు డిమాండు
- జాతీయ మహాసభల్లో తీర్మానం - ఏకగ్రీవ ఆమోదం

విశాలాంధ్ర - గురుదాస్ దాస్ గుప్తా నగర్ (విజయవాడ)

అన్నదాతలకు అండగా నిలవాల్సింది పోయి వారిని దోచేసి సంపన్నులకు పెట్టడమే బీజేపీ ప్రభుత్వం పని అని భారత కమ్యూనిస్టు పార్టీ విమర్శించింది. అకాల వర్షాలు, వరదల కారణంగా భారీస్థాయిలో పంట నష్టం జరుగుతోందని, బాధిత అన్నదాతలు ముఖ్యంగా సన్నకారు, కౌలు రైతులకు నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని 24వ జాతీయ మహసభల సందర్భంగా సీపీఐ తీర్మానించింది. ఈ తీర్మానాన్ని అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) అధ్యక్షుడు రావుల వెంకయ్య ప్రవేశపెట్టగా ఏకగ్రీవ ఆమోదం లభించింది. సబ్సిడీ వ్యవసాయ పరికరాలు, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారకాలతో పాటు సన్నకారు మహిళా రైతులు తయారు చేసే వెన్న తదితర డెయిరీ ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేయాలని సీపీఐ డిమాండు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో వర్షాలు, వరదలతో పంట నష్టం అధికంగా ఉన్నట్లు పేర్కొంది. గోధుమలు, బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని సీపీఐ వ్యతిరేకించింది. బఫర్‌నిల్వలు పుష్కలంగా ఉన్నప్పుడు ఎగుమతులను నిషేధించడం ఎందుకని ప్రశ్నించారు. నిషేధం కారణంగా మార్కెట్లలో పంటోత్పత్తుల ధరలు ప్రభావితం అయి రైతులు నష్టపోతున్నారని పేర్కొంది. రెండేళ్లపాటు సాగిన రైతాంగ పోరాటం ద్వారా తీవ్రస్థాయికి ఒత్తిడికి గురైన బీజేపీ ప్రభుత్వం వివాదాస్పద సాగు చట్టాలను రద్దు చేసుకున్నదిగానీ వాటిలో ఒకటైన రైతుల సాధికారత-రక్షణ చట్టాన్ని దొడ్డిదారిన తీసుకువస్తోందని, స్వచ్ఛంద రైతుల సమిష్టిసాగుకు అనుమతివ్వడాన్ని ఖండిస్తున్నట్లు తీర్మానం పేర్కొంది. ఎఫ్‌పీఓను అడ్డం పెట్టుకొని సన్నకారు రైతుల భూములను బడా కార్పొరేట్లకు, సూపర్ మార్కెట్ చెయిన్‌లకు కట్టబెట్టేందుకే ఒప్పంద సాగును తెరపైకి



తెస్తోందని సీపీఐ ఆందోళన వ్యక్తంచేసింది. ఎఫ్‌పీఓ చట్టంలోని నిబంధనల ముసుగులో సంపన్నులు, బడా కార్పొరేట్లు... ధనిక రైతులతో కలిసి కార్పొరేట్ సేద్యాన్ని సాగిస్తున్నట్లు వెల్లడించింది. అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు హామీనిచ్చే చట్టాన్ని తేవడంలోనూ ప్రభుత్వం తీవ్రంగా జాప్యం చేస్తోందని విమర్శించింది. తక్షణమే ఎంఎస్‌పీ చట్టాన్ని తేవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండు చేసింది.

ఆకట్టుకున్న 'మనుషులంతా ఒక్కటే'

(విశాలాంధ్ర బ్యూరో - గురుదాస్ దాస్‌గుప్తా నగర్): ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి సౌజన్యంతో సమాజ పరిణామ క్రమంలో కులాలు, మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేనని చాటి చెప్పే నాటిక సీపీఐ జాతీయ మహాసభల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహాసభల వేదికైన గురుదాస్ దాస్ గుప్తా నగర్‌లో సోమవారం భోజన విరామం తర్వాత దీనిని ప్రదర్శించారు. ఒక రాయిని ఎలా మలుచుకుంటే అది అలా మారుతుందని; ఆది మానవుడు ఒక రాయిని పూజిస్తే, కాలక్రమేణ వేర్వేరు మతాలవారు దానిని తమకు నచ్చిన దైవంగా భావించడంతో కులాలు, మతాలు పుట్టకొచ్చాయని, రాయి ఒక్కటే అయినా రూపం మారి బేధాలు వచ్చాయని, దాని కోసం కొట్లాటలు మొదలై మతోన్మాదానికి దారితీసిందంటూ కళాకారులిచ్చిన ప్రదర్శన అందరినీ ప్రభావితం చేసింది. లౌకికతత్వం ఇమిడి ఉన్న ఈ నాటికను లంక దుర్గారావు, నజీర్, కేవీ భాస్కరరావు, రాము, చిన్నప్ప, సూరిబాబు ప్రదర్శించారు. అడవి తల్లికి దండాలంటూ మొదలైన మనుషులం దరికీ ఎర్రజెండే అండ అంటూ నాటిక ముగిసింది.

సీపీఐది పోరాట చరిత్ర
సీపీఐ మధ్యప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి అరవింద్



(గురుదాస్ దాస్ గుప్తా నగర్, విజయవాడ)

మధ్యప్రదేశ్‌లో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐకి ఉందని, బొగ్గు కార్మికులు, జౌళి కార్మికుల పోరాటం అత్యధికంగా జరిగిందని ఆ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి అరవింద్ శ్రీవాత్సవ్ అన్నారు. సీపీఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా గురుదాస్ దాస్‌గుప్తా ప్రాంగణంలో విశాలాంధ్ర ప్రతినిధి పి.రామకృష్ణకి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఢిల్లీలో రైతులు చేపట్టిన ఉద్యమానికి మధ్యప్రదేశ్ రైతులే అత్యధికంగా నాయకత్వం వహించారన్నారు. గతంలో మధ్యప్రదేశ్‌లో సీపీఐకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉండేవారని, ప్రస్తుతం ఎమ్మెల్యేలు లేకపోయినప్పటికీ మూడు జడ్‌పీటీసీ, 20 ఎంపీటీసీ, 40 సర్పంచులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పక్షాలు బీజేపీ, కాంగ్రెస్ తరువాత సీపీఐ మూడో అదిపెద్ద రాజకీయ పార్టీగా ఉందన్నారు. ఇటీవల బీఎస్పీ కూడా రాష్ట్రంలో పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ ఒంటరిగా పోటీ చేస్తుందని తెలిపారు. 20 అసెంబ్లీ స్థానాలకు, మూడు పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తామన్నారు. రాష్ట్రంలో భూసేకరణ ఎంతోమందిని నిర్వాసితులను చేసిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తికావడం లేదని, నిరుద్యోగం, పరిశ్రమల స్థాపన లేకపోవడంతో కరువు ఛాయలు అలుముకున్నాయన్నారు. వర్షం పైనే ఆధారపడి రైతులు వ్యవసాయం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజలు ఉద్యమానికి సన్నద్ధమవుతున్నారన్నారు.

మతోన్మాదంపై యువత ఉద్యమించాలి
ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లాఖాద్రీ

(గురుదాస్ దాస్ గుప్తా నగర్, విజయవాడ)

బీజేపీ ప్రభుత్వం యువతలో మతోన్మాదం నింపుతోందని, వారిని మత్తుకు బానిసలు చేస్తోందని తెలంగాణ ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లాఖాద్రీ అన్నారు. సీపీఐ జాతీయ మహాసభలకు హాజరైన ఆయన గురుదాస్ దాస్‌గుప్తా నగర్ ఆవరణలో ఆదివారం విశాలాంధ్ర ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్‌తో ముచ్చటించారు. తెలంగాణలో యువతను అనేక ఉద్యమాలలో భాగస్వామ్యం చేస్తున్నామని, యువజన సమాఖ్య బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలను ముఖ్యంగా యువతను మూఢనమ్మకాలకు దూరంగా ఉంచేందుకు, వారిని చైతన్యవంతులు చేసేందుకు అనేక సెమినార్‌లు పెట్టామన్నారు. స్వాతంత్రోద్యమంలో యువత పాత్ర గురించి, భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లాంటి వారి చరిత్ర యువతకు తెలియ చేస్తున్నామన్నారు. యువతను సంఘటితం చేసి మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాల వైపు మళ్లించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. బీజేపీ ఆగడాలను అడ్డుకునేందుకు, యువత, ప్రజలపై వారి మతోన్మాద పంజాను తిప్పికొట్టేందుకు ప్రగతిశీల శక్తులుగా ప్రయత్నిస్తున్నామన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న యూపీలో మైనారిటీలు, ఆదివాసీ మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, వాటినన్నింటిని ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోదీ ఎనిమిదేళ్ళు అయినా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. ఈ విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎల్ఐసీ, రైల్వే, బీఎస్ఎన్ఎల్, ఆర్మీ, బ్యాంకింగ్ లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తుందన్నారు. తెలంగాణలో ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులను ఏకం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మోదీ విధానాల వలన పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. స్వాతంత్రోద్యమం గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదన్నారు. బీజేపీ కేవలం పెట్టుబడి దారులను కాపాడేందుకే పనిచేస్తోందని వారికి దేశభక్తి లేదని అన్నారు. దేశంలో ఐక్యత కోసం, ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు అఖిలభారత యువజన సమాఖ్య ప్రయత్నం చేస్తోందన్నారు. భారతదేశంలో సుమారు 40 కోట్ల మంది నిరుద్యోగులు ఉన్నారని, కోవిడ్ తరవాత ఆ సంఖ్య మరింత పెరిగిందన్నారు. దీన్ని పక్కదారి పట్టించడానికి బీజేపీ ప్రభుత్వం యువతను మత్తుపదార్థాలకు అలవాటు చేస్తోందన్నారు.

పుదుచ్చేరిపై ఆర్ఎస్ఎస్ భావజాలం రుద్దే యత్నం
సీపీఐ పుదుచ్చేరి కార్యదర్శి సలీం

సీపీఐ 24వ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరైన పుదుచ్చేరి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.ఎం.సలీంతో విశాలాంధ్ర ప్రతినిధి ప్రసాద్ ఇంటర్వ్యూ.

పశ్న: పుదుచ్చేరిపై బీజేపీ ప్రభుత్వం ప్రభావం ఉందా?

జవాబు: పుదుచ్చేరిలో ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ బీజేపీ సహకారంతో ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ బీజేపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రంగస్వామిని తమ గుప్పిట్లో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వ పెద్దలు లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్‌కు పుదుచ్చేరి ఇన్చార్జి లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు అప్పగించడంతో ఆమె బీజేపీ నాయకురాలుగా వ్యవహరిస్తూ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని పుదుచ్చేరిపై రుద్దుతున్నారు.

ప్రశ్న: పుదుచ్చేరిలో బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న పార్టీలు ఉన్నాయా?

జవాబు: కాంగ్రెస్ పార్టీ, డీఎంకే పార్టీ, తమిళం పార్టీ ఆఫ్ ఇండియా, ఇతర సెక్యులర్ పార్టీలు పుదుచ్చేరిలో బీజేపీకి వ్యతిరేకంగా పని చేస్తున్నాయి.

ప్రశ్న: పుదుచ్చేరిలో బీజేపీకి వ్యతిరేకంగా సీపీఐ పోషిస్తున్న పాత్ర ఏమిటి?

జవాబు: పుదుచ్చేరిలో బీజేపీకి వ్యతిరేకంగా సీపీఐ ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే కాకుండా పలు సమస్యలను ఎత్తి చూపుతూ తమదైన శైలిలో అనేక సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తోంది.

ప్రశ్న: పుదుచ్చేరిలో ముఖ్యమైన సమస్యలు ఏమిటి?

జవాబు: పుదుచ్చేరిలో ముఖ్యమైన సమస్య ఎలక్ట్రిసిటీ ప్రైవేటీకరణ. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విద్యుత్ రంగం కార్పొరేషన్ / బోర్డు కింద పనిచేస్తుంది. కానీ పుదుచ్చేరిలో ఎలక్ట్రిసిటీ ప్రభుత్వరంగ సంస్థ. అయితే బీజేపీ ప్రభుత్వం ఎలక్ట్రిసిటీపై అసెంబ్లీలో కూడా చర్చించకుండా ప్రైవేటుపరం చేసే ప్రయత్నం చేస్తోంది. దీనిని అడ్డుకునేందుకు సీపీఐ ప్రయత్నం చేస్తోంది.

తమిళనాడులో బీజేపీ ఆటలు సాగవు
సీపీఐ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి మహేంద్రన్

గురుదాస్ దాస్ గుప్తా నగర్ (విజయవాడ): సీపీఐ 24వ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరైన తమిళనాడు పార్టీ కార్యదర్శి సి.మహేంద్రన్‌ను కల్సిన విశాలాంధ్ర ప్రతినిధి ప్రసాద్‌తో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.



ప్రశ్న: తమిళనాడు రాజకీయాలలో సీపీఐ పోషిస్తున్న పాత్ర ఏమిటి?

జవాబు: తమిళనాడు రాజకీయాల్లో సీపీఐ చాలా కీలకమైనది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతో పాటు డీఎంకే పార్టీతో కలిసి బీజేపీ విధానాలను ఎండగట్టడంలో కీలక భూమిక సీపీఐదే. తమిళనాట రాజకీయాల మార్పులలో సీపీఐకి స్పష్టమైన దృక్కోణం ఉంది.

ప్రశ్న: తమిళనాడు రాష్ట్రంపై బీజేపీ ప్రభావం ఎలా ఉంది?

జవాబు: తమిళనాడు రాష్ట్రంపై బీజేపీ ప్రభావం నామమాత్రమే. తమిళనాడు రాష్ట్రానికి దేశంలోనే ప్రత్యేక స్థానం ఉంది. తమిళనాడు సంస్కృతి, సంప్రదాయాలు హిందుత్వానికి వ్యతిరేకం, తమిళ ప్రజల భావజాలం ముందు బీజేపీ విధానాలు చెల్లుబాటు కావు.

ప్రశ్న : తమిళనాట బీజేపీకి వ్యతిరేకంగా సీపీఐ పోషిస్తున్న పాత్ర ఏమిటి?

జవాబు: సీపీఐ తమిళనాట అన్ని రాజకీయ పార్టీలను ముఖ్యంగా పెరియార్, దళిత మూమెంట్, కమ్యూనిస్టులందరిని కలుపుకుని ఫ్రంటుగా ఏర్పడి బీజేపీ విధానాలను ఎండగడుతోంది. దేశంలో హిందుత్వానికి స్థానం లేకుండా చేస్తున్న ఏకైక, బలమైన రాష్ట్రం తమిళనాడు మాత్రమే. తమిళనాడు రాష్ట్రంలోని రాజకీయాలలో సీపీఐ అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ డీఎంకే పార్టీతో కలిసి బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తోంది.

ప్రశ్న : తమిళనాట కార్పొరేట్ వ్యవస్థపై మీ అభిప్రాయం?

జవాబు: దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కార్పొరేట్ వ్యవస్థ ప్రభావం బాగానే ఉన్నప్పటికీ తమిళనాడులో కార్పొరేట్ వ్యవస్థ ప్రభావం అంతంత మాత్రమే. సీపీఐ కార్పొరేట్ వ్యవస్థను వ్యతిరేకిస్తూ ఒక ప్రత్యేకమైన విధానంతో ముందుకు పోతోంది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా కార్పొరేటర్ వ్యవస్థకు వ్యతిరేకం కాబట్టి బీజేపీ ఆటలు సాగడం లేదు.

ప్రశ్న: దేశ రక్షణకు సీపీఐ తీసుకుంటున్న చర్యలు ఏంటి?

జవాబు: దేశంలోని రాజ్యాంగబద్ధ సంస్థలన్నింటిని ఒక క్రమపద్ధతిలో ధ్వంసం చేస్తోంది. బీజేపీ ప్రభుత్వం నుంచి దేశ రక్షణకు సీపీఐ చాలా కృషి చేస్తోంది. బీజేపీ అవలంభిస్తున్న విధ్వంసకర నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఆ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రయత్నం చేస్తున్నాం. దేశ రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం, తద్వారా ప్రజల రక్షణకు బాటలు వేస్తాం.

బీహార్‌లో బీజేపీని ఓడిస్తాం
సీపీఐ నేత బిశ్వజిత్ కుమార్

(గురుదాస్ దాస్ గుప్తా నగర్, విజయవాడ)

బీహార్ రాజకీయ చరిత్రలో సీపీఐ ఎనలేని పోరాటాలు చేసిందని, 1939 నుంచి స్వాతంత్ర్య ఉద్యమాలతో పాటు ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర సీపీఐదేనని పార్టీ బీహార్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విశ్వజిత్ కుమార్ చెప్పారు. బీహార్‌లో బీజేపీని ఓడించి తీరతామని ఆయన స్పష్టంచేశారు. భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వేలాదిమంది కార్యకర్తలు బలయ్యారన్నారు. విజయవాడలో జరుగుతున్న సీపీఐ 24వ జాతీయ మహాసభల్లో పాల్గొనేందుకు వచ్చిన విశ్వకుమార్ ఆదివారం విశాలాంధ్ర ప్రతినిధి పి.రామకృష్ణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. బీహార్‌లో భూ పోరాటాలతో పాటు సామాజిక న్యాయం, కనీస వేతనాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాం. తాజాగా కాంగ్రెస్, జేడీయూ, ఆర్జేడీ, లెఫ్ట్, హెచ్ఏఎం పార్టీలు కూటమిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ బీజేపీ నుంచి బయటకు వచ్చాక బీహార్‌లో లౌకికవాద పార్టీలన్నీ ఏకమయ్యాయి. బీహార్‌లో సీపీఐకి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్నారు. విలేజ్ ప్రధాన్లు 200 మంది(గ్రామ సర్పంచులు)ని సీపీఐ గెలుచుకుంది. జిల్లా పరిషత్ సభ్యులు 40 మంది ఉన్నారు. గతంలో సీపీఐ తరపున 36 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలను గెలిపించిన చరిత్ర బీహార్ ప్రజలకు ఉంది. రాష్ట్రంలో అనేకసార్లు సీపీఐ ప్రతిపక్షపాత్ర పోషించింది. మతతత్వ అజెండాతో బీజేపీ బీహార్‌లో ప్రవేశించి అలజడి సృష్టించేందుకు ప్రయత్నం చేస్తోందని తెలిపారు. బీహార్‌లో నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోంది. వలసలు అత్యధికం. అనేక రాష్ట్రాలకు, ఇతర దేశాలకు బీహార్ యువకులు వలసలు పోతున్నారు. ఇందుకు కారణం పాలకులు బీహార్‌లో పరిశ్రమలు స్థాపించకపోవడం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచకపోవడమే. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు ఇంకా కొరతగానే ఉన్నాయి. బుద్ధగయలో బీజేపీ ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేస్తోంది. బీహార్‌లో బీజేపీకి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పక్షాలు ఏకమై ఉద్యమిస్తున్నాయని విశ్వజిత్ కుమార్ చెప్పారు.

పంజాబ్ రైతుల పోరాటం స్ఫూర్తిదాయకం
సీపీఐ పంజాబ్ నేత హరదేవ్‌సింగ్ హర్షి

(గురుదాస్ దాస్ గుప్తా నగర్, విజయవాడ)

పంజాబ్ కమ్యూనిస్టు పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని సీపీఐ పంజాబ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి హరదేవ్‌సింగ్ హర్షి చెప్పారు. గదర్ పార్టీ మొదలుకొని జలియన్ వాలాబాగ్ నెత్తుటి చరిత్ర దేశంలో ఎంతోమంది పోరాట యోధుల్ని తయారు చేసిందని గుర్తుచేశారు. విజయవాడలో జరుగుతున్న సీపీఐ 24వ జతీయ మహాసభల్లో పాల్గొనేందుకు వచ్చిన హరదేవ్‌సింగ్ హర్షి ఆదివారం విశాలాంధ్ర ప్రతినిధి పి.రామకృష్ణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పంజాబ్‌లో అనేకమంది ఉద్యమకారులు ఈ పోరాటాలతో స్ఫూర్తి పొంది సీపీఐలో చేరారని, అనేకమంది విప్లవకారులను పంజాబ్ అందించిందని హరదేవ్‌సింగ్ హర్షి అన్నారు. పంజాబ్‌లో రైతులు కనీస మద్దతు ధర కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి 16 లక్షల ఎకరాలు భూ పంపిణీ చేసిన ఘనత సీపీఐదేనని తెలిపారు. 1972 నుంచి 10 మంది ఎమ్మెల్యేలు, రెండు ఎంపీ స్థానాలు గెలుచుకున్న చరిత్ర సీపీఐకి ఉందన్నారు. పంజాబ్‌లో రాజకీయ మార్పులు చోటుచేసుకున్నాయని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆప్ గెలిచి ముఖ్యమంత్రి పీఠం దక్కించుకుందన్నారు. పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్, బీజేపీ, అకాలీదళ్ తర్వాత లెఫ్ట్ పార్టీలదే ఆధిపత్యమన్నారు. పంజాబ్‌లో మతోన్మాదం, టెర్రరిజం పెచ్చుమీరాయన్నారు. రైతుచట్టాలకు వ్యతిరేకంగా ఏఐకేఎంఎస్ పెద్దఎత్తున ఉద్యమం చేపట్టిందన్నారు. పంజాబ్‌లో కొన్ని ముఖ్యమైన పారిశ్రామికోత్పత్తులు, విజ్ఞాన శాస్త్రీయ పరికరాలు, విద్యుత్‌పరికరాలు, యంత్రభాగాలు, వస్త్రాలు, కుట్టు మిషన్లు, క్రీడావస్తువులు, ఎరువులు, సైకిళ్లు, మోటారు సైకిళ్లు, ఉన్ని దుస్తులు, చక్కెర, నూనెలు వంటివి తయారీ పరిశ్రమల్లో కార్మికులు కనీస వేతనాలు కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలో 20 వేలమంది పార్టీ సభ్యులు ఉన్నారని చెప్పారు.

బీజేపీతో ప్రజాస్వామ్యం ఖూనీ
సీపీఐ జమ్ముకశ్మీర్ రాష్ట్ర కార్యదర్శి మిశ్రబ్

(గురుదాస్ దాస్ గుప్తా నగర్, విజయవాడ)

జమ్ముకశ్మీర్‌లో సీపీఐ చారిత్రక పోరాటాలు నిర్వహించిందని, రైతు, నిరుద్యోగ ఉద్యమాలు లోయ ప్రజల్ని ఎంతగానో ప్రభావితం చేశాయని ఆ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి జీఎం మిశ్రబ్ చెప్పారు. జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత గవర్నర్ పాలనలో రాష్ట్రం అత్యవసర పరిస్థితిలోకి వెళ్లిందని ఆయన అన్నారు. విజయవాడలో జరుగుతున్న సీపీఐ 24వ జాతీయ మహాసభల్లో పాల్గొనేం దుకు వచ్చిన మిశ్రబ్ ఆదివారం విశాలాంధ్ర ప్రతినిధికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ 8 ఏళ్ల పాలనలో దాదాపు 1000 మంది యువ కార్యకర్తలను, నాయకులను హతమార్చిన నీచచరిత్ర మోదీ సర్కార్‌కే దక్కుతుంది. జమ్ముకశ్మీర్ నోరు విప్పడం ప్రమాదకరంగా మారింది. భావ ప్రకటనా స్వేచ్ఛను బీజేపీ సర్కార్ హరిస్తోంది. జమ్ముకశ్మీర్‌లో ప్రజా స్వామ్యమే లేదు. గవర్నర్ పాలనలో ఇష్టారాజ్యంగా నిర్బంధకాండ కొనసాగుతోంది. నిరుద్యోగ సమస్య జమ్ముకశ్మీర్‌ను పట్టిపీడిస్తోంది. కోటి 30 లక్షలు జనాభా ఉన్న జమ్ముకశ్మీర్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. విద్యుత్, రవాణా, నీరు, విద్య, వైద్యం, నిరుద్యోగ సమస్యలతో ప్రజలు నరకం చూస్తున్నా నోరు విప్పలేని దుస్థితి నెలకొంది. గడిచిన ఐదేళ్లలో తీవ్రవాదులు 18 మంది సీపీఐ నేతలు, కార్యకర్తలను చంపేశారు. ఇందులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రజ్బుతో పాటు రాష్ట్ర సమితి సభ్యులు గులాం రసూల్, హెచ్.ఎన్.వత్యు, డాక్టర్ అబ్దుల్ రషీద్ ఉన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్ముకశ్మీర్‌లో పరిస్థితులు ఏమాత్రం బాగోలేదు. ఆర్టికల్ 370ని అమలు చేసిన ప్పుడు కశ్మీర్ సొంత దేశంలో ఉండేది. పన్నుల భారం లేకుండా ప్రజలు స్వేచ్ఛగా బతికేవారు. ముఖ్యమంత్రిని, ఎమ్మెల్యేలను ప్రజలు ఎన్నుకునేవారు. గవర్నర్ పాలనతో ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖునీ చేస్తోంది. జీఎస్టీ అమలుతో లోయ ప్రజలు చితికిపోతున్నారు. బీజేపీ మినహా అన్ని రాజకీయ పార్టీలు మళ్లీ ఆర్టికల్ 370ని అమల్లో పెట్టాలని డిమాండ్ చేస్తున్నారని మిశ్రబ్ చెప్పారు.

మౌలానా హస్రత్ మొహానీ

"ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదం రూపకర్త



ముస్లిం, కమ్యూనిస్టు అయిన మౌలానా హస్రత్ మొహానీ జ్ఞాపకాలను పరిక్షించుకోవాలి. మొహానీ రూపకల్పన చేసిన 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదాన్ని భారత ఖండంలో స్పృశించని వారెవరైనా వున్నారా?

దర్వేసీ-ఒ-ఇంక్విలాబ్ మస్లాక్ హై మేరా
సూఫీ మూమిన్ హుం, ఇస్తిరాకీ ముస్లిం

(సూఫీ విశ్వాసకుడ్ని, కమ్యూనిస్టు ముస్లిం కూడా అయినందున తపస్సు, విప్లవం నా మతం అన్నారు మొహానీ.) భారత్, పాకిస్థాన్ రెండు దేశాల్లోని ప్రస్తుత రాజకీయ డిమాండ్లతో వారి భవిష్యత్ సన్నిహిత బంధనం భారత ఉపఖండంలో వున్న చారిత్రక దిగ్గజాల సమస్య. ఒకవేళ అలీఘడ్ ముస్లిం యూనివర్శిటీలో వున్న ఏడు దశాబ్ధాల నాటి మహ్మదాలీజిన్నా చిత్రం వారి అజెండాకు దోహదం చేసే దారి మళ్లింపు సమస్యను సృష్టించటం హిందూ హక్కుకు ఒక ఎలిబీ అయినట్లయితే, ప్రముఖ భారతీయ కమ్యూనిస్టు, స్వాతంత్ర్య సమర యోధుడు హస్రత్‌మొహానీపై ఈ వారారంభంలో పాకిస్థాన్ రచయిత, కాలమిస్టు రఫూఫ్ పరేఖ్ అనవసరపు వివాదానికి ఆజ్యంపోశాడు.

మొహానీ ఇస్లాంమతం, కమ్యూనిజంలో ఒక విచిత్రమైనవాడని, ఆయన మథురలో శ్రీకృష్ణ జయంతికి హాజరయ్యారని, "స్వీయ పరస్పర విరుద్ధ ప్రవర్తనతో" పలుమార్లు హజ్‌యాత్రలు చేశారని పాకిస్థాన్‌లో ఆంగ్ల పత్రిక డాన్"లో తన కాలంలో అభివర్ణించారు. మొహానీ కాంగ్రెస్ సభ్యత్వం, ఆరువాత ముస్లింలీగ్ సభ్యత్వం, అభ్యుదయ రచయితల సంఘంలో క్రియాశీల సభ్యత్వం గురించి ప్రస్తావిస్తూ, అయితే, కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘ, చారిత్రక సంబంధం విడిచిపెట్టారని కూడా పరేఖ్ పేర్కొన్నారు. నేడు మొహానీ 67వ వర్ధంతి లేదా కార్ల్‌మార్క్స్ ద్విశత జయంతి జరుపుకుంటున్న కారణంగా మాత్రమే కాకుండా రికార్డును నేరుగా సరిచేయడం అత్యంత ముఖ్యం.

మొహానీ సీపీఐ వ్యవస్థాపకులలో ఒకరు. ఆయన కాన్పూర్‌లోని మొదటి కార్యాలయాన్ని 1925లో ప్రారంభించి, అరుణ పతాకాన్ని ఎగురవేశారు. 1925 డిసెంబరు 25,26 తేదీల్లో కాన్పూర్‌లో సీపీఐ ప్రథమ మహాసభ జరిగినప్పుడు మొహానీ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు. ఆయన స్వాగతోపన్యాసంలోని కొన్ని భాగాలను ఈ దిగువ ఇస్తున్నాం.

ఈ ప్రసంగంలో స్వతంత్ర భారతదేశానికి సోవియట్ తరహా రాజ్యాంగం ప్రతిపాదనను సమర్పించారు.

కమ్యూనిస్టు ఉద్యమం రైతాంగం, కార్మికుల ఉద్యమం, భారతీయ ప్రజలు సాధారణంగా ఈ ఉద్యమ సూత్రాలు, లక్ష్యాలు, ఉద్దేశాలతో అంగీకరిస్తారు. అయితే, కొన్ని అపోహల కారణంగా కొద్ది మంది బలహీన హృదయులు, తేలికగా పిరికితనానికి గురయ్యేవ్యక్తులు 'కమ్యూనిజం' పదాన్ని చూసి భయపడ్డారు. కమ్యూనిజాన్ని వ్యతిరేకించే పెట్టుబడిదారులు, ఇతరులు అపోహలను ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేశారు. ఉదాహరణకు కమ్యూనిజం మనల్ని రక్తపాతం, తీవ్రవాదం దిశగా తీసుకువెళుతుందని కొంతమంది ఆలోచిస్తారు. వాస్తవం ఏమంటే అది సరైన భావనకాదు. కొంతమంది 'మీది ఏదైతే అదిమాది' అన్నది కమ్యూనిజం తీరుఅని తప్పుగా ఆరోపిస్తారు. వాస్తవం ఏమంటే కమ్యూనిస్టులంగా ఆస్తిని రెండు భాగాలుగా విభజిస్తాము. వాచీ, గొడుగు, ఉపకరణాలు, ఆహారం, దుస్తులు, వగైరా వంటి వ్యక్తిగత ఆస్తి ఒకటి. భూమి, ఫ్యాక్టరీ వగైరా వంటి ప్రైవేటు ఆస్తి రెండవది. కమ్యూనిస్టు సూత్రం ప్రైవేటు ఆస్తికి మాత్రమే వర్తిస్తుంది. వ్యక్తిగత ఆస్థికి మాత్రం కాదు. "మొదటగా నేను ఒక జాతీయవాదిని. 1925లో నేను ఈ భావనను ఒదులుకున్నాను. కమ్యూనిజం సూత్రాలను పుణికి పుచ్చుకున్నాను. ఇప్పుడు నేనొక కమ్యూనిస్టును" అని మొహానీ అంటూ ఉండేవాడు.

ఉర్దూ-ఏ-ముల్లా పత్రికలో "సోషలిజం ఏమి కోరుకుంటుంది" "రష్యా నూతన తరం అభివృద్ధి", "పండిట్ నెహ్రూ-సోషలిజం" "సోషలిజం అండ్ మౌలానా ఆజాద్" వంటి అనేక వ్యాసాలు సోషలిజానికి మద్దతుగా రాశారు. పాకిస్తాన్ కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన సయ్యద్ సిబ్తే హసన్ మొహానీని బలపరుస్తూ పరేఖ్‌కు గట్టి సమాధానమిచ్చారు.

-ఎస్‌కే.బాబు

జె.ఎస్.ఆర్. ఆంజనేయశాస్త్రి

జీవితం ఉద్యమాలకే అర్పితం

కృష్ణాజిల్లా, కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణంలోనూ, ఉద్యమంలో తమ జీవితాన్ని దేశం కోసం ముఖ్యంగా పేదప్రజల జీవితాలలో వెలుగులు నింపటానికి అహర్నిశలు, నిస్వార్థంగా అర్పించిన మహానీయులలో అమరజీవి కామ్రేడ్ జె.ఎస్.ఆర్ ఆంజనేయశాస్త్రి ఒకరు. 1938లో ఆయన గుంటూరు హిందూ కాలేజీలో చదువుతుండగా కాంగ్రెస్ సోషలిస్టులతో, కమ్యూనిస్టులతో పరిచయాలు ఏర్పడ్డాయి. గుంటూరు కాలేజీ విద్యార్థులకు అగ్రనాయకులు చంద్రరాజేశ్వరరావు నిర్వహించిన క్లాసులకు వెళ్లి మిలటరీడ్రిల్లు, కర్రసాము, కుస్తీ మొదలైనవి నేర్చుకున్నారు. మంతెన వారి పాలెం రాజకీయ పాఠశాలకు హాజరై పూర్తి కమ్యూనిస్టుగా మారిపోయారు.

కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగుండక తండ్రి బరువును కొంత తగ్గించాలనే తలంపుతో గతంలో కాంగ్రెస్ సభలో పరిచయమేర్పడిన మఖన్ లాల్‌జీ చతుర్వేది సహాయంతో ఖాండ్వాలోని ఒక ప్రెస్‌లో న్యూస్ ఎడిటర్‌గా రూ.45/- లకు ఉద్యోగంలో కొద్ది రోజులు పనిచేశారు.

తరువాత సొంతగ్రామమైన గన్నవరం తాలూకా ఉయ్యూరు ఫిర్కాలోని చినఓగిరాల వచ్చి మొదట యుజవన సంఘ నిర్మాణం గావించి, ప్రక్క గ్రామాలలోనూ ఆటల పోటీలు ద్వారా అనేకమంది యువకుల్ని చైతన్య పరుస్తూ సంఘనిర్మాణం గావించారు. అలాగే తన సొంత గ్రామమైన చిన ఓగిరాలలో 7గురితో తొలి కమ్యూనిస్టు కార్మికశాఖ ఏర్పాటు చేసి ఆయన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. 1942 లో నిషేధం తొలగిన అనంతరం కమ్యూనిస్టుపార్టీని విస్తరింపచేయటకు జిల్లా పార్టీ ఆదేశానుసారం టీచర్‌గా పనిచేస్తున్న శాస్త్రి గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం ఫిర్కాఆర్గనైజర్‌గా వెళ్లారు. అచ్చట వంతో చొరవతో గ్రామగ్రామాన పార్టీ కమీటీలను ఏర్పాటు చేశారు.

సనాతన వేదాధ్యయన బ్రహ్మణ సంపన్నుల కుటుంబంలో జన్మించిన కామ్రేడ్ శాస్త్రి నాటి దళితులు, పేదవర్గాల కష్టాలను చూచి చలించిపోయేవారు. అమాయకమైన పాలేర్లను సంవత్సర జీతం క్రింద తప్ప, తాలు ధాన్యం, మట్టితోనూ, పిచ్చికొలతలతో భూస్వాములు, ధనిక రైతులు మోసగించేవారు. దళిత బలహీనవర్గాల పాలేర్లను ఐక్యపరిచి న్యాయమైన జీతాలు కోసం, అలాగే వ్యవసాయ కూలీల వేతనాలు పెంపుకోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. సమ్మెలు కూడా అనేక ప్రాంతాలలో జరిపారు.

1942నుండి 1947 వరకు గన్నవరం తాలూకా గ్రామాలలో కమ్యూనిస్టు ఉద్యమం ఉరకలు, పరుగులు తీసింది. 1947లో గండిగుంటలో జరిగిన తాలూకా మహాసభలో తాలూకా కార్యదర్శిగా ఎన్నికై గన్నవరం మకాం మార్చారు. ఈ కాలంలోనే రాష్ట్ర మహాసభలు బుద్ధవరం గ్రామంలో నిర్వహించాలని రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఉద్దండులు, త్యాగధనులతో విరాజిల్లుతున్న, గన్నవరం పార్టీ కార్యదర్శిగా శాస్త్రి ప్రత్యక్ష కార్యాచరణతో దిగ్విజయంగా నిర్వహించారు.

కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేసిన అనంతరం గన్నవరంలో కాపురం పెట్టి 24మంది అమరుల నెత్తుటి ధారలతో తడిసిన ఆ ప్రాంతంలోని కమ్యూనిస్టు కుటుంబాలకు ధైర్యం చెబుతూ పార్టీని, పార్టీ శ్రామికులను మరల సమైఖ్యపరిచారు. 1957లో కృష్ణాజిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నిక అనంతరం జిల్లాలో పార్టీ నిర్మాణానికి తీవ్ర కృషి సాగించారు. హైదరాబాద్‌లో కూలిదండు మహాప్రదర్శన వ్యవసాయ కార్మికుల చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది. కామ్రేడ్ శాస్త్రి ఆనాటి నుండి చనిపోయే వరకు పూర్తికాలం శ్రమజీవుల హక్కుల పోరాట వేదిక వ్యవసాయకార్మిక సంఘం నిర్మాణంలోనే కొనసాగారు. కూలీ రేట్ల పోరాటాలు, సమ్మెలకు పిలుపు, భూమి పోరాటాలు, ఇండ్లస్థలాలు, పక్కాగృహాల నిర్మాణాలకు ఆయన వేసిన బాటలే.

కొండా వీరాస్వామి.

ఆదర్శ మహిళ మాణిక్యాంబ

భర్తకు తగిన భార్యగా ఉద్యమాలలో తనవంతుపాత్ర నిర్వహించిన ధీరనారి రాజకీయ పాఠశాలల్లో పాల్గొని, ఉత్తేజితురాలై కమ్యూనిస్టు ఉద్యమంలో భాగస్వామి అయి అరెస్టులు, జైలుశిక్షలను సైతం లెక్క చేయకుండా ఉద్యమించిన మహిళామణి ఆమే.. కంభంపాటి మాణిక్యాంబ.

ఆమె తూర్పుగోదావరి జిల్లా అమలాపురం తాలూకా తొండవరం గ్రామంలో 1913లో జన్మించారు. ఆ జిల్లాకే చెందిన తొండవరం గ్రామస్తులు కంభంపాటి సత్యనారాయణ (సీనియర్)తో 1926 మేలో వివాహం జరిగింది. అప్పటికి ఆమె వయస్సు 13 సంవత్సరాలు. సీనియర్ వయస్సు 18 సంవత్సరాలు. సత్యనారాయణ తండ్రి సోమనాథం తుని ఎస్టేట్‌లో దివానుగా ఉండేవారు. మద్రాసు లయోలా కాలేజీలో ఎం.ఎ. చదువుతున్న సత్యనారాయణ అదే కాలేజీలో ఇంటర్ చదువుతున్న పుచ్చలపల్లి సుందరయ్యతో కలసి పశ్చిమగోదావరి జిల్లా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఈ విషయం తెలిసి తండ్రి నర్సాపురం తాలూకా తూర్పుతాళ్ళు సత్యాగ్రహ శిబిరంలో ఉన్న సీనియర్ వద్దకు వెళ్ళి మీ తల్లి నీకోసం ఏడుస్తున్నదని చెప్పి తుని తీసుకు వెళ్ళారు. అయితే సీనియర్ రాత్రికి రాత్రే చెప్పకుండా తిరిగి నర్సాపురం వెళ్ళిపోయారు. ఈ సమయంలో "రణదుందుభి", "వీరభారతి" అనే రహస్య పత్రికలను నడిపారు. అప్పుడే తొలిసారి అరెస్టయి జైలులో ఉన్నారు. మాణిక్యాంబకు రాజకీయంగా అభివృద్ధి చేయడానికి గ్రంథపఠనం అలవాటు చేశారు. గృహలక్ష్మి, అబలాసచ్చరిత్రమాల (బండారు అచ్చమాంబ-కొమర్రాజు లక్ష్మణరావు సోదరి రచించిన గ్రంథం) వంటి పుస్తకాలు చదివించారు. ఉత్తరాల ద్వారా స్వాతంత్ర్య పోరాటం గురించి తెలియజేసేవారు. 1931లో గాంధీ ఇర్విన్ ఒడంబడిక తరువాత సీనియర్ జైలునుండి విడుదలై కరాచీ కాంగ్రెస్ మహాసభకు వెళ్ళారు. తిరిగి వచ్చి పాలకొల్లులో కాపురం పెట్టారు.

ఆ సమయంలోనే దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి మీరట్ కుట్రకేసు నిందితులలో ఒకరు అయిన అమీర్ హైదర్ ఖాన్ అరెస్టును తప్పించుకుని రహస్యంగా మద్రాసు వచ్చారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న కాంగ్రెస్ యువకులతో సంబంధాలు పెట్టుకుంటూ, సీనియర్ గురించి సుందరయ్య గురించి వాకబు చేసి కబురంపారు. సీనియర్ మద్రాసులోని చింతాద్రి పేటలో ఒక ట్రామ్ వే వర్కరు ఇంట్లో కాపురం పెట్టారు. హైదర్ ఖాన్ రష్యాలో జరిగిన విప్లవం గురించి, స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో కష్టాలు పడాలని చెప్పేవారు. మన దేశంలోని వివిధ కులాల ఆహారపు అలవాట్లు గురించి చెప్పి, సర్దుకుపోవాలని నచ్చచెప్పేవారు. హైదర్ ఖాన్ మాణిక్యాంబకు విషయాలన్నీ సీనియర్ తెలుగులో అనువదించి చెప్పేవారు.

స్వాతంత్ర్య సమరంలో క్రియాశీల పాత్ర:

ఈ సమయంలోనే (1932 జూన్ లో) భీమవరంలో జిల్లా రాజకీయ మహాసభ జరిగింది. కాంగ్రెస్ సభలు జరుపరాదని బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. నిషేధాజ్ఞలను ధిక్కరించి సభ జరపాలి. ముందుగానే సభ గురించి ప్రభుత్వానికి నోటీసు ఇవ్వాలి. ఆ విధంగానే జిల్లా కలెక్టర్‌కు నోటీసు ఇచ్చారు. పోలీసులు అదనపు బలగాలను సమీకరించి భీమవరం నలువైపులా కాపలాలు పెట్టారు. సత్యాగ్రహులు రెండు రోజులు ముందుగానే అడ్డదారులంట భీమవరం పరిసరాలలో చేరి తెల్లవారేసరికి భీమవరం చేరారు. కొత్తగా కట్టిన డిప్యూటీ కలెక్టర్ ఆఫీసుకు చేరారు. కాళీపట్నం కొండయ్య బ్రిటిష్ యూనియన్ జాక్ జెండా లాగివేసి దానిస్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. అంతకుముందే అచ్చు వేసుకుని ఉంచిన పసల కృష్ణ మూర్తి అధ్యక్షోపన్యాసం కాగితాలు వెదజల్లి, సుమారు 150 మంది ఊరేగింపుగా బయలుదేరారు. తాలూకా ఆఫీసు వద్ద అరెస్టయిన వారిలో మాణిక్యాంబ, ఉద్దరాజు రామం, గుజ్జు నాగరత్నం, తదితరులు ఉన్నారు.

అంతకుముందే ఏలూరులో విదేశీ బట్టల దుకాణాల వద్ద పికెటింగ్ జరిగినపుడు మాణిక్యాంబని అరెస్టు చేసి ఏలూరు సబ్ జైలులో ఉంచారు. సీనియర్ రహస్యంగా పనిచేస్తూ కాళీపట్నం కొండయ్య, ఉద్దరాజు రామంతో కలసి వీరభారతి అనే రహస్య పత్రికను తీసుకుని వస్తుండేవారు. మాణిక్యాంబ తెనాలి రాజకీయ మహాసభకు అధ్యక్షత వహించారు. నిషేధాజ్ఞలను ధిక్కరించి సభ జరిపినందుకు మాణిక్యాంబను అరెస్టు చేశారు. తెనాలి సబ్ జైలులో ఉంచి మెజిస్ట్రేట్ కోర్టులో విచారించి 6 నెలలు శిక్ష వేసి రాయవెల్లూరు సెంట్రల్ జైలుకు పంపారు. సీనియర్‌ని తుని సమీపంలోని అల్లిపూడిలో ఇంటర్న్ చేశారు. ఇంటర్న్ చేశారు కనుక ఎలవెన్సుకోసం పిటీషన్ పెట్టాం. ఎలవెన్సు ఇవ్వకుండా ఎగగొట్టడానికి సీనియర్‌ని తునిలో తండ్రి ఇంటివద్ద ఉండమని చెప్పి, తుని బదిలీ చేశారు. తునిలో ఉండగానే సీనియర్‌ని డిటెయిన్ చేసి రాయ వెల్లూరు జైలుకు పంపారు. 1939-42 నిర్బంధ కాలంలోను, ఆ తరువాత 1948-52 నిర్బంధ కాలంలోను తుని, రాజమండ్రి, నిడదవోలులలో తలదాచుకుంటూ, కుట్టుమిషన్ నేర్చుకొని మాణిక్యాంబ జీవనం సాగించారు.



రైతులకు మెరుగైన బీమాకు ఆద్యుడు


చతురానన్ మిశ్రా

స్వాతంత్ర్య సమరయోధులు, సీపీఐ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి చతురానన్ మిశ్రా (1925ఏప్రిల్7-2011 జులై2) పార్టీ తృతీయ తరం నాయకులలో ప్రముఖులు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర వహించారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న మిశ్రా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. కార్మిక నాయకుడిగా ఆయన బీహార్‌లో అనేక ప్రజాపోరాటాలు నిర్వహించారు. మార్క్సిస్టు మేధావి అయిన చతురానన్ మిశ్రా అనేక సమస్యలపై అధ్యయనం చేసి వ్యాసాలు, పుస్తకాలు రాశారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో మెరుగైన పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర లభించేందుకు కృషి చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయాక కమిటీలో రైతు నాయకులను నియ మించారు. నిరంతరం శ్రమ జీవుల కోసం జీవితాన్ని అంకితం చేశారు.

1925, ఏప్రిల్ 7న బీహార్‌లోని మధుబని జిల్లా నిహార్ గ్రామంలో జన్మించిన చతురానన్ మిశ్రా కమ్యూనిస్టు అగ్రనాయకులు భోగేంద్ర ఝా ప్రభావంతో కమ్యూనిస్టుగా మారారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. కొంత కాలంలో నేపాల్‌లో ప్రవాస జీవితం గడిపారు. భారత్‌కు తిరిగి వచ్చిన తరువాత దర్భాంగ జైలు జీవితంగడిపారు. చతురానన్ మిశ్రా విద్యార్థిగా వుండగానే బీహార్‌లోని మధుబనిలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని రెండు సార్లు అరెస్టయ్యారు. 1940 దశకం ప్రారంభంలో ఆయన భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. స్వాతంత్ర్యం అనంతరం బీహార్‌లో ట్రేడ్ యూనియన్ కమ్యూనిస్టు ఉద్యమంలో ఆయన ఒక అగ్రనాయకుడిగా ఎదిగారు. ఆయన రెండు పర్యాయాలు బీహార్ అసెంబ్లీలో సీపీఐ పక్ష నాయకుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. ఆయన ఒక పర్యాయం రాజ్యసభ సభ్యుడిగా వున్న అనంతరం 1996లో మధుబని నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన 1970వ దశకంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నికై ఆ తరువాత జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగారు. ఆయన మాజీ ప్రధానులు హెచ్‌డీ దేవెగౌడ, ఐకే గుజ్రాల్ నాయకత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల్లో కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన వ్యవసాయ శాఖామంత్రిగా రైతులకు భీమా పథకాన్ని, ఇతర అనేక సంక్షేమ చర్యలను ప్రవేశపెట్టటంలో ప్రధాన బాధ్యత వహించారు.

1962లో జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో గిరిధి నియోజకవర్గం నుండి పోటీ చేశారు. 6, 379 ఓట్లను పొంది ద్వితీయస్థానంలో నిలిచారు. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సభ్యునిగా ఎన్నిక య్యారు. అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) బీహార్ రాష్ట్ర సమితి అధ్యక్షునిగా కూడా చతురానన్ మిశ్రా పనిచేశారు. 1969-1980 మధ్య కాలంలో గిరిధి నియోజకవర్గం నుంచి బీహార్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. పదేళ్లపాటు బీహార్ అసెంబ్లీలో సీపీఐ పక్ష నాయకునిగా పనిచేశారు. ఆ కాలంలో ఆయనను 'బీహార్‌లో సీపీఐకి వెన్నెముక'గా పరిగణించారు. మిశ్రా స్వస్థలమైన మధుబనిని 'బీహార్ లెనిన్ గ్రాడ్'గా పిలిచేవారు. ప్రపంచ మైనర్సు అసోసియేషన్ అధ్యక్షునిగా మూడు సంవత్సరాలపాటు పనిచేశారు. 1977 లోకసభ ఎన్నికలలో హజారిబాఘ్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. 1980వ దశకంలో మిశ్రా ఏఐటియుసి అధ్యక్షునిగా పనిచేశారు. 1984లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1989లో పార్టీ జాతీయ కార్యదర్శివర్గానికి ఎన్నికయ్యారు. 1990లో రాజ్యసభకు తిరిగి ఎన్నికయ్యారు.

-మోదుమూడి మురళీకృష్ణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref/B1/109/2022 **ఫారం–VI (ఎ)** Dt : 07-10-2022

(2013వ భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్ట పరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలోని సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియామావళి 2014లో రూల్ (19) సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం, చింతూరు గ్రామము నందలి కట్టడములు మరియు చెట్లు ప్రజాహిత కార్యములకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనట్లు ప్రత్యేక కలెక్టరు (భూ. సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా వారు భావించినందున 2013 భూసేకరణ, పునరావాస, పునరుపాధికల్పన చట్టము-2013 నందలి 11వ విభాగపు 1వ విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణం ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం.జె-12011/74/2005-1ఎ1, తేది : 25-10-2005 ప్రకారం జారీ చేయబడినది.

ఈ ప్రాజెక్టు వలన పైన పేర్కొన్న గ్రామము నందు ఇండ్లు ముంపునకు గురి అగుట వలన సుమారు 1445 కుటుంబాలు నిర్వాసితులగుదురు.

చట్టంలోని విభాగము 43(1) క్రింద ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ధవళేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస, పునరుపాధికల్పన కల్పించు నిమిత్తం కార్యానిర్వాహకునిగా నియమించుచూ ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.42, రెవిన్యూ (భూసేకరణ) డిపార్టుమెంట్ తేది : 10-05-2020 నందు ప్రకటించబడినది.

ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ. సే) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్, చింతూరు వారి సిబ్బందికి పనివారికి ఇందుమూలంగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4)ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ. సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్, చింతూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిలోని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్ (భూ. సే.), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ. సే.), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్, చింతూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

మండలము : చింతూరు గ్రామం : చింతూరు

క్ర. సంఖ్య	సర్వే నెం.	వర్గీకరణ	ఇంటి నెం.	ప్లాట్ నెం.	ఇంటి యజమాని పేరు తండ్రి/భర్త	సరిహద్దులు తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	ఇండ్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	83	జిరాయితీ మెట్ట	..	1	బెజవాడ నాగేంద్రకుమార్ తండ్రి మన్మధహరి	ప్లాట్ 2	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల షాపులు-2 (ఇటుకుల గోడ), (మోటారు సైకిల్ మెకానిక్ షాపులు)
2	83	జిరాయితీ మెట్ట	...	2	కాళ్ళ అప్పలరాజు తం. త్రిమూర్తులు	ప్లాట్ 3	ప్లాట్ 1	దారి	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల షాపులు-2 (ఇటుకుల గోడ), 1. సాయి ఆటో మొబైల్ 2. సాయి పిట్టింగ్ వర్క్స్
3	83	జిరాయితీ మెట్ట	...	3	షేక్ జానీ తండ్రి బాషా	ప్లాట్ 4	ప్లాట్ 2	దారి	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల షాపులు-2 (ఇటుకుల గోడ), 1. షెక్‌జైన్ టైలర్స్ 2. చికెన్ సెంటర్
4	83	జిరాయితీ మెట్ట	...	4	చింతలపూడి వీరవెంకట సత్యనారాయణ తం. నాగరాజు	ప్లాట్ 5	ప్లాట్ 3	దారి	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల షాపులు-1 (ఇటుకులగోడ) మెకానిక్ షాపు
5	83	జిరాయితీ మెట్ట	....	5	చింతలపూడి హరీష్ కుమార్ తం. వీరవెంకట సత్యనారాయణ	ప్లాట్ 6	ప్లాట్ 4	దారి	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల షాపులు-1 (ఇటుకల గోడ) బైక్ మెకానిక్ షాపు
6	83	జిరాయితీ మెట్ట	....		జారి బొజ్జమ్మ భర్త వీరయ్య (సాయి గణపతి ఫెర్టిలైజర్స్)					
7	83	జిరాయితీ మెట్ట	....	6	వసమోజు వెంకటేశ్వర్లు తండ్రి సూర్యనారాయణ (టైలరింగ్ షాపు)	ప్లాట్ 7	5	దారి	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల షాపులు-4 షాపింగ్ కాంప్లెక్స్
8	83	జిరాయితీ మెట్ట	....		కారంపూడి కాంతారావు తండ్రి రావు (ఫర్నిచర్ షాపు)					
9	83	జిరాయితీ మెట్ట	....		కొడెదాసు శ్రీనివాసరావు తండ్రి నర్సింహమూర్తి (న్యూడిజైనర్సు టైలర్)					
10	83	జిరాయితీ మెట్ట	....	7	ఎస్.కె.ఈశ్వర్ తండ్రి ఖాసిమాయిన్	ఖాళీ స్థలం	ప్లాట్ 6	దారి	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల షాపులు-1 (ఇటుకుల గోడ), నవదుర్గ ఫైనాన్స్ కార్పొరేషన్
11	83	జిరాయితీ మెట్ట	2-1	8	చిడిగిరి సురేష్ బాబు తండ్రి రామానుజరావు	ప్లాట్ 9 ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇండ్లు-2 (గదులు-6) (ఇటుకుల గోడ), ఇండ్లు-2, ఎసిసి రేకుల ఇల్లు-2, ఎసిసి షెడ్-1 రేకుల షెడ్-1 బాత్‌రూములు-5
12	83	జిరాయితీ మెట్ట	2-3	9	మహ్మద్ జబీన్ భర్త జిలాని	ప్లాట్ 11	ప్లాట్ 8	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	షెడ్-1 (ఇటుకుల గోడ) ఎసిసి రేకుల ఇల్లు-1
13	83	జిరాయితీ మెట్ట	2-2	10	మహ్మద్ జహార్ తండ్రి జిలాని	ప్లాట్ 12	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 11	రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
14	83	జిరాయితీ మెట్ట	2-3/2	11	మహ్మద్ జావీద్ తండ్రి జిలాని	ప్లాట్ 13	ప్లాట్ 9	ప్లాట్ 10	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బిల్డింగ్-1 బాత్‌రూము-1
15	83	జిరాయితీ మెట్ట	2-4	12	షేక్ అనినబీ తండ్రి జిలాని	రోడ్డు	ప్లాట్ 10	ఖాళీ స్థలం	ప్లాట్ 13	తాటాకుల ఇల్లు-1 (చుట్టూ తడికలు) బాత్‌రూము-1
16	83	జిరాయితీ మెట్ట	2-5	13	షేక్ జైతుంబి భర్త షరీఫ్	రోడ్డు	ప్లాట్ 11	12	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు-1 (2 గదులు) బాత్‌రూము-1
17	83	జిరాయితీ మెట్ట	2-8	13	ఉ.గం. నాగయ్య తండ్రి దేవయ్య	ప్లాట్ 15	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (2 గదులు) బాత్‌రూము-1
18	83	జిరాయితీ మెట్ట	2-6	15	ఉ.గం. దేవయ్య తండ్రి నాగయ్య	రోడ్డు	ప్లాట్ 14	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పెంకుటిల్లు (2 గదులు) (6 గదులు) బాత్‌రూములు-2
19	83	జిరాయితీ మెట్ట	2-7		ఉ.గం. వెంకటేశ్వర్లు తండ్రి నాగయ్య					
20	83	జిరాయితీ మెట్ట	2-9	16	చింతం రాజేష్ తం. అప్పారావు	ప్లాట్ 17	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 18	తాటాకుల ఇల్లు-1 బాత్‌రూము-1
21	83	జిరాయితీ మెట్ట	2-10	17	చింతం వరలక్ష్మి భర్త అప్పారావు	రోడ్డు	ప్లాట్ 16	ఖాళీ స్థలం	ప్లాట్ 18	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (4 గదులు) బాత్‌రూము-1
22	83	జిరాయితీ మెట్ట	2-11	18	వాకణాసి జయశ్రీ భర్త శ్రీరామనర్సింహశర్మ	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 16,17	దారి	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (6 గదులు) బాత్‌రూము-2
23	83	జిరాయితీ	2-196	18	వారణాసి రాసుల్ తం. శ్రీరామనర్సింహశర్మ	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 16,17	దారి	
24	83	జిరాయితీ మెట్ట	2-13	19	బుడుగు లక్ష్మి భర్త వెంకటరత్నం	ప్లాట్ 20	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు-1 బాత్‌రూము-1
25	83	జిరాయితీ మెట్ట	2-12	20	బుడుగు రాంబాబు తండ్రి వెంకటరత్నం	రోడ్డు	ప్లాట్ 19	దారి	ఖాళీ	ఆజ్‌బెస్టాస్ రేకుల (ఇటుకుల గోడ) (4 గదులు) బాత్‌రూము-1
26	83	జిరాయితీ మెట్ట	2-28	21	పెద్దిరాజు బాలగంగధర ప్రసాద్ తండ్రి కృష్ణమూర్తి	దారి	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 27	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) ఆజ్‌బెస్టాస్ రేకుల షెడ్-1
27	83	జిరాయితీ మెట్ట	2-29	22	చిడిం విజయలక్ష్మి భర్త కిరణ్ కుమార్	ప్లాట్ 22ఎ	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 27	పెంకుటిల్లు-1 (3 గదులు) భాగం బాత్‌రూము-1 రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) ప్రహరీగోడ కలదు
28	83	జిరాయితీ మెట్ట	2-30	22ఎ	చిడిం విజయలక్ష్మి భర్త కిరణ్ కుమార్	ప్లాట్ 22ఎ	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 27	పెంకుటిల్లు-1 (3 గదులు) భాగం బాత్‌రూము-1 రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) ప్రహరీగోడ కలదు
29	83	జిరాయితీ మెట్ట	2-31	23	షేక్ దస్తగిరి బాషా తం. అమీర్ భాషా	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 24	ఆర్‌సిసి స్లాబ్ బిల్డింగ్-1 బాత్‌రూము-1 ప్రహరీగోడ కలదు
30	83	జిరాయితీ మెట్ట	2-32	24	షేక్ చాన్ బాషా తం. అమీర్ భాసా	ప్లాట్ 25	ప్లాట్ 22ఎ	ప్లాట్ 23	ప్లాట్ 27	ఆర్‌సిసి స్లాబ్ బిల్డింగ్-1 (2 పోర్షన్‌లు) (6 గదులు) బాత్‌రూము-2 ప్రహరీగోడ కలదు
31	83	జిరాయితీ మెట్ట	2-33	25	షేక్ హిమామ్ మొహిద్దీన్ తం. అమీర్ భాసా	ప్లాట్ 26	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆర్‌సిసి స్లాబ్ బిల్డింగ్-1 (2 పోర్షన్‌లు) (6 గదులు) బాత్‌రూములు-3 ప్రహరీగోడ కలదు
32	83	జిరాయితీ మెట్ట	2-34	26	కడలి సరోజిని భర్త సత్యనారాయణ	రోడ్డు	ప్లాట్ 25	ఖాళీ స్థలం	ప్లాట్ 29	పెంకుటిల్లు-1 (సగం పోర్షన్) (ఇటుకుల గోడ) ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 సగం (2 పోర్షన్లు) (6 గదులు) బాత్‌రూములు-2
33	83	జిరాయితీ మెట్ట	2-27	27	సయ్యద్ ఆదిత్ తం. జహంగీర్	ఖాళీ స్థలం	రోడ్డు	ప్లాట్ 21,22 22ఎ, 24	ప్లాట్ ఖాళీ స్థలం	రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) వంటషెడ్-1
34	83	జిరాయితీ మెట్ట	2-27/1	28	మాజిద్ కౌసర్ భర్త సయ్యద్ అబ్దుల్ ఆసీఫ్	ఖాళీ స్థలం	రోడ్డు	ప్లాట్ 27	ప్లాట్ 31, 32	ఆర్‌సిసి స్టేయిర్ బిల్డింగ్ బాత్‌రూములు-2 స్లాబ్ షెడ్-1 (ఇటుకుల గోడ)
35	83	జిరాయితీ మెట్ట	2-36	29	కడలి సత్యనారాయణ తండ్రి రాములయ్య	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 26	ప్లాట్ 30	ఎసిసి రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (3 పోర్షనులు) బాత్‌రూము-3
36	83	జిరాయితీ మెట్ట	2-36	30	తుంగల విజయనిర్మల భర్త రామారావు	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 29	ప్లాట్ 34	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
37	83	జిరాయితీ మెట్ట	2-25	31	ఆకుమర్తి రత్న హెలిజబెత్ భర్త సుభాకర్ ఆనంద్	ప్లాట్ 32	రోడ్డు	ప్లాట్ 28	దారి	ఆర్‌సిసి స్టేయిర్ బిల్డింగ్ మరియు పైన రేకులతో 2 గదులు కలవు బాత్‌రూములు-2 స్లాబ్ షెడ్-1 (ఇటుకుల గోడ) ప్రహరీగోడ కలదు
38	83	జిరాయితీ మెట్ట	2-26	32	ఆకుమర్తి ప్రవీణ్ కుమార్ తండ్రి సుభాకర్ ఆనంద్	ప్లాట్ 33	ప్లాట్ 31	ప్లాట్ 26	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (4 గదులు) బాత్‌రూములు-2 ప్రహరీగోడ కలదు
39	83	జిరాయితీ మెట్ట	2-37	33	పసమోజు వెంకటేశ్వర్లు తండ్రి సూర్యనారాయణ	ప్లాట్ 34 దారి	ప్లాట్ 32	ఖాళీ స్థలం	ప్లాట్ 37	పెంకుటిల్లు-1 (2 గదులు) బాత్‌రూము-1 ప్రహరీగోడ కలదు
40	83	జిరాయితీ మెట్ట	2-38	34	యర్రోజు సుబ్బరాజు తండ్రి అప్పలరాజు	రోడ్డు	ప్లాట్ 33	దారి	ప్లాట్ 37	పెంకుటిల్లు-1 బాత్‌రూము-1 ప్రహరీగోడ కలదు
41	83	జిరాయితీ మెట్ట	2-23	35	ముత్యాల శ్రీరామమూర్తి తండ్రి హరినాథ్	ఖాళీ స్థలం	రోడ్డు	దారి	ఖాళీ స్థలం	పెంకుటిల్లు-1 (2 పోర్షనులు 12 గదులు) బాత్‌రూములు-3 ఎసిసి రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) వంట ఇల్లు-1 ప్రహరీగోడ కలదు
42	83	జిరాయితీ మెట్ట		36	ఎ. గణపతిరాజు	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	రోడ్డు	ఇల్లు నిర్మాణములో ఉంది (పునాది)
43	83	జిరాయితీ మెట్ట	2-43	37	అప్పల వీరబాబు తండ్రి సూరన్న	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 33,34	ప్లాట్ 38,39	పెంకుటిల్లు-1 (3 పోర్షనులు 9 గదులు) బాత్‌రూములు-3 ప్రహరీగోడ కలదు
44	83	జిరాయితీ మెట్ట	2-41	38	అప్పన సురేష్ తండ్రి వీరబాబు	ప్లాట్ 39	ఖాళీ స్థలం	ప్లాట్ 37	ప్లాట్ 40	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ప్రహరీగోడ కలదు
45	83	జిరాయితీ మెట్ట	2-42	39	అప్పన పోలమ్మ భర్త వీరబాబు	రోడ్డు	ప్లాట్ 38	ప్లాట్ 37	ప్లాట్ 41	ఆర్‌సిసి బిల్డింగ్ ప్రహరీగోడ కలదు
46	83	జిరాయితీ మెట్ట	2-19	40	సురేకుల రాజారావు తండ్రి ముక్కయ్య	ప్లాట్ 41	ఖాళీ స్థలం	ప్లాట్ 38	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (2 పోర్షనులు) 6-గదులు) బాత్‌రూములు-2
47	83	జిరాయితీ మెట్ట	2-44	41	గెడ్డం సురేష్ కుమార్ చౌదరి తండ్రి రామారావు	రోడ్డు	ప్లాట్ 40	ప్లాట్ 39	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (2 పోర్షనులు) 6-గదులు) బాత్‌రూము-1 ఆజ్‌బెస్టాస్ రేకుల వంటిల్లు-1 (ఇటుకుల గోడ) ప్రహరీగోడ కలదు.
48	83	జిరాయితీ మెట్ట	2-18	42	ఏదుల ముత్తమ్మ భర్త వెంకటేశ్వర్లు	ప్లాట్ 44	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 43	ఆర్‌సిసి బిల్డింగ్ (4 గదులు) బాత్‌రూము-1
49	83	జిరాయితీ మెట్ట	2-14	43	ముగ్గం శ్రీలక్ష్మి భర్త రమేష్	ప్లాట్ 45	రోడ్డు	ప్లాట్ 42	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ఆజ్‌బెస్టాస్ రేకుల షెడ్
50	83	జిరాయితీ మెట్ట	2-16	44	ఊబా అరవిందుబాబు తండ్రి భూషణం	ఖాళీ స్థలం	ప్లాట్ 42	రోడ్డు	ప్లాట్ 45	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (4 గదులు) బాత్‌రూము-1
51	83	జిరాయితీ మెట్ట	2-17		ఊబా అనిల్ కుమార్ తండ్రి భూషణం					
52	83	జిరాయితీ మెట్ట	2-18	45	ఊబా భూషణం తండ్రి వీరయ్య	ప్లాట్ 46	ప్లాట్ 43	ప్లాట్ 44 ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (4 గదులు) బాత్‌రూము-1 ఆజ్‌బెస్టాస్ రేకుల వంట షెడ్-1
53	83	జిరాయితీ మెట్ట	2-20	46	పోలవరపు తాతబ్బాయి తండ్రి ముత్యాలు	ప్లాట్ 47	ప్లాట్ 45	రోడ్డు	ఖాళీ స్థలం	పెంకుటిల్లు-1 (3 పోర్షనలు 12 గదులు) బాత్‌రూములు-3 ప్రహరీగోడ కలదు
54	83	జిరాయితీ మెట్ట	2-21		పోలవరపు అప్పలరాజు తండ్రి తాతబ్బాయి	ప్లాట్ 47	45	రోడ్డు	ఖాళీ స్థలం	
55	83	జిరాయితీ మెట్ట	2-22		పోలవరపు దయనందరాజు తండ్రి తాతబ్బాయి	ప్లాట్ 47	45	రోడ్డు	ఖాళీ స్థలం	

పేదలకు అన్నా క్యాంటీన్ ఎంతో మేలు

విశాలాంధ్ర -గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా అన్నా క్యాంటీన్ తెలుగుదేశం కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. నిరుపేదలకు అన్నా క్యాంటీన్ ఇందులో ఉచితంగా అన్నం పెట్టడం పేద ప్రజలకు ఎంతో సంతోషదాయకం. ప్రతి పూట అన్నం దొరక పస్తులు ఉన్న సమయంలో నిరుపేదలకు అన్నం పెట్టడం దేవుడిచ్చిన ఓ వరం అనుకోవాలి. పాలసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు రాజేంద్రన్ పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్లో నిరుపేదలకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్ కేతినేని లోకేష్ నాయుడు ఎట్టేరి కోదండ రెడ్డి మండల తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

పావళి పండుగను 24న చేసుకోవాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: తెలుగు రాష్ట్రాల్లో దీపావళి పండుగ పై సందిగ్ధత నెలకొంది. అక్టోబర్ 24 సోమవారం దీపావళి పండుగ చేసుకోవాలని వేద పండితులు రాజశేఖర్ దీక్షితులు తెలిపారు. అక్టోబర్ 25న సూర్యగ్రహం కావున నోములు ప్రతాలు పనికిరావు. అక్టోబర్ 27, 28, 29, 30, 31, నవంబర్ 3,4,5,6, తేదీలలో కూడా నోములు ,వ్రతాలు చేసుకోవచ్చు. నవంబర్ 8న కార్తీక పౌర్ణమి కానీ చంద్రగ్రహణం ఉన్నందున నోములు చేసుకోరాదని ఆయన తెలిపారు.

పెద్ద వంక సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మండలంలోని గుంతూరు గ్రామపంచా యతీ పరిధిలోని పెద్ద వంక గ్రామంలో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ఆ గ్రామస్తులు సోమవారం ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రోడ్డు నుండి వచ్చు దారి పూర్తిగా గుంతల మయం అయ్యిందని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు .త్రాగు నీరు కూడా సక్రమంగా రావడంలేదని విన్నవించుకున్నారు. పై సమస్యలపై సర్పంచ్ కు తెలుపగా నిధుల లేమితో ఏ పనులు పూర్తి చేసుకో లేక పోతున్నామని జవాబు ఇచ్చినట్లు గ్రామస్తులు ఎంపీడీవో కు తెలిపారు. స్పందించిన ఎంపీడీవో సంబంధిత అధికారుల ద్వారా గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పక్కాగృహాల నిర్మాణానికి వలంటీర్ల పాత్ర కీలకం

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రభుత్వం చేపడుతున్న పక్కా గృహాల నిర్మాణాలో వలంటీర్ల పాత్ర కీలకమని ఎంపీడీవొ మోహన మురళీ అన్నారు. సోమవారం మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో

కార్యదర్శులకు, వలం టీర్లలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవొ మాట్లాడుతూ కార్యదర్శులతో పాటు వలంటీర్లు కూడా ప్రత్యేక దృష్టి సారించి ఏడాది లోపు పూర్తి చేసేలా చూడాలని పేర్కొన్నారు. నిర్మాణాలకు సంబంధించిన బిల్లు ప్రతి ఒక్కరూ ఈ ప్రతి ఒక్కరికీ పడుతున్నాయని, బిల్లులపై ఆపోహాల వీడి స్వంత గృహాల నిర్మాణాల్లో నిమగ్నం కావాలని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడి నిర్మాణాలు చేపట్టు కోలేని వారికి ఎస్ హెచ్ జీ ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నారని అలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమాలు అందించాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, హౌసింగ్ ఏఈ యోగేంద్రనాయుడు. ఈవోపీఆర్డీ లక్ష్మీపతి, పంచాయతీ ఈవొ పీఎస్ మణి, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లాలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఎనిమిది మంది పోలీసు కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.జగదీష్, అడిషనల్ ఎవో దస్తగిరి, క్లర్క్ పార్థ సారధి మరియు చిత్తూరు పోలీస్ యూనియన్ ప్రెసిడెంట్ ఉదయ కుమార్‌ల సమక్షంలో ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల కార్పస్ ఫండ్ చెక్కును సోమవారం అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ విధి నిర్వమనళక్ష మృతి చెందిన పోలీసు కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

టపాసుల అక్రమనిల్వపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర- పలమనేరు : అక్రమ నిల్వ టపాసుల పై పోలీసులు దాడులు చేసిన సంఘటన సోమవారం పట్టణంలో చోటు చేసు కుంది. పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు పట్టణంలోని ఆదినారాయణ శెట్టి నివాసంపై పోలీసులు దాడులు చేసి అక్రమగా నిల్వ ఉంచిన టపాసులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టపాసుల సుమారు విలువ 2.4 లక్షలు ఉంటుందన్నారు. లైసెన్స్ కలిగినవారు మాత్రమే టపాసులు విక్రయించాలని తెలిపారు. లైసెన్స్ లేని వారు నివాసాల మధ్య టపాసులు నిల్వ ఉంచరాదని తెలిపారు. ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. సీజనల్ లైసెన్సులు రెవిన్యూ అగ్నిమాపక పోలీసులు స్థలాన్ని పరిశీలించిన చోటే టపాసులు కేటాయించాలని తెలిపారు. దీపావళి పండుగకు అధిక రేట్లకు విక్రయించడానికినిల్వ ఉంచిన టపాసులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ నిల్వ ఉంచిన టపాసుల యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ నాగరాజ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ దర్శించుకున్న జడ్పీ ఛైర్మన్

విశాలాంధ్ర-చౌడేపల్లి : చిత్తూరు శ్రీబోయకొండ గంగమ్మ తల్లిని సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ జి.శ్రీనివాసులు (వాసు) దర్శించుకున్నారు. ఇందులోభాగంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం బోయకొండ గంగమ్మ ఆలయం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ముఖ్యంగా కొండ కింద నుండి ఆలయం వరకు డబుల్ రోడ్డు చాలా బాగుందన్నారు. పార్కు,విశ్రాంతి భవనాల సముదాయం ఎంతో సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారని కితాబుచ్చారు. ఈ అభివృద్ధి వెనుక ఆలయ కమిటీ కృషిని కొనియాడారు. గతంతో పోల్చుకుంటే భక్తులకు సులభంగా అమ్మవారి దర్శనం కల్పించడం హర్షణీయమన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ జెడ్.పి.చైర్మన్ కు అమ్మవారి దర్శనం కల్పించి,తీర్థ ప్రసాదాలు,అమ్మవారి ప్రతిమను అందించి ఘనంగా సత్కరించారు.

56	83	జిరాయితీ మెట్ట	2-45	47	షేక్ దస్తగిరి భాషా తండ్రి అమీర్ భాషా	రోడ్డు	ప్లాట్ 46	రోడ్డు	ప్లాట్ 48	పెంకుటిల్లు-1 (4 పోర్షనులు 12 గదులు) బాత్‌రూములు-1
57	83	జిరాయితీ మెట్ట	2-46	48	షేక్ దస్తగిరి భాషా తండ్రి అమీర్ భాషా	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 47	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల షాపు-1 (ఇటుకుల గోడ) (4 గదులు) బాత్‌రూము-1
58	83	జిరాయితీ మెట్ట	2-46	49	శ్రీ సాయిబాబాగారి గుడి	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆర్‌సిసి బిల్డింగ్-1 షాపు-1 ఆజ్‌బెస్టాస్ రేకుల షెడ్-1 రేకుల పందిరి-1 ప్రహరిగోడ కలదు
59	83	జిరాయితీ మెట్ట	2-124	50	నవయుగా టూరింగ్ టాకీస్ చింతూరు (ఓనర్ నీలి సత్యవతి, భర్త (లేటు) సుబ్బారావు	ప్లాట్ 65, 110, 108, 106, 107	రోడ్డు	49, ఖాళీ స్థలం	ప్లాట్ 60, 61,62, 63,64, 65, 66, ఖాళీస్థలం	నవయుగా టూరింగ్ టాకీస్ (రేకులు కలిగి ఉంది), బాత్‌రూములు-3 జనరేటర్ గదులు-2, రేకుల షెడ్ ప్రహరిగోడ కలదు
60	83	జిరాయితీ మెట్ట	2-132	51	బొజ్జా స్వాతి భర్త వెంకట సుబ్బారావు	రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 52	రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ, (6 గదులు, బాత్‌రూము-2 ప్రహరీగోడ కలదు
61	83	జిరాయితీ మెట్ట	2-48	52	చక్కని వెంకటరావు తండ్రి చిన్నయ్య	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 51	ప్లాట్ 53	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (6 గదులు, 2 2 పోర్షనలు) బాత్‌రూములు-2 ప్రహరీగోడ కలదు
62	83	జిరాయితీ మెట్ట	2-49	53	చక్కని మరియమ్మ భర్త నాగేశ్వరరావు	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 52	ప్లాట్ 54	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (6 గదులు, 2 పోర్షనులు) బాత్‌రూము-2 ఆజ్‌బెస్టాస్ రేకుల షెడ్-1 ప్రహరిగోడ కలదు
63			2-51		చక్కని రాంబాబు తండ్రి చిన్నయ్య					
64	83	జిరాయితీ మెట్ట	2-52	54	యర్ర నూకల సత్యవతి భర్త వెంకటేశ్వరరావు	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 53	ప్లాట్ 55	తాటాకుల ఇల్లు-1 బాత్‌రూము-1 వంట ఇల్లు-1
65	83	జిరాయితీ మెట్ట	2-53	55	ముగిత వేణు తండ్రి వెంకయ్య	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 54	ప్లాట్ 56	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (3గదులు) బాత్‌రూములు-1, ఆజ్‌బెస్టాస్ రేకుల షెడ్-1 ప్రహరీగోడ కలదు
66	83	జిరాయితీ మెట్ట	2-54	56	కారంపూడి శ్రీను తండ్రి సత్యనారాయణ	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 55	ప్లాట్ 57	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (6 గదులు) బాత్‌రూము-1, ఆజ్‌బెస్టాస్ రేకుల షెడ్-1 ప్రహరీగోడ కలదు
67	83	జిరాయితీ మెట్ట	2-55	57	షేక్ సాజిదా భర్త మస్తాన్	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 56	ప్లాట్ 58	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (2 గదులు) బాత్‌రూము-1, ఆజ్‌బెస్టాస్ రేకుల షెడ్-1, (చర్చి) ప్రహరీగోడ కలదు
68	83	జిరాయితీ మెట్ట	2-56	58	షేక్ మస్తాన్ తండ్రి బాజాన్	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 57	ప్లాట్ 59	ఆర్‌సిసి బిల్డింగ్ (3 రూములు) బాత్‌రూము-1 షెడ్-1
69	83	జిరాయితీ మెట్ట	2-57	59	వారణాసి వెంకటలక్ష్మి భర్త సాంబశివరావు	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 58	ఖాళీ స్థలం	ఆర్‌సిసి బిల్డింగ్ (6 రూములు) రేకుల్‌షెడ్-1 బాత్‌రూములు-2 ప్రహరీగోడ కలదు
70	83	జిరాయితీ మెట్ట	2-111	60	శీలం అరవింద్ కుమార్ తండ్రి చంద్రరావు	ప్లాట్ 62	రోడ్డు	ఖాళీ స్థలం	ప్లాట్ 61	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (2 గదులు) బాత్‌రూము-1 ప్రహరీగోడ కలదు
71	83	జిరాయితీ మెట్ట	2-110	61	మునిగేల రాము తండ్రి అప్పారావు	ప్లాట్ 62	రోడ్డు	ప్లాట్ 60	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటకుల గోడ) (2 గదులు) బాత్‌రూము-1 ప్రహరీగోడ కలదు
72	83	జిరాయితీ మెట్ట	2-113	62	గుండేపూడి రామదేవి భర్త వెంకన్నబాబు	ప్లాట్ 63	ప్లాట్ 60,61	ఖాళీ స్థలం	రోడ్డు	ఆర్‌సిసి బిల్డింగ్-1 బిల్డింగ్ పైన రేకుల్‌షెడ్-1 బాత్‌రూములు-1 ప్రహరీగోడ కలదు
73	83	జిరాయితీ మెట్ట	2-114	63	గుండేపూడి వెంకన్నబాబు తండ్రి రాములు	ప్లాట్ 64	ప్లాట్ 62	ఖాళీ స్థలం	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (4 గదులు)
74	83	జిరాయితీ మెట్ట	2-115	64	మునిగేల వెంకట రమణ భర్త రాము	ప్లాట్ 65,66	ప్లాట్ 63	ఖాళీ స్థలం	రోడ్డు	పెంకుటిల్లు-1 (2 గదులు) బాత్‌రూములు-1
75	83	జిరాయితీ మెట్ట	2-117	65	గొంది అనసూర్య భర్త నర్సింహరావు	రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 66	ఆర్‌సిసి బిల్డింగ్-1 (3 గదులు) బాత్‌రూములు-1 వంట షెడ్-1 ప్రహరిగోడ కలదు
76	83	జిరాయితీ మెట్ట	2-116	66	సరేకుల శ్రీనివాస్ తండ్రి ముక్కయ్య	రోడ్డు	ప్లాట్ 64	ప్లాట్ 65	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (2 గదులు) బాత్‌రూము-1
77	83	జిరాయితీ మెట్ట	2-89	67	కొండ్ర గోపి తండ్రి సత్యం	ప్లాట్ 68	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 70	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
78	83	జిరాయితీ మెట్ట	2-91	68	షేక్ కాశిం తండ్రి సులేమాన్	ప్లాట్ 69	ప్లాట్ 67	రోడ్డు	ప్లాట్ 71	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 వంట ఇల్లు-1
79	83	జిరాయితీ మెట్ట	2-94	69	మడకం భీమయ్య తండ్రి సులేమాన్	దారి	ప్లాట్ 68	రోడ్డు	ప్లాట్ 71	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
80	83	జిరాయితీ మెట్ట	2-93		మడకం శాంతమ్మ తండ్రి సాయిబు	దారి	ప్లాట్ 68	రోడ్డు	ప్లాట్ 71	
81	83	జిరాయితీ మెట్ట	2-87	70	ముత్యాల నర్సమ్మ భర్త రాజారావు	ప్లాట్ 71	రోడ్డు	ప్లాట్ 67	ప్లాట్ 72	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 వంట ఇల్లు-1
82	83	జిరాయితీ మెట్ట	2-95	71	భీరబోయిన అచ్చమ్మ భర్త బాబురావు	రోడ్డు	ప్లాట్ 70	ప్లాట్ 68,69	ప్లాట్ 73,74	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
83	83	జిరాయితీ మెట్ట	2-50	72	చిక్కాని సూరమ్మ భర్త చిన్నయ్య	ప్లాట్ 73	రోడ్డు	ప్లాట్ 70	ప్లాట్ 75	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
84	83	జిరాయితీ మెట్ట	2-208	73	రేపు సుజాత భర్త శ్రీరామ్	ప్లాట్ 74	ప్లాట్ 72	ప్లాట్ 71	ప్లాట్ 76	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
85	83	జిరాయితీ మెట్ట	2-201	74	తోట సరోజిని భర్త నర్సింహరావు	రోడ్డు	ప్లాట్ 73	ప్లాట్ 71	ప్లాట్ 76	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (4 గదులు) (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
86	83	జిరాయితీ మెట్ట	2-85	75	బాసిబోయిన మల్లికార్జునరావు తండ్రి వెంకయ్య	ప్లాట్ 76	రోడ్డు	ప్లాట్ 73, 74	ప్లాట్ 79	ఆర్‌సిసి బిల్డింగ్-1 బాత్‌రూము-1 పశువుల పాకలు-2 ప్రహరీ గోడ కలదు
87	83	జిరాయితీ మెట్ట	2-84	76	కోట్ల చంద్రకుమారి భర్త శ్రీను	రోడ్డు	ప్లాట్ 75,76	ప్లాట్ 73,74	ప్లాట్ 79	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (2 గదులు) (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ఆజ్‌బెస్టాస్ రేకుల షెడ్-1
88	83	జిరాయితీ మెట్ట	2-75	77	పదం సత్యనారాయణ తండ్రి తాతబ్బాయి	ప్లాట్ 76,79	రోడ్డు	ప్లాట్ 75	ప్లాట్ 78	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ప్రహరీ గోడ కలదు
89	83	జిరాయితీ మెట్ట	2-74	78	మండ సరోజిని భర్త కృష్ణ	ప్లాట్ 79	రోడ్డు	ప్లాట్ 77	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ప్రహరీ గోడ కలదు
90	83	జిరాయితీ మెట్ట	2-76	79	మల్లిపూడి శ్రీదేవి భర్త శ్రీనివాసరావు	ప్లాట్ 92	ప్లాట్ 77,78	ప్లాట్ 76,80	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ఆజ్‌బెస్టాస్ రేకుల వంట ఇల్లు-1 ప్రహరీ గోడ కలదు
91	83	జిరాయితీ మెట్ట	2-83	80	మడివి బుచ్చమ్మ భర్త భాను	ప్లాట్ 81	ప్లాట్ 76	రోడ్డు	ప్లాట్ 79,82	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
92	83	జిరాయితీ మెట్ట	2-83/1	81	మడివి సాయి శ్రీలక్ష్మి తండ్రి భాను	రోడ్డు	ప్లాట్ 60	రోడ్డు	ప్లాట్ 82	తాటాకుల ఇల్లు-1
93	83	జిరాయితీ మెట్ట	2-77	82	కోట్ల ఉమా మహేశ్వరరావు తండ్రి అప్పారావు	రోడ్డు	ప్లాట్ 79	ప్లాట్ 80,81	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ప్రహరీ గోడ కలదు
94	83	జిరాయితీ మెట్ట	2-96	83	కూనవరపు నరేష్ తండ్రి వెంకటేశ్వరరావు	ప్లాట్ 84	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 86,87	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
95	83	జిరాయితీ మెట్ట	2-97	84	కూనవరపు శ్రీనివాస్ తండ్రి వీరన్న	ప్లాట్ 85	ప్లాట్ 83	రోడ్డు	ప్లాట్ 86,87	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటకుల గోడ) బాత్‌రూము-1
96	83	జిరాయితీ మెట్ట	2-103	85	యర్రం నాంచారమ్మ భర్త రాములు	రోడ్డు	ప్లాట్ 84	రోడ్డు	ప్లాట్ 87 రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
97	83	జిరాయితీ మెట్ట		86	కుకునుడు సత్యనారాయణ తండ్రి చిన్న వెంకయ్య	ప్లాట్ 87	రోడ్డు	ప్లాట్ 63,84	ప్లాట్ 88	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (2 గదులు) బాత్‌రూము-1
98	83	జిరాయితీ మెట్ట	2-102	87	బొల్లి శివ నర్సింహరావు తండ్రి నాగేశ్వరరావు	రోడ్డు	ప్లాట్ 86	ప్లాట్ 84,85	ప్లాట్ 89	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
99	83	జిరాయితీ మెట్ట	2-99	88	కూనవరపు చంద్రరావు తండ్రి లక్ష్మీదాసు	ప్లాట్ 89	రోడ్డు	ప్లాట్ 85	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (6 గదులు) బాత్‌రూము-1 ప్రహరీ గోడ కలదు
100	83	జిరాయితీ మెట్ట	2-101	89	మడివి అచ్చమ్మ తండ్రి రాజయ్య	రోడ్డు	ప్లాట్ 88	ప్లాట్ 87	రోడ్డు	తాటాకుల ఇల్లు-1 బాత్‌రూము-1
101	83	జిరాయితీ మెట్ట	2-82	90	సురవరపు రజని కుమారి భర్త దుర్గా ప్రసాద్	రోడ్డు	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 91	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (చుట్టూ తడకలు)
102	83	జిరాయితీ మెట్ట	2-79	91	ఆకోజు రాము భర్త దుర్గా ప్రసాద్	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 90	ప్లాట్ 92	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (చుట్టూ తడకలు) బాత్‌రూము-1
103	83	జిరాయితీ మెట్ట	2-78	92	ఆకోజు చంద్రశేఖర్ తండ్రి అప్పలాచార్యులు	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 91	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1
104	83	జిరాయితీ మెట్ట	2-195	93	పూరి ముత్తమ్మ భర్త కన్నయ్య	రోడ్డు	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 94,95	తాటాకుల ఇల్లు-1 బాత్‌రూము-1
105	83	జిరాయితీ మెట్ట	2-104	94	లోక వెంకట దుర్గారావు తండ్రి చెన్ను కేశవరావు	ప్లాట్ 95	రోడ్డు	ప్లాట్ 93	ప్లాట్ 96	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ప్రహరిగోడ కలదు
106	83	జిరాయితీ మెట్ట	2-108	95	తుర్రం కాంతమ్మ భర్త భాస్కరరావు	రోడ్డు	ప్లాట్ 94	ప్లాట్ 93	ప్లాట్ 97	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
107	83	జిరాయితీ మెట్ట	2-105	96	పాయం సీతమ్మ భర్త సత్తయ్య	ప్లాట్ 97	రోడ్డు	ప్లాట్ 95	రోడ్డు	పెంకుటిల్లు-1 బాత్‌రూము-1
108	83	జిరాయితీ మెట్ట	2-106	97	షేక్ అబ్దుల్ తండ్రి ఇస్మాయిల్	రోడ్డు	ప్లాట్ 96	ప్లాట్ 95	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 వంటిల్లు-1
109	83	జిరాయితీ మెట్ట	2-81	98	పూరి రమణమ్మ భర్త శంకరు	రోడ్డు	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 99	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 వంట ఇల్లు-1
110	83	జిరాయితీ మెట్ట	2-80	99	కాలేపోగు పుల్లమ్మ భర్త ఆనందరావు	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 98	రోడ్డు	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ప్రహరిగోడ కలదు
111	83	జిరాయితీ మెట్ట	2-67	100	కారంపూడి కాంతారావు తండ్రి రాము	ప్లాట్ 102	రోడ్డు	రోడ్డు	ప్లాట్ 101	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) (2 పోర్షనులు , 6 గదులు, బాత్‌రూము-1 ప్రహరిగోడ కలదు
112	83	జిరాయితీ మెట్ట	2-200	101	పాలవరపు సత్తిబాబు తండ్రి తాతబ్బాయి	ఖాళీ స్థలం	రోడ్డు	ప్లాట్ 100	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1 ప్రహరిగోడ కలదు
113	83	జిరాయితీ మెట్ట	2-69	102	కునవరపు వెంకటేశ్వర్లు తండ్రి వీరన్న	ప్లాట్ 103	ప్లాట్ 100	రోడ్డు	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
114	83	జిరాయితీ మెట్ట	2-70	103	పొన్నగంటి సత్తెమ్మ భర్త సత్యం	ప్లాట్ 104	ప్లాట్ 102	రోడ్డు	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1
115	83	జిరాయితీ మెట్ట	2-71	104	పొన్నగంటి రేణుక భర్త రాజారావు	ఖాళీ స్థలం	ప్లాట్ 103	రోడ్డు	ఖాళీ స్థలం	ఆజ్‌బెస్టాస్ రేకుల ఇల్లు-1 (ఇటుకుల గోడ) బాత్‌రూము-1

మా వద్దే నెయ్యి కొనాలి
-లేదంటే దుకాణాలు మూయిస్తాం
ముక్కంటి ఆలయంలో దందా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అధికార పార్టీ వారి దందాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఎన్నో ఏళ్లుగా దేవుని నమ్ముకుని బతుకులు వెళ్లదీస్తున్న చిరు వ్యాపారులపై కూడా వీరు ప్రతాపం చూపుతున్నారు. తమ వద్ద నెయ్యి కొంటేనే నేతి దీపాల విక్రయానికి అనుమతి ఇస్తామని లేదంటే దుకాణాలు మూయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. చేసేది లేక వారు చెప్పినట్లే... చెప్పిన్త ధర చెల్లించి నెయ్యి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఆలయ చరిత్రలో ఇలాంటి దందా తామెపుడూ చూడలేదని వ్యాపార వర్గాలు అంటున్నాయి. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే. శ్రీకాళహస్తీశ్వర ఆలయ ప్రాంగణంలో ఎన్నో ఏళ్లుగా నేతి దీపాల విక్రయం జరుగుతోంది. అయితే చాలా మంది వ్యాపారులు నేతి దీపాలు బదులు డాల్డాతో తయారు చేసిన దీపాలు విక్రయించే వారు. ఇందులో కొందరు వ్యాపారులు ఈ దీపాలను అధిక ధరలకు విక్రయిస్తూ భక్తులను దోచుకునే వారు. భక్తులను ఇలా మోసం చేయడంపై పత్రికల్లో ఎన్నో కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కొత్తగా కొలువుదీరిన ధర్మకర్తల మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయ ప్రాంగణంలో కానీ... పరిసరాల్లో కానీ నేతి దీపాలు విక్రయించకూడదని నిబంధన విధించింది. ఈ నిబంధన ఉల్లంఘించిన వారిపై పోలీసులు కేసులు కూడా పెట్టారు. ధర్మకర్తల మండలి విజ్ఞప్తి మేరకు పోలీసులు తరచూ తనఖీలు నిర్వహిస్తూ... ఆలయం వద్ద నేతి దీపాల విక్రయాలు లేకుండా చేశారు. ఇలా నెల రోజులకు పైగా నేతి దీపాల విక్రయాలు ఆపగలిగారు. దీంతో ఈ వ్యాపారం చేసే వారు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులును కలపి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ వ్యాపారం లేక పోతే తమ కుటుంబాలు వీధిన పడతాయని మొర పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో వారు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఇకపై ఆలయ ప్రాంగణంలో నేతి దీపాలు మాత్రమే భక్తులకు విక్రయించాలని డాల్డాతో తయారు చేసిన దీపాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని నిబంధన విధించారు. ఇందుకు వ్యాపారులు అందరూ అంగీక రించారు. అప్పటి నుంచి నేతి దీపాలు మాత్రమే విక్రయిస్తున్నారు. ఇలా చేయడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ధర్మకర్తల మండలిని అభినందిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. ధర్మకర్తల మండలి విధించిన ఈ నిబంధన తమకు సొమ్ముగా మార్చుకోవాలని అధికార పార్టీకి చెందిన కొందరు పథకం రచించారు. అధికార పార్టీకి చెందిన ఓ నేత ఆశీస్సులో ఆలయానికి దగ్గరలో గల ఓ వీధిలో నేతి దుకాణం ప్రారంభించారు. ముక్కంటి ఆలయ ప్రాంగణం పరిసరాల్లో నేతి దీపాలు విక్రయించే వారందరూ తమ వద్దే నెయ్యి కొనాలని నిబంధన విధించారు. ఒకవేళ తమ మాట కాదని బయట కొనుగోలు చేస్తే దుకాణం మూయిస్తామని హెచ్చరికలు చేస్తున్నారు. ఇలా చెప్పడమే కాదు. చేసి చూపిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఈ నెయ్యి విక్రయ దారులు నిత్యం నేతి దీపాలు విక్రయించే వ్యాపారుల వద్దకు వెళ్లి బెదిరింపులకు పాల్పడుతున్నారు. కొన్ని రోజులుగా ఈ వేధింపులు ఎక్కువ కావడంతో నేతి దీపాల వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఇదెక్కడి న్యాయమని తమలో తాము కుమిలి పోతున్నారు. తమకు నచ్చిన చోట నెయ్యి కొనుగోలు చేద్దామనుకుంటే... అధికార పార్టీ నేతల మద్దతుతో దుకాణం ప్రారంభించిన వారు బెదిరిస్తునన్నారని వారు వాపోతున్నారు. అయితే ఈ విషయాన్ని ధైర్యంగా బయట చెప్పలేక పోతున్నారు. ఒకవేళ ప్రశ్నించినా... బయటకు చెప్పినా... తమ వ్యాపారాలు అడ్డుకుంటారని వారు భయపడుతున్నారు. నెయ్యి వ్యాపారుల తీరు కారణంగా ధర్మకర్తల మండలికి చెడ్డపేరు వస్తోంది. వారు ఇకనైనా స్పందించి నేతి దీపాల వ్యాపారులు తమకు నచ్చిన చోట నెయ్యి కొనుగోలు చేసుకునే విధంగా సడలింపులు ఇవ్వాల్సి ఉంది.

చిన్నపాండూరు ఆస్పత్రి ఎదుట సీపీఐ నాయకుల ధర్నా

